website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
ఫిబ్రవరి 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-







మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు




మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥
ఉచితం

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

# యజ్ఞోపవీతం

## ప్రకటనదారులకు అద్భుత అవకాశం !

ఒక ప్రకటన ధరకే రెండో మాసంలో ప్రకటన ఉచితంగా పొందండి !

ఇది మల్టీకలర్‌కు వర్తిస్తుంది.

బ్లాక్ & వైట్ రూ. 250/-ల నుండి

రూ. 10,000/-ల (కలర్) వరకు అవకాశం కలదు. (వెనుక పేజీ మినహా)

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316.

ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595




## యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

కొద్ది కాపీలే కలవు, త్వరపడండి.

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,

వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.

ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికీ ఉపయోగపడును.



ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D.

పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.

ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన

రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను.** S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

**డి.డి.లు యజ్ఞోపవీతం,** మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1. దేశభక్తి
2. హిందుత్వం
3. ఆస్తికత్వం
4. సదాచారాల సంరక్షణ
5. వేదాల పరిరక్షణ
6. శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**


మేనేజర్, యజ్ఞోపవీతం, ప్రకటనల విభాగం.




ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 14 (9) ఫిబ్రవరి 2017 సంచిక : 11**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక




| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| మార్చి నెల శుభముహూర్తాలు | : 6 |
| వార్తలు | : 7,8,9 |
| పాలంకి క్షేత్ర మహిమ | : 10,11 |
| **ధారావాహికం:**ఉపనిష్కధలు-2 | : 12,13,14 |
| వ్యక్తిత్వ వికాసం-చందన వన దానం | : 14 |
| శాతకర్ణి బ్రాహ్మణ చక్రవర్తే | : 15,16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| మృత్యుదేవత (భారతం) | : 19 |
| మీ రాశిప్రకారం మీరు ఏ వృత్తి ఎంచుకుంటే సక్సెస్ అవుతారో చూడండి! | : 20 |
| వార్తలు | : 21,22 |
| మహాశివరాత్రి విరాళాల వివరాలు | : 23 |
| వికసమంత్రాలు- నిన్న-నేడు-రేపు | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు విశ్వామిత్రుడు -శ్రీలక్కరాజు | : 24 |
| పురాతన శాస్త్ర ప్రకారం ఈ లక్షణాలున్న అమ్మాయిని చేసుకుంటే తిరుగుండట | : 25 |
| **ధారావాహికం:**సోదరి బృందంతో కృష్ణవేణి-ముళ్ళపూడి,మున్నలూరి | : 26 |
| వార్తలు | : 27 |
| లింగాభిషేకం చేయండి భక్తులారా! -పేకేటి రత్న.కే.కే. | : 28 |
| మహిళాపేజి:ఆర్ధిక సమస్యలు ఉన్నాయా అయితే ఇలా చేస్తే సరి | : 29 |
| **ధారావాహికం:**ఆరోగ్య యజ్ఞం-ప్రతిరోజు ఉలెచ్చని వేడినీళ్ళలో జిలకర్ర కలుపుకొని త్రాగండి | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం:**చిన్నారుల పేజి-సత్యసంథ: | : 32 |
| పధయజ్ఞం-2 | : 33 |
| ఫిబ్రవరి రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| కూకట్‌పల్లి వివాహ సమాచారం | : 37 |
| శివుని తలమీద చంద్రుడు ఎందుకుంటారో తెలుసా? | : 38 |



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోప్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కుట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.**అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

## యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ **ఆన్‌లైన్** సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.**మీరు ఈ.యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు.అయితే మీరు **ఏరోజు, ఎంత మొత్తం,** ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966250595/ 9440458966**కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.* అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,**
**శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**


***చందాదారులకు విజ్ఞప్తి:*** పోస్టల్‌వారు చందా నెంబరు, చందా ముగింపు వివరాలు అడ్రసుపై ప్రింట్‌చేయ కూడదని తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర వివ రాలు తెలుపలేకపోతున్నాం. -సంపాదకులు.

చదవండి!

**సాయిసన్నిధి**

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**
వార్షిచందా రూ.200/-, విడిప్రతి రూ.15/-
**చిరునామా:-**
సాయిసన్నిధి,
5/51,శివాలయం వీధి,
మార్కాసురం-523316.
ప్రకాశజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్:9966250595.

గాయత్రి యంత్రం






# సంపాదకీయం

## బ్రాహ్మణ వ్యవస్థకు మనవంతు మనమేం చేస్తున్నాం అని ఒక్కసారి ఆలోచించారా?

**ప్రతి**వారూ మనకు ప్రభుత్వం ఏమిచేసింది? మాతల్లితండ్రులు మాకేం చేశారు? మాకేం ఇచ్చారు? ఇలా చాలామంది ఆలోచిస్తూ బుర్రపాడుచేసుకోవడమే కాదు.వారిమీద ద్వేషం పెంచుకుంటారు.అసలు ఎవరి నుంచైనా ఆశించడం అన్న పనికి మాలినతనం ఇంకోటి లేదన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. మనకు సహాయం చేసిన ప్రభుత్వంగానీ మరోమనషిగానీ మనకు తానుకాబట్టి అంతసాయం చేశానని చెప్పుకోడం జరుగుతంది.

అదే మనమే స్వతహాగా మన స్థాయిలో తోటి బ్రాహ్మణునికి మనం సహాయం చేయగలిగితే మరెవరూ మనకు సహాయం చేయాల్సిన పనే లేదు. అయితే సహాయంలో చాలా రకాలున్నాయి.మాట సాయం,సలహా సహాయం,శిఫారసు సహాయం, ద్రవ్య సహాయం ,పుస్తక సాయం,వస్త్ర సాయం,శారీరక శ్రమ తాలూకు సహాయం వీటిల్లో ఏది మీకు అనుకూలమో అదే సహాయం చేయండి.మీరు ఇబ్బందులు పడుతూ సహాయం చేయకూడదు.

మా తాత తండ్రులు నేతులు త్రాగారు.మేము మూతులు నాకుతున్నాం –అంటూ కొందరు నిర్లిప్తతతో పెదవి విరుస్తుంటారు. ఇందులో వారి యోగమది, మన యోగమిది అని సరిపెట్టుకోవాలి. పూర్వం మనవారు కష్టపడిందాంట్లో మనం ఎన్నోవంతు కష్టపడుతున్నామో ఒక్కసారి ఆలోచించండి. సుఖాలు వారు పొందిందేమిటి?మనం పొందుతున్న సుఖాలు ఎంతో చూడండి. కాలచక్రం ఎపుడూ ఒకేలా ఉండదు. అది తిరుగూతూ ఉంటుంది. మనకు జనన మరణాలవలె. రాత్రిపగళ్ళవలె.

మనకు కావలసిన దానికోసం ఒక లక్ష్యంగా తీసుకొని కష్టపడితే ఓటమి చెందినవారెవరూ లేరు. మనం పని ప్రారంభించక ముందే అనుమానాలు,అపోహాలు ఉండకూడదు. మనం మంచి పనిచేస్తున్నాం, మనం చేసే పనిలో నిజాయితీ ఉంటే చాలు మనకు ఆత్మధైర్యం మన వెంటే ఉండి మనకు విజయం చేకూరేలా చేస్తుంది. నిర్లిప్తత,నిస్సహాయత మనల్ని నిర్జీవుల్ని చేస్తుంది. ఎప్పటికప్పుడు మనం ఈరోజు మనకు విజయం చేకూరుతుందన్న ఆశయంతో,ఆశతో ముందుడుగు వేయాలి మిత్రమా!



– ఒరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# మార్చి నెల శుభ ముహూర్తాలు పండుగలు,సెలవు దినములు

ఫిబ్రవరి-28 ,మంగళవారం విధియ,ఉత్తరాభాధ్ర,మేషలగ్నం,ఉద॥10.03ని॥లకు అన్న ప్రాసన,క్రయవిక్రయాలకు,దస్తం వృషభ లగ్నం గం॥ 11.15ని॥లకు.అన్న ప్రశన,క్రయవిక్రయాలదస్తంలకు తులా లఘ్నం రాత్రి.10.45ని॥లకు గర్భాదానం.వృశ్చిక లఘ్నం గం॥11.51ని॥లకు గర్భాదానం.

1-3-2017-బుధవారం,తదియ, రేవతి,మేష లఘ్నం ఉద॥ 9.45ని॥లకు,అన్నప్రసన,అక్షరాభ్యాసం,శంకుస్థాపన,ఉపనయున, గృహప్రవేశ,వివాహం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాలు,దస్తం,వృషభ అఘ్నం-ఉద॥ 11.05ని॥లకు అన్న ప్రసన,అక్షర స్వీకారం, శంకుస్థాపనం,ఉపనయనం,గృహప్రవేశం,వివాహం, దేవతా ప్రతిష్ఠ,క్రయవిక్రయాలు దస్తం, కర్కాటక లఘ్నం: మధ్యాహ్నం: 3.12ని॥లకు,క్రయవిక్రయాలదస్తం,పిల్లలను ఉయ్యాలలో వేయుట,వృశ్చిక లఘ్నం:-రాత్రి.గ॥ 11.45లకు,వివాహం, గృహప్రవేశం,గర్భాదానం.

2-3-2017-గురువారం,చవితి,అశ్వనీ,మీన లఘ్నం ఉద॥ 7.26ని॥లకు అన్నప్రాసన,అక్షర స్వీకారం,శంకుస్థాపన,ఉపనయునం, గృహప్రవేశం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,వృషభ లఘ్నం: ఉద॥ 11.21లకు,అన్న ప్రాసన,అక్షరస్వీకారం,శంకుస్థాపన,ఉపనయనం,గృహప్రవేశం, వివాహం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం.కన్యా లఘ్నం: రాత్రి.గం॥7.44లకు, వివాహం, గృహప్రవేశం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,భరణీ నక్షత్రం,వృశ్చిక లఘ్నం: అర్ధరాత్రి. 11.33ని॥లకు వివాహం, గృహప్రవేశం,గర్భాదానం,

3-3-2017- శుక్రవారం,పంచమి,భరణీ నక్షత్రం,మీనలఘ్నం,ఉద॥ 7.22లకు,అన్నప్రాశస,క్రయవిక్రయాల దస్తం,కర్కాటక లఘ్నం: మధ్యాహ్నం 3.05లకు క్రయవిక్రయాల దస్తం, పిల్లల్ని ఉయ్యాలలో వేయుట.కన్యాలఘ్నం- రాత్రి.7.04లకు, గర్భాదానం, వృశ్చిక లఘ్నం-రాత్రి.11.29లకు గర్భాదానం,

4-3-2017-శనివారం,సప్తమి,కృత్తికా కర్కాటక లఘ్నం,మధ్యాహ్నం.2.45లకు క్రయవిక్రయాల దస్తం,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు,కన్యాలఘ్నం-రాత్రి.7.26లకు అన్ని కార్యములకు,చర్చలకు,రోహిణి వృశ్చిక లఘ్నం- రాత్రి 11.30లకు వివాహం,గర్భాదానం,గృహప్రవేశం.

5-3-2017-ఆదివారం,అష్టమి,రోహిణి,మీనలఘ్నం,ఉద॥ 7.14లకు,అన్న ప్రశాన,అక్షర స్వీకారం,శంకుస్థాపన,గృహప్రవేశం, వివాహం, క్రయ విక్రయాల దస్తం,వృషభ లఘ్నం-ఉద॥ 11.09లకు అన్న ప్రాశన,అక్షరస్వీకారం,శంకుస్థాపన,గృహప్రవేశం, వివాహం,కన్యాలఘ్నం-రాత్రి.7.32లకు వివవాహం,గృహప్రవేశం,గర్భాదానం,మృగశిర,వృశ్ణిక లఘ్నం-రాత్రి.11.31లకు వివాహం, గృహప్రవేశం,గర్భాదానం.

6-3-2017-సోమవారం,నవమి,మృగశిర,మీనలఘ్నం,ఉద॥ 7.05లకు,అన్నప్రాసన,అక్షరస్వీకారం,శంకుస్థాపన,గృహప్రవేశం, వివాహం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,వృషభ లఘ్నం-ఉద॥ 11.05లకు అన్నప్రాసన,అక్షరస్వీకారం,శంకుస్థాపన, వివాహం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,కర్కాటక లఘ్నం- మధ్యాహ్నం.2.53లకు,క్రయవిక్రయాల దస్తం, పిల్లలను ఉయ్యాలలో వేయుట,

7-3-2017-మంగళవారం,దశమి,ఆరుద్ర,మీనలఘ్నం,ఉద॥ 6.42లకు అన్నప్రాశన,తూర్పు ప్రాంత ప్రయాణాలకు శుభము.క్రయవిక్రయాల దస్తం,వృషభ లఘ్నం- ఉద॥ 10.45లకు అన్న ప్రాశస,క్రయవిక్రయాలదస్తం,తూర్పుప్రాంత ప్రయాణాలకు శుభం,పునర్వసు కన్యాలఘ్నం-రాత్రి.7.34లకు విదేశీ ప్రయాణాలకు,ముఖ్య చర్చలకు,

8-3-2017,బుధవారం,ఏకాదశి,పునర్వసు,వృషభ లఘ్నం,ఉద॥ 10.47లకు అన్నప్రాశన,అక్షరస్వీకారం, శంకుస్థాపన,ఉపనయునం, గృహప్రవేశం,వివాహం,దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,పుష్యమీ నక్షత్రం,కర్కాటక లఘ్నం-మధ్యా॥ 2.45లకు క్రయవిక్రయాల దస్తం, పిల్లలను ఉయ్యాలలో వేయుట,కన్యాలఘ్నం-రాత్రి.7.30లకు గర్భాదానం,పునర్వివవాహం,గృహప్రవేశం. వృశ్చిక లఘ్నం -రాత్రి.11.09లకు పునర్వివాహం,గృహప్రవేశం,గర్భాదానం.

9-3-2017,గురువారం,ద్వాదశి,పుష్యమి,మీనలఘ్నం,ఉద॥ 6.48లకు,అన్నప్రాశన, అక్షరస్వీకారం, శంకుస్థాపన,ఉపనయనం,గృహప్రవేశం,వివాహం, దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం.కర్కాటక-మధ్యా.2.41లకు క్రయవిక్రయాల దస్త, పిల్లలను ఉయ్యాలలో వేయుట,ఆశ్లేష,కన్యా లఘ్నం,రాత్రి.7.26లకు గర్భాదానం,వృశ్చిక లఘ్నం.ఉద॥ 11.05లకు గర్భాదానం.

10-3-2017-శుక్రవారం,ఆశ్లేష,వృషభ లఘ్నం,ఉద॥ 10.49కి అన్న ప్రాశన,అక్షరస్వీకారం,క్రయవిక్రయాలు,దస్తం,మఖ్య,వృశ్చిక లఘ్నం-రాత్రి.11.15లకు వివాహం, గృహప్రవేశం,గర్భాదానం.పుబ్బా,కర్కాటక లఘ్నం-మధ్యా.2.33లకు క్రయవిక్రయాల దస్తం,పిల్లలను ఉయ్యాలలో వేయుటకు.వృశ్చిక లఘ్నం-రాత్రి.7.15లకు గర్భాదానం,

12-3-2017-ఆదివారం,పౌర్ణిమ,పుబ్బా నక్షత్రం,మీన లఘ్నం-ఉద॥6.56లకు అన్నప్రాశన,అక్షరస్వీకారం,ఉపనయనం,సర్వదేవతా ప్రతిష్ఠ,కర్కాటక లఘ్నం-మధ్యా॥ 2.29లకు క్రయవిక్రయాల దస్తం,పిల్లలను ఉయ్యాలలో వేయుట. ఉత్తర కన్యా లఘ్నం-రాత్రి.7.05లకు వివాహం,గృహప్రవేశం,గర్భాదానం, వృశ్చిక లఘ్నం- రాత్రి 11.02లకు వివాహం, గృహప్రవేశం, గర్భాదానం.

13-3-2017-సోమవారం,ఉత్తర మీన లఘ్నం,ఉద॥ 6.40లకు అన్నప్రాశన,అక్షరస్వీకరాం,శంకుస్థాపన,ఉపనయనం,గృహప్రవేశం,వివవాహం, దేవతా ప్రతిష్ట,క్రయవిక్రయాల దస్తం,వృషభ లఘ్నం-ఉద॥10.46లకు అన్న ప్రాశన,అక్షరస్వీకారం,శంకుస్థాపన,ఉపనయనం,గృహప్రవేశం,వివవాహం, దేవతాప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం.కర్కాటక లఘ్నం మధ్యా॥ 2.26లకు క్రయవిక్రయాల దస్తం, పిల్లలను ఉయ్యాలలతో వేయుట,

14-3-2017-మంగళవారం,విదియ,హస్తా,వృషభ లఘ్నం-ఉద॥10.30లకు అన్న ప్రాశన,క్రమవిక్రయాల దస్తం,

15-3-2017-బుధవారం,తదియ,చిత్తా,వృషభ లఘ్నం-ఉద॥10.20లకు అన్నప్రాశన,అక్షర స్వీకారం,,శంకుస్థాపన,ఉపయనయనం, గృహప్రవేశం, వివాహం.దేవతా ప్రతిష్ఠ,క్రయవిక్రయాల దస్తం,కార్కాటక లఘ్నం:-మధ్యా.2.15లకు క్రయవిక్రయాల దస్తం,పిల్లలను ఉయ్యాలలో వేయుట,స్వాతి,వృశ్చిక లఘ్నం-రాత్రి.10.49లకు,గృహప్రవేశం,గర్భాదానం

,(స్థలాభావం కారణంగా 15వతేదీ వరకే ప్రచురించబడింది)

## మార్చి నెల పండుగలు,సెలవులు

మార్చి-2వతేదీ పూర్వాఆద్ర కార్తె,

మార్చి-12వతేది హెూళీ.

మార్చి-16వతేది సకష్టహర చతుర్ధి.

మార్చి-17వతేది ఉత్తరాభాద్ర కార్తె

మార్చి-20వతేది. శుక్రమౌఢ్యఆరంభం.

మార్చి-26వతేది. మాసశివరాత్రి.

మార్చి-28వతేది హేవళంబి ఉగాది.

మార్చి-30వతేది శుక్రమౌఢ్యమి త్యాగం.

మార్చి-31వతేది రేవతి కార్తె

# 362మందికి రూ.12లక్షల 62వేలు స్కాలర్‌షిప్‌ల పంపిణీ!



మచిలీపట్నం: ఆంధ్రరాష్ట్రంలో విద్యార్థుల పాలిట కల్పవృక్షంగా ఏకైక ప్రతిష్టాకర సంస్థ బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ గత 20సంవత్సరాలగా సేవలందిస్తున్న విషయం రాష్ట్రంలోని ప్రతి బ్రాహ్మణునికి తెలుసు. ఈ సంస్థ రథసారధి శ్రీ సర్వా రామ్మోహన్ ప్రసాద్ వయోభారాన్ని కూడా చలించకుండా, ఆయనకు గల ధృడసంకల్పంతో విద్యార్థులకు తన వంతు సహకారంగా యుక్తవయసు వానివలె పనిచేస్తున్నారు. ఆయన కృషి ఫలితంగా ఇప్పటికి రూ. 2కోట్ల 3లక్షల రూపాలయల నిధులు సమకూర్చారు. జనవరి 26వతేదీన మంచిలీపట్నంలోని గొడుగువీధిలోగల శంకరమఠంలో 2016-17 విద్యాసంవత్సరానికి సంబంధించిన 362మందికి 12లక్షల 62వేలు శ్రీసర్వా రామ్మోహన్ ప్రసాద్ చేతులమీదుగా పంపిణీ జరిగింది. వందమంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు,26మంది మెడిసన్ చేసేవారికి,12మంది పోస్ట్‌గ్రాడ్యుయేట్ చేసేవారికి,పి. హెచ్.డి చేసే ఒకరికి,12మంది పాలిటెక్నిక్ విద్యార్థులకు,ఆరుమంది చార్టర్డ్ అకౌంటెంట్ విద్యార్థులకు అంతేకాకుండా వేదం అభ్యసిస్తున్న మరియు మ్యూజిక్ చేస్తున్న 16మందికి ఈ నిధులు పంపిణీచేశారు.

# త్వరలో బ్రాహ్మణ వృద్ధాశ్రమం



హైదరాబాద్: వరల్డ్ వైడ్ బ్రాహ్మణ యూనిటీ సంస్థ సమావేశం జనవరి 22వతేదీన హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో పేద బ్రాహ్మణుల కోసం వృద్ధాశ్రమం నిర్వహించాలని, సంఘం బలోపేతానికి వివిధ ప్రదేశాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని సంస్థ వ్యవస్థాపకులు సంధీప్ ముట్టఘి ఒక ప్రకటనలో తెలియజేశారు. వరల్డ్‌వైడ్ బ్రాహ్మణ యూనిటీ సంస్థ 2014లో స్థాపించామని,ఇప్పటికే 26వేల మంది ప్రపంచవ్యాప్తంగా సభ్యులు ఉన్నారని,ఎవరైనా సభ్యులుగా చేరాలనుకున్న బ్రాహ్మణులు సెల్:8801485611 నెంబరును సంప్రదించవలసిందిగా తెలిపారు. ఇప్పటి వరకు 120 కార్యక్రమాలు చేశామని,అన్నదానం,ఉపనయనాలు తరచు నిర్వహిస్తామని తెలియజేశారు.

# జాతీయస్థాయిలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఢిల్లీ: బ్రాహ్మణుల సంక్షేమం అభివృద్ధికోసం జాతీయస్థాయిలో బ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్రమోడీకి ఆల్ బ్రాహ్మిణ్ ఎంప్లాయిస్ ఆఫీసర్స్,ప్రొఫెషనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ (ఏ.బి.ఇ.ఓ.పి.డబ్ల్యు.ఏ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు వింజమూరి సుధాకర్,మల్లాది వాసుదేవ్,యం.ఏ.గౌరీ శంకర్‌లు జనవరి 13వతేదీన వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణా ప్రభుత్వం సేవా సదన్ కు ఏర్పాట్లు

హైదరాబాద్: పేద బ్రాహ్మణులకు తెలంగాణా ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇప్పటికి వారి సంక్షేమానికి రూ. 100కోట్లు బ్రాహ్మణ సేవా సదన్ కోసం స్థలం కేటాయించామని,వెంటనే పనులను ప్రాంభించాలని సి.యం.కే.సి.ఆర్ ఆదేశించారు. బ్రాహ్మణ సదన్‌లో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బ్రాహ్మణులకు ఆశ్రయం కలిపించే వెసులుబాటు,ఆధ్యాత్మిక లైబ్రరీ,సమాచార కేంద్రం ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. పేద బ్రాహ్మణుల

కోపంగా ఉన్నప్పడు పది లెక్క పెట్టడండి. మరీ కోపంగా ఉన్నప్పడు వంద లెక్కపెట్టండి.

# బ్రాహ్మణ కార్పొరేషన్‌ను చట్టభద్రత కల్పించాలి.



సమావేశంలో మాట్లాడుతున్న జ్వాలాపురం శ్రీకాంత్

అనంతపురం: ఏ.పి.బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్‌ను వెంటనే చట్టబద్ధత కల్పించాలని ఏ.పి.బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు జాంవలా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్.ఎఫ్ రోడ్డులోని శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఏ.ఎల్.ఎన్.శాస్త్రి అధ్యక్షత జనవరి 16వతేదీన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జ్వాలాపురం శ్రీకాంత్‌తోపాటు తారానాథ్‌శర్మ ముఖ్యఅతిధులుగా హాజరై ప్రసంగించారు. కార్పొరేషన్ పథకాల్లో 1నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బ్రాహ్మణ విద్యార్ధులు,తల్లితండ్రులు లేని వారు అనే నిబంధన ఉండడం వల్ల పేదలకు న్యాయం జరగడం లేదని,ఆ నిబంధన తొలగించాలని,చంద్రశేఖఱ పథకాన్ని ప్రతి బ్రాహ్మణుడికి వర్తించేలా చూడాలని ఆయన కోరారు. జిల్లాలో బ్రాహ్మణ వానప్రస్థాశ్రమం పేరుతో బ్రాహ్మణ భవనం నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా తీర్మానించారు. వృద్ధాశ్రమంలో ఉన్న బ్రాహ్మణులకు ప్రతినెలా రూ.3వేల నుంచి 5వేల వరకు పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ.పి.బ్రాహ్మణ వెల్‌ఫేర్ కోఆర్డినేటర్ శివరాజు,శివప్రసాద్,సంఘ కోశాధికారి శ్రీనివాసులు,శేషశయన,నరసింహులు తదితరులు హాజరయ్యారు.

# బ్రాహ్మణ సేవా సంఘం బలోపేతానికి చర్యలు



ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యను మరింత బలోపేతం చేస్తామని సమాఖ్య అధ్యక్షులు సి.వి.యల్. సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక రాజీవ్‌నగర్ బ్రాహ్మణ వృద్ధాశ్రమంలో రాష్ట్రస్థాయి సమావేశం జనవరి 22వతేదీన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్,క్రెడిట్ సొసైటి ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన బ్రాహ్మణులకు మరింత చేరువ అయ్యేలా చర్యలు చేపడతామన్నారు. త్వరలో రాష్ట్రంలోని 13జిల్లాలో పర్యటించి సేవా సంఘ సమాఖ్యను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గౌరవాధ్యక్షులుగా రాపాల శేషాచలం,ఉపాధ్యక్షులుగా బందా శశిధర్,కాదంబరి రామ్మోహన్ యువజన విభాగం బి. సుదర్శనశర్మ,సహకార్యదర్శిలుగా శ్రీనివాస చింతామణి,జి.రవిబాబు,కె.డి.ఎం.ప్రసాద్, బి.శ్రీనివాసులు,న్యాయవిభాగం కన్వీనర్‌గా వి.కళ్యాణ చక్రవర్తిలను నియమిస్తున్నప్పుడు ఆయన ప్రకటించారు. జనరల్ సెక్రటరీ సి.ఆర్.కె.శేషాచార్యులు,పీ.ఆర్వో బండారం సాయికృష్ణశర్మ,బొల్లాపల్లి వెంకట సుబ్బారావు,చీమలమర్రి వెంకట సుబ్బారావు,13జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు పూర్వ రాజకీయవైభవం రావాలి!



తాడేపల్లి: నవ్యాంధ్రలో బ్రాహ్మణులకు రాజకీయంగా పూర్వ వైభవం రావాలని ఏ.పి.బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ద్రోణంరాజు రవికుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని పాత టోల్‌గేట్ సమీపంలో ఉన్న ఓ వృద్ధాశ్రమంలో జనవరి 22వతేదీన 13జిల్లాల బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సంఘ పెద్దలు కోటా శంకరశర్మ,పెద్దిబోట్ల లక్ష్మీనారాయణ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ద్రోణంరాజు రవి కుమార్, (విజయవాడ,కృష్ణాజిల్లా),ప్రధానకార్యదర్శిగా తిప్పావఝ్ఝల ధృవ నారాయణ శర్మ(పిడుగురాళ్ల,గుంటూరు జిల్లా),కెశాధికారిగా మల్లాది శ్రీనివాస్ (ఏలూరు-పశ్చిమగోదావరి జిల్లా) కార్యవర్గం ఎన్నికయ్యింది. వీరు రెండేళ్ళపాటు పదవిలో కొనసాగుతారని మిగతా కార్యవర్గాన్ని త్వరగా ప్రకటిస్తామని ఎన్నికల పరిశీలకులు శంకరశర్మ తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతినిధులు,వివిధ ప్రధాన దేవాలయాల్లో పనిచేసే అర్చకులు ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులంతా ఐక్యతే ఆయుధంగా ముందుకు సాగాలని,2019 ఎన్నికల కల్లా రాజకీయంగా బలపడాలని ఆయన అన్నారు. రాబోయే యం.యల్.సి.ఎన్నికల్లో బ్రాహ్మణులకు ప్రాధాన్యత నివ్వాలని సమావేశంలో తీర్మానించారు.

# అన్నికులాల్లో ఆర్థికంగా వెనుబడిన వారికి ప్రభుత్వం చేయూత



రూ.10 లక్షల చెక్కులను విద్యార్థి కుటుంబసభ్యులకు అందజేస్తున్న ఎంపీ మురళీమోహన్. జిల్లా కో ఆర్డినేటర్ శ్రీధర్. మన్నవ

గుంటూరు: అన్నికులాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవలసిన అవసరం ఉందని రాజమండ్రి యం.పి. సినీ నటుడు మురళీమోహన్ స్పష్టంచేశారు. బ్రాహ్మణ వెల్ ఫేర్ కార్పొరేషన్ ద్వారా విదేశీ విద్యకు మంజూరైన చెక్కులను ఆయా కుటుంబాలకు ఆయన అందించారు. బ్రాడీపేట 4/11లోని బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌లో జనవరి 23వతేదీన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు సమాజంలో గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం వివిధ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. సి.యం. చంద్రబాబు బ్రాహ్మణ కుటుంబాల్లోని పరిస్థితులను గుర్తించి, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. బ్రాహ్మణ కుటుంబాల్లో పిల్లల ప్రాథమిక విద్యనుంచి విదేశీ చదువుల వరకు వితంతువులు, వృద్ధులకు, స్వయం ఉపాధికై చేయూత ఇచ్చేందుకుఎన్నో అద్భుత పథకాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని తెలిపారు. పెళ్ళిళ్ళు,అంతిమ సంస్కారాలకు కూడా ఆర్థిక సహాయం చేస్తున్నారని చెప్పారు. ఎవరివద్ద చేయి చాపకుండా సమాజంలో గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చేయూత నిస్తుందన్నారు. ఈ సందర్భంగా విదేశీ చదువులకు ఎంపికైన ఏకారామయ్య తనయుడు పవన్‌కుమార్, శారదా కుమార్తె కమలకృష్ణ,డా॥విజయల్.యన్.శర్మ కుమార్తె హైమావతిలకు రూ.10లక్షల చొప్పున చెక్కులను అందజేశారు.తల్లితండ్రులు లేక అమ్మమ్మ పద్మావతి వద్ద ఉంటున్న పాత గుంటూరుకు చెందిన చిన్నారులు అనూరాధ,ఆంజనేయులకు రూ.35వేల రూపాయల చెక్కును అందజేశారు. ప్రభుత్వం అందిఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకుని,సమాజంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని సూచించారు. రాజమండ్రిలో వేదపండితులు ఈ పథకాల ద్వారా జీవనం సాగిస్తున్నారన్నారు.కూచుపూడి గురువులు ఒక్కొక్కరికీ నాలుగు సూళ్ళు అప్పగించి,12వేల రూపాయలకు తగ్గకుండా వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు.కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ ఫేర్ కార్పొరేషన్ కొ ఆర్డినేటర్ శిరిపురపు శ్రీధర్,మిర్చీయార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు,టి.డి.పి.నాయకులు చందూ సాంబశివరావు,అర్చక సంఘ రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి,లొల్లా మురళి,మిర్చియార్డు డైరెక్టర్ యస్.యస్.పి.జాదా,లెక్టరర్ ప్రసాద్,శబరి,చైతన్య,కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం తమకు చేసిన సహాయం జీవితంలో మరువలేమని విద్యార్థుల తల్లితండ్రలు మురళీమోహన్ వద్ద స్పష్టం చేశారు.సరైన సమయంలో తమకు భ్రుత్వం సాయపడిందన్నారు. తమ పిల్లలు విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. సి.యం. చంద్రబాబును ,టి.డి.పి.బ్రాహ్మణ సంఘ నాయకులను ఎన్నటికీ మరుమలేమని తెలిపారు.

# బ్రాహ్మణులకు చంద్రబాబు చేసిన సాయం మరమలేం

విజయవాడ: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఆరు దశాబ్దాల్లో దేశంలో ఏ రాష్ట్రంలోని విధంగా సి.యం. చంద్రబాబు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ దేశానికే ఆదర్శనీయమని బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్,రాష్ట్ర బ్రాహ్మ సంక్షేమ సమాఖ్య సెక్రటరీ జనరల్ శిరిపురపు శ్రీధర్ అన్నారు. ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో జనవరౌ 22వతేదీన విజయవాడలో జరిగిన గుంటూరు,కృష్ణాజిల్లాల ప్రాంతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం పాటుపడిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఆయన ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు రెండు సంవత్సరాలలో 50వేల మంది బ్రాహ్మణులు పొందారన్నారు.

## పిబ్రవరి 15వతేదీన గుంటూరులో ఉచిత సామూహిక ఉపనయనములు

గుంటూరు:బ్రాడీపేటలోని బ్రాహ్మణసేవా సమితి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వతేది బుధవారం ఉదయం.10గంటలకు గుంటూరులోని శ్యామలానగర్‌లోగల శ్రీసంతోషిమాత దేవాలయము నందు ఉచిత సామూహిక ఉపనయనములు జరుగునని కన్వీనర్ పి.యస్.ఆర్.మూర్తి (9849084523)తెలిపారు. తల్లిదండ్రులు ముందుగా కార్యాలయంలోని దరకాస్తు పూర్తిచేసి ఇవ్వాలని సమితి అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులు గొల్లపూడి రామకృష్ణారావు,ఎస్.పాండురంగారావు,ఎమ్.దివాకర్ తెలిపారు.

# పాలంకి క్షేత్ర మహిమ

రచన: శ్రీ మంత్రి రమాసత్యమూర్తి, రిటైర్డ్ టీచర్, యర్రగొండపాలెం,





అనేక ఔషధులతో, వన్య మృగములతో, గుహలతో, సెలయేర్లతో, అనేక సాంప్రదాయములతో మహిమాన్విత పురాతన పవిత్రతతో ప్రసిద్ధిచెందిన కళాత్మక పుణ్యకైవల్య క్షేత్రంతో వరప్రసాద దేవతలతో అలరారు నల్లమల అరణ్యములలో ద్వాదశ జ్యోతిర్లింగములలో ఒకటై అష్టాదశ మహాశక్తులతో కూడి వెలుగొందుతున్న శ్రీశైల క్షేత్రమునకు సమకాలిక అనుబంధ దివ్య పురాతన ప్రకృతి రమణీయతతో శోభిల్లుక్షేత్రం శ్రీపాలంక క్షేత్రం.

శ్రీపాలంక క్షేత్రం శ్రీశైలమునకు 25కిలోమీటర్ల దూరంలో, కృష్ణా(పాతాళగంగ) నదికి 8కిలోమీటర్ల దూరంలో 3కిలోమీటర్ల లోయలో సహజసిద్ధంగా ఏర్పడిన (ఆదిశేషుని పడగవలె) అర్ధచంద్రాకారపు ఆకృతిలో విశాలమైన కొండ గృహలో వెలసినది. ఈ వరప్రసాద క్షేత్రం. ఈక్షేత్రమునకు దక్షిణమున ఎతైన కొండపైనుండి జలపాతమునే చూడవచ్చు. ఈ జలపాతము పడు కొండపై అనేక దేవతామూర్తులు వివవిధ భంగిమలతో సహజసిద్ధంగా ఏర్పడి, భక్తులను పారవశ్యం చేయుచున్నవి. ఈ జలపాతము క్రింద పుష్పగుండము అనే పేరుతో సహజసిద్ధిమైన జలాశయము విరజిల్లుచున్నది. ఈ క్షేత్రం చుట్టూ కొండతో విలసిల్లు బందు క్షేత్రం. శ్రీశైల క్షేత్రమునకు తూర్పుద్వారముగా విలసిల్లు త్రిపురాంతకమునకు, దక్షిణ ద్వారముగా వెలుగొందుచున్న సిద్దవట క్షేత్రమునకు, పశ్చిమ ద్వారముగా వెలసిన మహబూబ్‌నగర్ జిల్లా అలంపురమునకు నడకమార్గములో, శ్రీపంచదేవతా పాలక, పాలంక వీరభద్రుడు వెలసిన దివ్యధామము ఈ పాలంక క్షేత్రము.

ఈ క్షేత్రమున ఉన్న జలపాతాలు: 1.కొరిశమాను బండవాగు, 2.బర్లమడుగు వాగు, 3.మల్లెగుండం వాగు, 4.సంరెల్ల వాగులలో ప్రకృతి వరమైన వనమాలికలు. 1.మొగపిరి గడ్డ, 2.మొగలింగ చెక్క, 3.తెల్ల ఈశ్వరి, 4.నల్ల ఈశ్వరి, 5.రామ బాణం, 6.మారేడు, 7.సరస్వతి ఆకు, 8.నేలవేము, 9.మద్ది, 10.చిల్లగింజ, 11.విప్ప, 12.అడవి తులసి మున్నగు అనేక మేలుకలిగే సహముగా తయారైన ఔషధజలము, అంతేకాక ఇచ్చట వీచు గాలి కడాస్వచ్చమైన ఆరోగ్యమును ప్రసాదిస్తుంది. ఈ స్వామివారి క్షేత్రంగా భాసిల్లుతుంది. షట్ త్రిశంతి వీరభద్రులలో ఆరుమంది శ్రీశైలపరిధిలో నడక దారిలో విలసిన పాలంక వీరభద్రుడు కదా ఒకరు అని శ్రీశైలప్రభలో 2007 డిసెంబరున ప్రచురించబడింది. శ్రీపర్వత మహత్యంబున శ్రీశైల ఖండము పద్యకావ్యము యందు శ్రీశైలోత్తర ద్వార్థ తీర్ధ క్షేత్రముల వివరములను తృతీయ శ్వాసము నందు పేజి 80-81లో పేర్కొనబడినది.

అంతియేగాక శ్రీశైల మహాసంకల్పమున -సాలంకాయన, సాల్కాయన, పాలంక, జంబేశ్వర, అహోబిల గుప్త మల్లికార్జున, బ్రహ్మేశ్వరాది, దివ్యస్థానోప శోభితే - నందు పాలక శ్రీశైల క్షేత్రమునకు అనుబంధము సమకాలికము అని తెలియుచున్నది. మహమ్మదీయులు కృష్ణానది ప్రాంతపు దాడిలో ఎన్నో శాసనములు కనుమరుగైనవి అని కొందరు పెద్దలు చెబుతున్నారు.

ఇచ్చటి పరిసర ప్రజలు చెప్పుకొనే గాథలలో **"చేదుకో మల్లయ్యా! ఆదుకో వీరయ్యా!"** అను జానపద నానుడికి సంబంధించి పూర్వము శ్రీశైలమునకు నడక మార్గమున వెళ్ళు భక్తులకు అడవిలో క్రూర జంతుభయము ఎక్కువగా ఉండెదట. అప్పుడు భక్తులు నిర్మల మనస్కులై శ్రీశైల మల్లన్నను మమ్ము ఈ జంతు బారి నుండి కాపాడమని ప్రార్ధించగా స్వామివారు ప్రత్యక్షమై, ఇక్కడ సమీపంలో పంచదేవతలతో పూజలందుకుని భద్రరాశీ సహిత వీరభద్రుడు వెలసినాడు. ఆయన వన్య క్రూర మృగములతో సేవలందుకొనుచున్నాడు. కాన మీరు స్వామివారిని సేవించి, వారి అనుమతి తీసుకొనివారు మిమ్ములను ఆదుకొనును అని చెప్పగా దగ్గరలో ఉన్న పాలంకి క్షేత్రమును గుర్తించి స్వామివారిని ప్రార్ధించగా మీకు వన్య క్రూర మృగాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు, నన్ను తలచుకొని మీరు శ్రీశైల మల్లన్నను క్షేమంగా, ధైర్యంగా దర్శించుకోవలసినది అని చెప్పి తాను వారికి చేతిలో కత్తి, విల్లుతో కనపడినట్లు అప్పటి నుండి **" ఆదుకో వీరయ్యా! చేదుకో మల్లయ్యా!"** అని యెలుగెత్తి పారవశ్యంతో దర్శనం చేసుకొనెడివారని జానపద పాటలతో, కథలతో తెలియచున్నది.

మిగతా ప్రక్కపేజీలో . . .

11వ పేజీ తరువాయి . ..



అంతేగాక **"ఏరుముందా? ఏకాదశి ముందా?"**అను జానపద నానుడి కడా ఇక్కడ వినిపిస్తుంది. అనగా తొలి ఏకాదశినాడు పాలంక తిరునాళ్ళకు వచ్చు భక్తులు కృష్ణలో స్నానం చేసి,స్వామివారిని దర్శించుకొను ఆయవాయితీ ఉండుటవలన ఏకాదశికి కృష్ణానది పొంగును అనుకొనుట కడా కలదు.

స్థల పురాణమునకు సంబంధించిన చారిత్రాత్మక ఆధారములు లేకపోయినను,మహబూబ్‌నగర్ జిల్లాలోని అహమ్మదాబాద్ మండలంలోని వంకేశ్వరం,లక్ష్మాపురం,తిమ్మపురం మొదలగు వారు చెప్పు ఎగ్గ కథలు,కోలాటములు మున్నగు జానపధ కథా రూపములలో స్వామివారు దక్షయజ్ఞము ధ్వంసం చేసిన పిమ్మట జగన్మాత పార్ధివ శరీరమును భుజముపై వేసుకొని వెళ్ళునపుడు శ్రీశైలము నందు ఒక భాగంతో స్వామి వారు వెళ్ళనపుడు,వెంట ఉన్న వీరభద్రుడు సాలంకలోని ప్రకృతిని గాంచి పులకితుడై ఇక్కడ కొండచర్యలో తన రౌద్ర రూపమును ఉపసంహరించుకొని,ఇక్కడ వెలసినట్లుజానపధ కళా రూపములలో తెలియుచున్నది. స్వామివారు ఇక్కడ దేవతల,యక్షుల,గంధర్వుల, వన దేవతలతో,వన్యమృగాలతో పజలందుకున్నాడని తెలియుచున్నది.

ఈ క్షేత్రము మహిమాన్వితము. పాలంక వీరభద్రుడు తనను మనసారా భక్తితో కొలచిన తాను వెంటవుండి కాపాడడుతాడు. ద్వాదశిరోజు స్వామివారికి పూజలు చేసి,నైవేధ్యం ఇచ్చిన పిమ్మట స్వామివారి అలంకరణ సామాగ్రితో తమ గ్రామమునకు అనగా కాలినడక 30కిలోమీటర్లు దూరంలో ఉండు జగంవారిపల్లెకు వెళ్ళి అక్కడ భద్రపరిచెడివారు. అనగా ఒకసారి పూర్వీకులలో పాలంకయ్య అను పూజారి స్వామివారిని అర్చించి,తిరుగు ప్రయాణంలో దారితప్పి దిక్కుతోచక స్వామివారిని ప్రార్ధించగా,స్వామివారు వారికి ముదుసలి ఆటవీకుని రూపంలో పూజారికి దారి చూపి గ్రామ పొలిమేరలో ఒక బండ వద్ద కూర్చొని అంతర్ధానమయ్యాడట. అప్పటి నుండి పూజారులు పాలంక పైభాగమున నిలబడి తాతయ్య!అని మూడు సార్లు పిలిచిన పిమ్మట కొండ దిగుతారు. వారు ఇంటికి వెళ్ళినపుడు అంతర్ధానమైన బండవద్ద కూర్చొని,స్వామివారిని స్మరించి,ఆ బండకు పూజాకార్యక్రమాలు నిర్వహించి,ఇంటికి చేరు ఆచారం కలదు.

ఒక ప్రత్యక్ష నిదర్శనం కలదు. తొలిఏకాదశి తెల్లవారుఝామున 3గంటల నుండి దాదాపు 3రోజులలో స్వామివారికి ఎదురుగా ఆవు పొదుగుల ఐదు సన్నలింగముల మధ్య సెకనుకు ఒక చుక్క పడుట ప్రత్యక్ష సాక్ష్యము.అపుడు సంతానంలేని భార్యాభర్తలు భార్య అరచేయి చుక్కలు పడు కింద ఉన్న దిమ్మపై పెట్టి స్వామివారు కరుణిస్తే అరచేతిలో ఎన్ని చుక్కలు పడితే అంతమంది సంతానం కలుగును. చుక్కలు పడనివారు మరుసటి సంవత్సరం వచ్చినా పడునని,అలా 3సంవత్సరములలో చుక్కలు అరచేతిలో పడకపోతే సంతానం కలుగదని,చుక్కలు పడినవారు సంతానం పొంది స్వామివారి పేరు పెట్టుకొనుట,పుట్టింటికలు ఇక్కడ తీయించుట ఇక్కడి ఆచారము.

**కష్టము,శ్రమ:-** ప్రయాసకే భయపడక కాలినడకతో దర్శించిన ఇక్కడి దగ్గరి లోకాన్ని,క్షేత్రాన్ని దర్శించవచ్చు. ఇక్కడ దర్శించగలిగిన క్షేత్రాలు: 1.మీదోట శివాలయం,2.గాధసరి స్వరంగము,3.పెద్దమ్మ,పోతురాజు గుడి,4.గుట్టల చేనులో మండపంలోని ఆళ్వారుల విగ్రహాలు,5.నల్లదేవత,6.ఇష్టకామేశ్వరి గుడి,7.బీరూటి వెంకన్నగుడి చూడవచ్చు.

**మీరు మీ కుమారుడికి ఏదో ఒకే ఒక బహుమతి ఇవ్వదలచుకుంటే ఉత్సాహాన్ని ఇవ్వండి.**




# ఉపనిషత్కథలు: మిథ్యాభిమానం
## (కేనేషితం అదపతతి ప్రేషితం మన:)



అది ఒక పవిత్రమైన ఆశ్రమం.ఎటువైపు చూసినా అన్ని పరిసరాలు పవిత్రంగానే కనిపిస్తు న్నాయి.ఉదయాన్నే లేచి ధ్యానం,జపం.సాధన అన్నీ పూర్తి చేసుకొని, అభ్యాసానికి సిద్ధంగా ఉన్నారు శిష్యులు.గురుకులంలో గురువుగారు ఎత్తైన ఆసనంమీద జింక చర్మంమీద కూర్చొని ఉన్నాడు. గురువుగారికి నమస్కారం చేసి,తమ తమ ఆసనాలమీద కూర్చున్నారు శిష్యులు.ముందు రోజు నేర్చుకున్న పాఠాన్ని రాత్రంతా చదువుకొని,అందులో తమకు కలిగిన సందేహాలు గురువుగారిని అడిగి తెలుసుకోవాలని ఎదురుచూస్తున్నారు.ఒక బ్రహ్మచారి లేచి తన సందేహాన్ని గురువుగారి ముందుంచారు.

శిష్యుడు గురువుగారిని ఆచార్యా! మనస్సు తనకు ఇష్టమైన విషయాలమీదికి వెళ్ళేటట్లు,ప్రాణం తన పనుల్ని చేయ డానికి, మానవుడు మాట్లాడడానికి,కళ్ళకి,చెవులకి సంబంధించిన పనులకి ఏ శక్తి కారణమవుతుంది?అని తనకు కలిగిన సందే హాన్ని అడిగాడు.

గురువుగారు శిష్యుడితో బ్రహ్మచారీ! ఆత్మతృప్తి వల్లనే చెవి వింటుంది,కన్ను చూస్తుంది. జిహ్వ మాట్లాడుతుంది. మనస్సు గ్రహిస్తుంది.ప్రాణాలు పనిచేస్తాయి. బుద్ధిమంతుడు ఇంద్రియాల్ని వాటి పనుల్ని ప్రక్కకు పెట్టి ఆత్మను మాత్రమే చూస్తాడు. ఇంద్రియ బద్ధమైన జీవితానిక్ని ఒదిలి అమరత్వాన్ని పొందుతాడు. పరబ్రహ్మ ను కంటితో చూడలేం.మన దృష్టి అక్కడ వరకు వెళ్ళలేదు. మన మాటలు గానీ,మనస్సుగానీ అక్కడికి చేరలేవు. కాబట్టి మాకు దాన్ని గురించి తెలియవు. దాన్ని ఏ విధంగా నేర్పించ వచ్చో,ఆ పద్ధతికూడా మాకు తెలియదు.ఆత్మానుభూతిని పొందాలంటే మన గురువు పరంపర ద్వారానే తెలుసుకోవాలి. అని చెబుతూ తాము తమ గురువు నుంచి తెలుసుకున్న విద్యను శిష్యులకు తెలియజేస్తాడు.

మాటల్ని చెప్పడానికి కలిగే శక్తిని మనస్సు తన పనుల్ని చేయడానికి అవసరమైన శక్తిని,ప్రాణానికి శ్వాసించే శక్తిని ఇస్తున్నది బ్రహ్మం.

నేను బ్రహ్మ తత్వాన్ని గురించి బాగానే తెలుసుకున్నాను అని ఒక వేళ నీవు అనుకున్నట్లయితే నీవు తెలుపుకున్నది చాలా తక్కువ. నీవు బ్రహ్మం యొక్క ఏ రూపాన్ని ఇక్కడ తెలుసు కుంటున్నావో,ఏ రూపాన్ని దేవతల్లో తెలుసుకుంటున్నావో అది కడా తక్కువే.ఈ విషయం తెలుపుకోవడానికి నీకొక కథ చెబుతాను విను-

దేవతలకి, రాక్షసులకి మధ్య శతృత్వం ఎపుడూ శతృత్వమే. ఒకరిని చూస్తే,మరొకరికి పడదు. చిన్న చ్చి విషయా లకు కడా వాదులాడుకోవడం, చివరికి ఒకరిని ఒకరు చంపు కోవడం అల వాటుగా మారిపోయింది. ఒకసారి ఇలా వాధించుకొని యుద్ధానికి దిగారు. ఆ యుద్ధంలో దేవతలు రాక్షసుల్ని ఓడించి,విజయం పొందారు.యుద్ధంలో రాక్షసులు చాలామంది మరణించారు. మిగిలినవారు పారిపోయారు.

యుద్ధంలో జయించారు కనుక దేవతల్ని అందరూ పొగి డారు. పొగడ్తలకి ఉబ్బరివారు ఉండరు కదా! సామాన్యుడు కూడా పొగడ్తలకు గర్వపడతాడు. దేవతలు కూడా ఈ పొగడ్తలకు ఉబ్బి తబ్బిబ్బులయ్యారు. ఈ విజయం మేమే సాధించామని విర్రవీగి పోయారు. తమ విజయానికి కారణం పరబ్రహ్మశక్తి అనే విషయాన్ని మర్చిపోయారు. మా కంటే గొప్పవాళ్ళు లేరను కొని అహంకారంలో పడ్డారు. ఇపుడు పూర్తిగా పరమాత్మ విషయం వదిలివేశారు. సర్వశక్తి వంతుడైన ఈశ్వరుడికి వాళ్ళ మనసులో స్థానమే లేకుండా పోయింది. దేవతలకు కలిఇగిన గర్వాన్ని బ్రహ్మం తెలుసుకుంది. వాళ్ళ ఎదుట దివ్యమైన తేజస్సుతో ప్రకాసించినది.కానీ, వాళ్ళకి తమ ముందుకు వచ్చి నిలచిన ఆ అపురూపమైన శక్తి ఏమిటో అర్థంకాలేదు.

దేవతల్లో పెరిగిన అహంభావాన్ని గుర్తించాడు పరబ్రహ్మ. వాళ్ళని అహంకారంలో కూరుకొని పోకుండా రక్షించాలని అనుకు న్నాడు. కొడుకు క్షేమంగా ఉండాలని తండ్రి కోరుకున్నట్లే, భగవం తుడు కూడా భక్తుని క్షేమాన్ని కోరుకుంటాడు.తన కళ్ళముందే తన కొడుకు చెడిపోతుంటే ఏ తండ్రి చూస్తూ ఉండలేడు కదా,అదే విధంగా తన పిల్లలైన దేవతలు అహంకారంలో పడి నాశనమై పోకుండా రక్షించాలని అనుకున్నాడు. వాళ్ళను ఉద్ధరించడం కోసం ఒక గుణపాఠాన్ని నేర్పాలని అనుకున్నాడు.

ఒకరోజు అమరావతి పట్టణంలో ఉన్న ఉద్యానవనంలో ఇంద్రుడు ఒక సభను ఏర్పాటు చేశాడు. దేవతలందరూ హాజర య్యారు. దేవతలకి అసలు విషయం తెలపడానికి అదే మంచి సమయం అనుకున్నాడు. ఆ సభలోనే ఉన్న పరబ్రహ్మ వెంటనే వాళ్ళకు ఎదురుగా గొప్ప ప్రకాశవంతమైన యక్ష రూపంలో ప్రత్యక్ష మయ్యాడు.అంత గొప్ప తేజస్సు ఎలా వచ్చిందో,ఎక్కడనుంచి వచ్చిం దో, అసలు దాని స్వరూపం ఏమిటో దేవతలకు తెలియలేదు.ఆశ్చర్యం తోనూ భయంతోనూ చూస్తూ ఉండిపోయారు.ప్రకాశవంతమైన ఆ శక్తిని చూసి దేవతలు ఆశ్చర్యంతోపాటు భయపడ్డారు. ఆ రూపం ఏమిటో తెలుసుకోవాలనుకున్నారు. ఆ పనిని అగ్ని దేవునికి

మిగతా ప్రక్కపేజీలో . . .

**తన క్రోధాన్ని జయించినవాడు ఎంతపెద్ద శతృవునైనా జయిస్తాడు.**

13వ పేజీ తరువాయి. . .



అప్పగించాలని నిశ్చయించుకొని,దేవతలంతా కలిసి అగ్ని దగ్గరకు వచ్చారు. యజ్ఞాలు జరిగినపుడు ఆహుతుల్ని ఎవరిది వారికి అంద జేస్తాడు అగ్ని.సర్వజ్ఞుడు, శక్తివంతమైన అగ్నిని "ఓ జాతవేదా! మా బుద్ధికి అందని ఆ ప్రకాశంవంతమైన శక్తి రూపం ఏమిటో తెలుసుకొని వచ్చి మాకు చెప్పమని అన్నారు.

ఇంత గొప్పగా పిలిచి అడిగినందుకు తనే అందుకు సమర్ధుడనని చెప్పినందుకు అగ్ని పొంగిపోయి అలాగే తెలుసుకొని వస్తానన్నాడు. యక్షుడి దగ్గరికి వేగంగా వెళ్ళాడు.

యక్షుడు దగ్గరికి వెళ్ళాడు కానీ,నువ్వు ఎవరివని అడుగలేదు.అప్రశ్న దివ్యశక్తే నీవెవరు? అని అడిగింది. అహంకారంతో నేను అగ్నిని,సర్వమూతెలిసిన వాడినని,జాతవేదుణ్ణి లోకంలో ప్రఖ్యాతి చెందిన వాడినని గర్వంగా చెబుతాడు. అయితే నీలో ఏమి శక్తి ఉందని అడిగింది. భూమిమీద ఏదైతే ఉందో దానంతటికి నేను దహించి వేయగలనని అన్నాడు అగ్ని దేవుడు.

ఆ యక్షుడు అతని ఎదుట ఒక గడ్డిపోచని ఉంచి అయితే దీన్ని కాల్చు అన్నాడు. అగ్ని తన యావశక్తితో ప్రయత్నించాడు. కానీ ఆ గడ్డిపోచని కాల్చలేకపోయాడు.అగ్ని దేవుడు తిరిగి దేవతల దగ్గరికి వెళ్ళి దేవతలారా! నేను ఎంత ప్రయత్నించినా ఆ దివ్యశక్తిని మాత్రం తెలుసుకోలేక పోయాను,దాన్ని తెలుసుకోవలసినంత సామర్థ్యం నాకు లేదని అన్నాడు.

దేవతలు వాయుదేవుడు దగ్గరికి వెళ్ళారు. వాయుదేవా నీవు గొప్ప శక్తివంతుడివి, నీవు వెళ్ళి ఆదివ్య శక్తికి కారణమైన దానిని గురించి తెలుసుకొనిరా!అని చెప్పి పంపించారు. వాయువు మహా వేగంగా వెళ్ళాడు. ఆశక్తి నీ వెవరు? అని అడిగింది. వాయువు మహాగర్వంతో నేను వాయువు అని,పేరు గలవాడినని.ప్రపంచంలో ఉన్న ప్రతి ప్రాణి యొక్క జీవితం నా చేతుల్లో ఉంది. నన్ను మాతరిష్వుడు అని కూడా పిలుస్తారు, నీకు తెలియదా అని అన్నాడు. అయితే నీలో ఏమి శక్తి ఉంది అని దివ్యశక్తి అడిగింది. భూమిమీద ఉన్న దాన్ని దేన్నైయినా ఎగురగొట్టగలను అని వాయుదేవుడు సమాధాన మిచ్చాడు.

వాయువు ఎదుట దివ్యశక్తి ఒక గడ్డిపోచను ఉంచి దీన్ని ఎగురగొట్టు అన్నది. వాయువు తన సర్వశక్తిని ప్రయోగించాడు కానీ,గడ్డిపోచ కదల్లేదు.దేవతల దగ్గరికి వెళ్ళి ఆ అపురూప శక్తి యొక్క తత్వమేమిటో నేను తెలుసుకోలేక పోయానన్నాడు తర్వాత దేవతలు ఇంద్రుడ్ని పంపాలను కొని దేవేంద్ర ఈ పనికి నీవే సమర్ధుడివవి. నీవు వెళ్ళి ఆ దివ్యశక్తి యొక్క తత్వమేమిటో తెలుసుకొని వచ్చి,మా భయాన్ని,సందేహాన్ని తీర్చు అని అడిగాడు. ఇంద్రుడు వాళ్ళు అడిగినట్లుగానే తెలుసుకొని వస్తానని వెళ్ళాడు. కానీ ఇంద్రుడు వెళ్ళగానే ఆ దివ్య ప్రకాశం అంతర్ధాన మయ్యింది.

ఆ దివ్యశక్తి ఏమైందో తెలియక అయోమయంగా అన్ని వైపులా వెతుకుతున్నాడు. నిరాశతో వెనక్కి తిరిగి వెళ్ళిపోకుండా, దేవతలు తనకు అప్పగించిన పనిని తప్పకుండా పూర్తి చేయాలని నిర్ణయించుకొని అక్కడే ఉండిపోయాడు.ఈ సమయంలో దివ్యశక్తి అదృశ్యమైన ప్రదేశంలోనే ఇంద్రుడికి ఆకాశంలో గొప్ప సౌందర్యం కలిగి,శోభాయమానంగా ప్రకాశిస్తూ ఉన్న హిమవంతుని కుమార్తె ఉమ ప్రత్యక్షమయ్యింది.

ఇంద్రుడు భక్తితోను,వినయంతోనూ ఆమెకు నమస్కరించి దేవీ! ఇంతవరకు దేవతల్ని భయపెట్టిన దివ్యశక్తి ఎవరు? అని అడిగాడు. ఉమాదేవి దేవేంద్రా! యక్షస రూపంలో వచ్చిన దివ్యశక్తి పరబ్రహ్మము.అంతటా ఆవవరించి ఉండే పరబ్రహ్మమే రాక్షసులతో జరిగిన యుద్ధంలో మీకు విజయం కలిగేలా చేసింది. బ్రహ్మం పొందిన విజయం వల్ల మీకు కీర్తి ప్రతిష్టలు కలిగాయి. నిజాన్ని మీరు తెలుసుకోలేక మీ బలపరాక్రమాలవల్లే మీరు రాక్షసుల్ని జయించగలిగామని మీరు గర్వపడుచున్నారు.


మీలో లేని బలపరాక్రమాన్ని మీలో ఉన్నాయను కుంటున్నారు. మీకు కలిగిన "మిథ్యాభిమానం" పోగొట్టడానికి బ్రహ్మం మీ ముందు ప్రకాశవంతమైన దివ్యశక్తిగా వచ్చి నిలిచింది. మీరు మీ బలపరాక్రమాలతో గడ్డిపోచను కడా కదల్చలేక పోయారు. ఎందుకంటే ఆ సమయంలో బ్రహ్మం కడా మీకు సహకరించలేదు కాబట్టి. మీలో ఉన్న ఆ శక్తిసామర్థ్యాలు పరబ్రహ్మశక్తి అని తెలుసుకోండి అని ఉమాదేవి అంతర్ధానమయ్యింది.

అంతవరకు గౌరీదేవి చెప్పిన మాటలు విన్న ఇంద్రుడు తమ ఎదురుగా వచ్చి నిలిచిన ప్రకాశవంతమైన దివ్యశక్తి పరబ్రహ్మ స్వరూపమని తెలుపుకొని, అగ్నికి,వాయువుకీ కూడా చెప్పాడు.అగ్ని, వాయువు,ఇంద్రుడు బ్రహ్మానికి దగ్గరగా వెళ్ళి దర్శించడం వల్ల పార్వతీదేవి చెప్పడం వల్ల దివ్యతేజస్సు పరబ్రహ్మం అని మొదట ఇంద్రుడు చెప్పడం వల్ల వాయువు,అగ్ని తెలుసుకున్నారు.మిథ్యాభిమానాన్ని వదులుకున్న అగ్ని,వాయువు,ఇంద్రుడు దేవతల్లో గొప్ప వాళ్లగా మిగిలారు.యక్షరపంలో వచ్చిన దివ్యశక్తి పరబ్రహ్మ స్వరూపంగా మొదట తెలుసుకున్న ఇంద్రుడు,బ్రహ్మవేత్తల్లో మొదటి వాడుగా నిలిచాడు.

బ్రహ్మం గురించిన వర్ణన ఇది. మిరుమిట్లుగొలిపే మెరుపుని ప్రకాశింపచేస్తున్నది ఆ బ్రహ్మమే. మనిషిని రెప్పలార్పేటట్లు చెస్తుందీ ఆబ్రహ్మమే. ప్రకృతీశక్తులుగా ఆ బ్రహ్మం "అభివ్యక్తీకరణకు" సంబంధించిందిగా ఉంటుంది. ఇపుడు అంతర్గత సాధన మొదలౌ

మిగతాప్రక్క పేజీలో . . .

13వ పేజీ తరువాయి . ..



తుంది. మనస్సు దేనివల్ల ప్రపంచ విషయాల మీదికి పరిగెడుతుందో, దేనివల్ల జరిగిపోయిన విషయాలను జ్ఞాపకం చేసుకుంటుందో దేని వల్ల అనుక్షణం కొత్త సంకల్పాలను తయారు చేసుకొంటుందో అదే బ్రహ్మం.

'ఆ బ్రహ్మాన్నే జీవులు ఆత్మగా ఆరాధిం పదగినది.కాబట్టి దాన్ని తదనుగుణంగా ధ్యానించాలి". ఈ విధంగా తెలుసుకున్న వాళ్ళని సకల జీవులూ ప్రేమిస్తాయి.

ఇప్పటివరకు గురువు చెప్పినేదంతా విన్న తరువాత ఓ శిష్యుడు లేచి ఆచార్యవర్యా! నాకు ఉప నిషత్తుని ఉప దేశించండి అని అన్నాడు.

ఉపనిషత్తు రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి పరబ్రహ్మం గురించి,మనకు అసలైన జ్ఞానాన్ని కలిగిస్తుంది. రెండోది. ఆ జ్ఞానం ద్వారా పరబ్రహ్మాన్ని చేరుకోవడానికి అహం బ్రహ్మాస్మి అనే అనుభవాన్ని పొందడానికి కావలసిన సాధనలు తెలియజేస్తుంది.

ఇప్పటివరకు పరబ్రహ్మకు సంబంధించిన జ్ఞానాన్ని బోధించడం పూర్తయ్యింది. అందుకే గురువుగారు శిష్యుడితో నాయనా! నీకు బ్రహ్మం గురించిన ఉపనిషత్తు బోధించాను అన్నాడు.కానీ శ్రద్ధగా వింటున్న శిష్యుడు అలా ఎందుకు అడిగాడో అర్థం చేసుకొని, శిష్యుడుగా ఉన్న ఉత్సాహానికి,శ్రద్ధకి ఆనందపడి, ప్రాపంచిక వ్యామోహాన్ని జ్ఞానానికి అవరోధాలుగా నిలిచే విషయాన్ని తప్పించుకునే ఉపాయం కూడా తెలియజేస్తు న్నారు గురువుగారు.

ఇప్పటివరకు బ్రహ్మజ్ఞానం తెలుసుకున్నారు. ఇపుడు బ్రహ్మంలో ఐక్యం చెందాలంటే చెయ్యవలసినదితపస్సు, ఇంద్రియ నిగ్రహం,నిష్కామ కర్మ,శారీరకమైన తపస్సు వల్ల శరీరానికి అవసరాలు తగ్గుతాయి. ఇంద్రి య నిగ్రహం వల్ల కోరికలు నశిస్తాయి. నిష్కామ కర్మ వల్ల పర్వజన్మలో ప్రోగు చేస్తున్న కర్మలు నాశన మవు తాయి. బ్రహ్మాన్ని చేరుకోవాలంటే సత్యాన్ని ఆశ్రయించాలి. ఈ విధంగా ఉపనిషత్తులు తెలుసు కున్నవారు పాపాల్ని పోగొట్టుకుని,అనంతము మహో న్నతము,ఆనందమయము అయిన పరబ్రహ్మలో ప్రతిష్ఠుతుడవు తాడు. అవును ప్రతిష్టుడవుతాడు.

మనసుతో బ్రహ్మ విషయకమైన సంకల్పం నాకు కలగాలి అనే ధ్యానించే పురుషుడు బ్రహ్మం యొక్క స్వరూపాన్ని చూడగలుగుతాడు.ప్రసిద్ధమైన బ్రహ్మ స్వరూపం ప్రతి ప్రాణిలో నూ ఉందని గ్రహించి,ప్రతి ఒక్కరూ ఉపాసన చేయడానికి ప్రయత్నించాలి.బ్రహ్మజ్ఞానాన్ని తెలుసుకున్నవాడే పరబ్రహ్మాన్ని చేరగలడు.

# వ్యక్తిత్వ వికాసం

# చందన వనదానం



ఒకానొకప్పుడు ఒక రాజు పల్లకీలో వెళు తున్నాడు. వెళుతున్న దారిలో అతడు ఒక వృద్ధుణ్ణి చూశాడు. ఆ వృద్ధుడు మూటా ముల్లె అతి కష్టంమీద మోసుకుంటూ,అడుగులు తడబడుతుండగా నడచి పోతున్నాడు.

అంతట వృద్ధుడు అంత కష్టపడుత ఉండడం చూసి,రాజు హృదయం ద్రవించి పోయింది. వెంటనే ఆ వృద్ధుడ్ని తన వద్దకు రప్పించి,కారుణ్యం ఉట్టిపడే స్వరంలో నీకు ఎందుకీ దుస్థితి అని అడిగాడు. అందుకు ఆముసలివాడు రాజా! ఏమి చెప్పమంటారు. ఇది బొగ్గు మూట,నేను నిత్యం చెట్లు కొట్టి,కట్టెలను బొగ్గులుగా మార్చి,విక్రయిస్తే గానీ నాకు జీవనం గడవదు అని జవాబిచ్చాడు.ఈ మాటలు వినగానే సానుకూలంగా స్పందిస్తూ రాజు ఆ వృద్ధుడితో ఇకపై మీరు ఇలా కష్ట పడనక్కరలేదు., ఈ ప్రక్కనే నాకు ఒక చందనవనం ఉన్నది. ఆ వనాన్ని మీరు స్వంతం చేసుకోండి అని చెప్పి ఆచందన వనాన్ని వృద్ధుని పేర అప్పటి కప్పుడే నమోదు చేసి వెళ్ళిపోయారు.

కొన్ని రోజులు గడచిపోయాయి. ఆ రాజు మళ్ళీ ఒక రోజు అదే దారిలో పల్లకిలో వెళుతున్నాడు. అపుడు అదే వృద్ధుడు మునపటి లాగానే మటలు భారంగా మోసుకుంటూ పోవడం రాజు కంటపడింది. ఆ వృద్ధుడ్ని అదే స్థితిలో చూసి,రాజు విస్తుపోయాడు. వెంటనే ఆ వృద్ధుడ్ని తన వద్దకు పిలిపించి,అయ్యా మీరు చందన వానాన్ని ఏ ధరకు విక్ర యించారు.ఇంకా ఎందుకు మీరు ఈ దుస్థితిలోనే ఉన్నారు? అని రాజు అడిగారు. అందుకు ఆ వృద్ధుడు ఇలా జవాబిచ్చాడు-రాజా! ఆచందన వనాన్ని నేను విక్రయించలేదు. చందనవనంలోని చెట్లను కొట్టి బొగ్గులుగా చేసి అమ్ముకుంటున్నాను.

**భగవంతుని ప్రసాదించిన దేహం,హృదయం, ప్రాణం, ఆయుష్షు మొదలైన వాటితో ఫలప్రదమైన ప్రయత్నాలు చేపట్టకుండా మనిషి జీవితాన్ని ఇలా బొగ్గుమయం,బుగ్గిమయం చేస్తున్నారు కదా!**

**క్రోధానికి అసలు మందు ఆలశ్యం చేయడమే.**

# శాతకర్ణి ... బ్రాహ్మణచక్రవర్తే !

తెలుగువారైన శాతవాహనరాజుల తొలి నివాసం తెలంగాణాలోని కోటివలింగాల. ప్రజారంజకంగా పరిపాలించిన శాతవాహన వంశీయులు అసహాయ శూరులు. అరవీరభయంకరులు. శాతకర్ణి బ్రాహ్మణుడే. బ్రాహ్మ చక్రవర్తి అని చెప్పడానికి ఎన్నో చారిత్రక పుస్తకాలలో సాక్ష్యాధారాలు ఉన్నాయి. అసలు,సిసలు బ్రాహ్మణుడైన గౌదమీపుత్ర శాతకర్ణిని బ్రాహ్మణేతరుడిగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమే. "బ్రాహ్మణరాజ్య సర్వస్యం"పేరుతో స్వర్గీయ బి.యస్.శాస్త్రి రచించిన బృహత్ గ్రంథానికి భూమిక వ్రాసిన డా॥గంగాపురం హరిహరనాథ్ పలు చారిత్రకయ అంశాలను ఉదహరించాడు. క్రీస్తుకు పూర్వం 184 ప్రాంతంలో మగధవంశజవు చివరి రాజైన బృహద్రధుడిని ఆయన భోగలాలసతను సహించలేని మహామంత్రి పుష్యమిత్రుడు చంపి,సింహాసనాన్ని అధిష్ఠించిన తదనంతర పరిణామాలలో ఏవిధ:గా బ్రాహ్మణ రాజ్యాలు ఏర్పడ్డాయో,సవివరంగా పేర్కొన్నారు. పుష్యమిత్రుడు సింహాసనాన్ని అధిష్టించడంతో మంత్రి,సామంత,దంంనాయక పదవులు అందుకున్న బ్రాహ్మణులందరూ స్వతంత్రులై అఖిలభారత వ్యాప్తంగా స్వతంత్రరాజ్యాలను ఏర్పాటు చేసుకున్నారని హరిహరనాథ్ వ్రాశారు. ఆ బ్రాహ్మణ రాజులే శుంగులుగా,శాతవాహ నులుగా,కాణ్వులుగా పేరొందారు. దక్షిణాపధానికి మహోజ్వల చరిత్రను అందించడమే కాకుండా భారతదేశ మహోన్నత చరిత్రకు శ్రీకారం చుట్టినవారు శాతవాహనులని సుమారు 450ఏళ్ళు పాలించిన వారికాలంలో వైదిక ధర్మం వర్ధిల్లిందని హరిహరనాథ్ అంటారు. బ్రాహ్మణణ రాజ్యాలకు సంబంధించిన మరెన్నో ఆసక్తికరమైన విషయాలు బి.యస్.శాస్త్రిగారి గ్రంథంలో లభ్యమవుతాయి. బ్రాహ్మణులు కేవలంం మంత్రి,దండనాయక,పురోహిత పదవులనే అలంకరించారే తప్ప సామ్రాజ్యాలను స్థానించలేదని మొండిగా వాధించేవారికి కనువిప్పుకలిగేలా ఈ సర్వస్వంలో ప్రసిద్ధిమైన 26బ్రాహ్మణ రాజ్య వంశాల గురించి పరిశోధనాత్మకంగా నిరూపిస్తూ,విపులీకరించారు శాస్త్రిగారు. ఈ గ్రంథంలో ఇంకా ఆర్య బ్రాహ్మణులు,ఋగ్వేదం,ఋగ్వేద ఋషులు,రాజులు,బ్రాహ్మణులు,ఉపనిషత్తులు ఆర్యుల వ్యవసాయం,సాంఘీక అంశాలు,జనపథాలు,తణతంత్రరాజ్యాల సంక్షిప్త సమాచారం లాంటి అనేక విషయాలు ఉన్నాయి. అందులో భాగంగానే గౌతమీపుత్ర శాతకర్ణి వంశమైన శాతవాహనుల గురిచంఇ కూడా వివరించారు.

జనరంజకంగా పాలించిన శాతవాహన రాజులు అప్రతిమాన ప్రతిభావిశేషాలు కలవారని శ్లాఘించారు శాస్త్రిగారు. తెలంగాణాలోని కోటిలింగాలవారి ఘనతంత్ర రాజ్యంగా ఉండేది. శాతవాహన వంశీయులు అశ్వగణానికి చెందినవారు. మత్స్య,వాయు పురాణాలలో శాతవాహనుల చరిత్ర గురించిన ప్రస్తావన ఉంది. గ్రీకు రచయితలు చైనాయాత్రికులు కూడా వీరి గురించి వ్రాశారు. ఈ రాజవంశపు పరిపాలనకుల్లో హాల శాతవాహన చక్రవర్తి గొప్పకవేకాకుండా తన ఆస్థానంలో కుమారీల,శ్రీపాదిత లాంటి మహాకవులను పెట్టుకున్నారు. ఈ వంశీకులకు సంబంధించిన అనేక కథలు,గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఇపుడు సనిమారూపంలో కూడా వెలువడుతున్నాయి. కాకపోతే చారిత్రక ప్రామాణికాలు కానీ కొన్నిఅంశాలను సినిమాల్లో చూపిస్తున్నారు. గాథాసప్తశతి,బృహత్కథ,జాతకకథలు కొన్ని,జానపథకథలు కొంతవరకు శాతవాహనుల చరిత్రను తెలియజేస్తాయి. బి.యస్.శాస్త్రి తన పుస్తకంలో శాతవాహన వంశానికి చెందిన 30మంది రాజుల గురించిన వివరాలు పొందుపరిచారు.

శాతవాహున వంశానికి మూలపురుషుడు శ్రీముఖుడు. రాజకీయచతురుడు. పరాక్రమవంతుడు. ఇతని తండ్రి శాతవాహనుడు. అశోకచక్రవర్తి మరణానంతరం స్వతంత్రుడై విశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసుకొని పాలించాడు. శ్రీముఖుడికి ముందు కోటిలింగాల పరిసరాల పట్ణ సమాఖ్యను పాలించినరాజు శాతవాహనుడు. తండ్రిమీద గౌరవంతో శాతవాహన పేరును తన వంశనామంగా శ్రీముఖుడు పెట్టుకున్నాడు. శ్రీముఖుడు మహారాష్ట్రలోని కొంత ప్రాంతాన్ని జయించి,మరాఠీ అమ్మాయితో తన కుమారుడైన మొదటి శాతకర్ణికి వివాహం జరిపించాడు. శ్రీముఖుడి మరణ సమయంలో కొడుకు చిన్నవాడైనందున అతడి సోదరుడు కృష్ణుడు కొంతకాలం పాలించి,శాతకర్ణి యుక్తవయసు అయిన తర్వాత రాజ్యాన్ని అప్పగించాడు. దక్షిణాపథాన సమస్తరాజ్యాలను జయించిన శాతకర్ణి రెండు అశ్వమేథయాగాలు,ఒక రాజసూయయాగము

మిగతాప్రక్క పేజీలో . . .

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

**విద్య అనేది మనిషి నుంచి వేరు చేయలేని సంపద.**

15వ పేజీ తరువాయి . ..

చేశారు.మొదటి శాతకర్ణి ప్రతిభావంతుడు,పరిపాలనాక్షుడు.మహాబలవంతుడు.అతని తర్వాత పూర్ణోత్సంఘుడు,స్కంథత్సంబి పాలించాడు. ఆతర్వాత రాజ్యాన్ని అధిష్టించినవాడు రెండవ శాతకర్ణి.ఇతడు 56సంవత్సరాలు శాతవాహన రాజ్యాన్ని పాలించినట్లు విదేశీయుల దురాక్రమణను ఎదుర్కొని దేశీయుల దండయాత్రలను నిరోధించి తన సామ్రాజ్యంలో శతృభయం లేకుండా చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. మగధ సామ్రాజ్యాన్ని సైతం జయించి,చక్రవర్తి పదవిని పొందాడు. రెండవ శాతకర్ణి అనంతరం గౌతమీపుత్ర శాతకర్ణి కంటే ముందు రాజ్యాన్ని పాలించినవారు వరుసగా లంబోదరుడు,అపీలకుడు,మేఘస్వాతి,స్వాతి శాతకర్ణి,స్కంధస్వాతి,మృగేంద్రశాతకర్ణి ,స్వాతివర్ణ కులోమావి,గౌరకృష్ణుడు,హాల శాతవాహనుడు,మందూలకుడు,పురేంద్రసేన,సుందరశాతకర్ణి,చకోర శాతకర్ణి,శివస్వాతి, గౌతమీ పుత్ర శాతకర్ణి అనంతరం పాలించినవారు.వరుసగా రెండవ కులోమావి,శివక్ష,శివస్కంథ,యజ్ఞశ్రీశాతకర్ణి,విజయ శాతకర్ణి.చంద్రశ్రీ,నాలగవ కులోమావి,వీరిలో హాల శాతవాహనుడు ఆ వంశపు రాజన్యులలో సాహిత్యపోషకుడిగా,మహాకవిగా, సంస్కృత, ప్రాకృత భాషల అభిమానిగా వాటిని ఆదరించి పోషించిన వాడిగా ప్రసిద్ధి కెక్కాడు.అతని కాలంలోనే గాథసప్తసతి రూపుదిద్దుకుంది. ఆయన ఆస్థానానికి వచ్చిన కవుల గాథలను ఏర్చి కూర్చి గాథాసప్తసతి గ్రంథాన్ని తయారు చేశారు. చంద్రశ్రీతో శాతనవాహన వంశపు ప్రధాన శాఖ అంతరించిందనే అనాలి. నాల్గవ కులోమావి శాతవాహన వంశములో మరోశాఖకు చెందినవాడు. శాతవాహన వంశపు చివరి రాజులు అంత:కలహాలలో మునిగి,వివిధ ప్రాంతాలలో చిన్న చిన్న రాజ్యాలను స్థాపించుకొని పాలించారు.


శాతవాహన వంశ కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింజేసిన రాజులలో గౌతయాపుత్ర శాతకర్ణి అగ్రగణ్యుడు.క్రీస్తు శకం 104లో సింహాచలానికి వచ్చి 21సంవత్సరాలు పాలించారు. ఆయన పాలనాపగ్గాలు చేపట్టేనాటికి శాతవాహరాజ్యం చాలా చిన్నగా ఉండేది. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి వీరమాత గౌతమీ బాలశ్రీ,ఇతడిని "ఏక బ్రాహ్మణ" అనే బిరుదు నామంతో సంబోధించేవారు. అసిక,ఆష్మక,ములకచవిదర్భ మొదలగు రాజ్యాలను జయించి షహరాట వంశాన్ని నిర్మూలించి,"షహరాట వంశ నిరవశేషకర'8అనే బిరుదుకూడా పొందాడు. ఆయన మహాసామ్రాజ్య నిర్మాణంలో భాగంగా పూర్వీకులు కోల్పోయిన ప్రాంతాలనే కాకుండా అనేక ఇతర రాజ్యాలను జయించాడు. సహపానుడిపై గెలిచాక,విజయసూచనగా అతడి పేరుమీద ఉన్న నాణేలను పునర్ముద్రించాడు. శాతవాహన వంశ ప్రతిష్టను ఉద్దరించడమే కాకుండా తన రాజ్యంలో చక్కటి పాలనావ్యవస్థను ప్రవేశపెట్టాడు. ప్రజారంజకంగా పాలన చేశాడు. వింధ్య,అచీపతి,విధ్యపర్వత ప్రాంతం,ఆరావళి పర్వతాలు,పశ్చిమ కనుమలలోని సహ్యాద్రి పర్వత పంక్తి,నీలగిరులకు పడమట ఉన్న కణ్వగిరి,మలయ పర్వతం,చకోర పర్వతం,శ్రీశైల శ్రేణులు,సేటగిరి,సిరికణ పర్వత శ్రేణులతో శాతకర్ణి రాజ్యం సువిశాలంగా వ్యాపించి ఉండేది.

గౌతమీపుత్ర శాతకర్ణి ధృడకాయుడని,స్పురద్రూపి అని అతడు ముద్రించిన నాణెలమీద ఉన్న చిత్రాల ఆధారంగా భావించాలి. సమున్నత శరీరంతో శాతకర్ణి అరివీర భయంకరుడని,సమరశిరసి,విజితరిపుసంఘాతుడని,ఉదారపాలకుడని,ప్రజల సుఖదు:ఖాలు తెలిసినవాడని,వైదీక ధర్మ నిరతుడని,ఆగమ నిలయుడని,ఏక బ్రాహ్మణుడని,విప్రులను ఆదరించి,వేదవిద్యలను ప్రోత్సహించాడని చతుర్విధఫలపురుషార్ధసిద్ధిని పొందిన మహామనిషని "బ్రాహ్మణరాజ్య సర్వస్వం"లో బి.యన్.శాస్త్రిగారు అభివర్ణించారు.తల్లి గౌతమీ బాలశ్రీ ప్రోత్సాహంతో బౌద్ధసన్యాసులకు విరివిగా దానధర్మాలు ఇచ్చిన తనయుడు శాతకర్ణి."అవిపన్న మాతృశుశ్రూషక అన్న బిరుదు కూడా పొందారంటాడు శాస్త్రిగారు. అతడి పాలనాకాలంలో శాతవాహన రాజ్యం సమున్నత స్థితిలో ఉండి తెలుగువారి కీర్తి దిగ్దిగంతాలలో వ్యాప్తి చెందింది.అప్పుడే తెలుగువారు సముద్రయానం చేసి,ప్రాక్పశ్చిమదేశాలతో వ్యాపారాలు కూడా సాగించారు.

సుమారు నాలుగున్నర శతాబ్దాలు దక్షిణపథాన్ని,దక్షిణ భారతదేశాన్ని,ఉత్తరాపథాన్ని,మగధసామ్రాజ్యాన్ని తన ఏలుబడిలోకి తెచ్చుకొని ప్రజారంజకంగా పాలించిన శాతవాహనుల చరిత్ర తెలుసుకోవడానికి అనేక ఆధారాలు శాసనాల రూపంలో,పురాణాలు., గ్రంథాల రూపంలో దేశవిదేశీయుల రాతల రూపంలో నాణెల రూపంలో అప్పటి బౌద్ధారామాల రూపంలో కథలు,గాథల రూపంలో సులహంగా లభ్యమవుతున్నాయి. శావాహనులు తెలుగువారైనందున ఈ ప్రాంతంతో వారికి పటిష్టమైన సంబంధబాంధవ్యాలు ఉన్నాయి. శాతకర్ణి బ్రాహ్మణుడే. బ్రాహ్మణ చక్రవర్తే అని చెప్పడానికి ఒక్క బ్రాహ్మణ రాజ్యసర్వస్వం పుస్తకమే కాకుండా మరెన్నో పుస్తకాలలో మరెన్నో ఆధారాలు ఉన్నాయి. నాణెలలో కనిపించే ఆయన రూపురేఖలు గౌతమీపుత్ర శాతకర్ణి నిజమైన బ్రాహ్మణుడే అనడానికి స్పష్టమైన నిదర్శనం.అలాంటప్పుడు చరిత్రను వక్రీకరించి గౌతమీపుత్ర శాతకర్ణిని బ్రాహ్మణేతరుడిగా చిత్రీకరించడం భావ్యమా? (*రచన: శ్రీజ్వాలా నరసింహారావు,ఆంధ్రభూమి దినపత్రిక సౌజన్యంతో*)

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం





# ఆధ్యాత్మ రామాయణం




–శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

గతసంచిక తరువాయి. . .



**సు**గ్రీవుడు హనుమాన్ నీవు చెప్పినది వాస్తవము. వెనువెంటనే నా ఆజ్ఞగా పదివేలమంది వానరులను దశదిశలకు పంపుము. సప్త ద్వీపముల నుండి సమస్త వానర వీరులెల్లరూ ఒక పక్షము లోపలనే ఇక్కడకు వచ్చెదరు గాక. అలా రానివారు నా చే వధ్యులగుదురని ఆజ్ఞాపించుము అని సుగ్రీవుడు ఆజ్ఞాపించగనే హనుమంతుడు బలిష్టుడైన వానర వీరులందరినీ తక్షణమే దశదిశలకు పంపెను. వారిలో పర్వతములను కల్చగల బలశాలులుల కడా ఉండెను.

ఇటులుండగా సీతావియోగం భరించలేని శ్రీరామ చంద్రుడు లక్ష్మణా! సీత బలవంతముగా రావణునిచేత కొనిపో బడినది. ఇప్పటివరకు నా సీత మరణించినా? జీవించియున్నదా? అను విషయం యెరుగనైతిని. ఎవడైనను నా సీత జీవించి యున్న దని  చెప్పిన వారు నాకు అత్యంత ప్రియము కర్చువాడగును. ఆమె జీవించియున్నదని రూఢీ అయిన ఆమె ఎక్కడ ఉన్ననూ,పాల సముద్రము నుండి అమృతము గొని తెచ్చినట్లు తెచ్చెదను.లక్ష్మణా! నాప్రతిజ్ఞను వినుము–నా సతి ఎవరితో గొనిపోబడినదో, వానిని సపుత్ర సపరివార సమేతముగా భస్మము చేసెదను అని భీకరముగా పలుకుచ..అయ్యో చంద్రముఖి సీతా! రాక్షస కూటమిలో ఉంటూ నన్ను కాంచ వీలులేక ఎటుల ఉంటివో కదా! నా ప్రియభామిని సీత,నా ప్రక్కన లేక చంద్రుడు భానుని వలె, ప్రచండునిగా ఉన్న వాడు ఓ శశాంకుడా! నీశీతల కిరణములతో సీతను స్పృశించి,నన్ను స్పృశింపుము.

లక్ష్మణా! చడుము. సుగ్రీవుడు నా అనుగ్రహమున సర్వ వానర సామ్రాజ్యము స్వాధీనపరుచుకొని అంత:పురమున స్త్రీ జన పరివృత్తుడై కాముకుడై పానాసక్తుడై కృతఘ్నునిగా కన్పట్టుచున్నాడు. శరత్ కాలం ప్రవేశించుట చూచియు,నా సీతను వెతుకుటకు వచ్చుట లేదు. కీతఘ్నుడై,దుష్టుడై,ఉపకారం మరచినవాడై ఉన్నాడనుచూ, రాముడు క్రోధావేశుడై సుగ్రీవుని నగరముతో సహా సభాంధవముగా నశింపచేతును. నాడు వాలి నా బాణముచే ఎట్టు చంపబడెనో సుగ్రీవుడు అట్టే అగుగాక! అని మాయా మానుషమర్తి అయిన రాముని పలుకులు వినిన –

లక్ష్మణుడు అన్నా! అనుజ్ఞ యిందు– ఇపుడే కిస్కింద కేగి, సుగ్రీవుని ప్రాణములతో మీ వద్దకు తెత్తును. లేదా వధించి అతని దేహమును మీ పాదములపై పడవేతును. అంటూ ధనుస్సు, శరములు పట్టినాడు. లక్ష్మణా! సుగ్రీవుడు చంపదగిన వాడు కాదు. అగ్ని సాక్షిగా నా చేయి అందుకున్న స్నేహితుడు. అతడ్ని కొంచెము బెదిరిస్తూ భయపెట్టుము. వాలి వలనే చంపబడుదువు అని మాత్రమే చెప్పి,అతనిని సమా ధానపర్చి తీసుకొని రమ్ము.నీవు తిరిగి వచ్చిన పిదప ఏమి చేయవలెనో అటుల చేయుదుము. రాముని విశేష వచనములతో లక్ష్మణుడు కిష్కిందా నగరమునకు యేగి,తీవ్రమగు ధనుషంకారములతో, సర్వ వానర జనమును భయపడునట్లు చేసెను. ఆ ధనుష్టాంకారమునకు భయపడిన వానరులు చెట్టుకొకరు,కొండ శిఖరమున కొకరు పట్టుకొని భీతావహులైరి.అంతట అంగదుడు సర్వవానరులను కిలకిలా రావములు సలుపవలదని వారించి, లక్ష్మణుని సమీపించి, సాష్టాం గ దండ ప్రమాణములు చేసెను. ఆగ్రమంతయ చల్లబడిన లక్ష్మణుడు అంగధడ్ని తన గాఢ పరిష్వంగా మొనర్చుకొని,వత్సా! నీవు పొమ్ము. నీ తండ్రికి నా రాక తెలయజేయుము అని చెప్పం గనే అట్లే అని సుగ్రీవునికి విషయమెరింగించెదనంటూ వెడలెను.


భయవిహ్వలుడైన సుగ్రీవవుడు హనుమను పిలిచి, నీవు అంగధునితో కూడా అక్ష్మణుని కడకు పోయి శాంతపర్చి తీసుకొని రమ్ము. అలాగే తారతో కడా చెప్పి,శాంత వచనములతో లక్ష్మ ణుడ్ని తీసుకొని రండు.

వారిరువురూ ధనుర్బాణధారి అయిన లక్ష్మణుని సమీ పించి,శిరములు  వంచి,నమస్కరిస్త,స్వాగతము  వీరాధివీరా! సుస్వాగతము!! మహాభాగ్యశీలి.ఇది నీ ఇల్లు నీకిక్కడ స్వాతంత్ర్య మున్నది. స్వేచ్ఛ ఉన్నది. రాజ్‌నగర్‌ని చూచి,సుగ్రీవుని కలుసు కొన వచ్చును అంట మారుతీ లక్ష్మణుడ్ని రాజనగర్ నుండి రాజాంత:పురమునకు గొని వచ్చెను.

అచట తార ద్వారము కడ నిలిచి,అందములు చిందు చందమామలా నగుమోముతో మరిదీ నీకు శుభమగుగాక! నీవు సాధు స్వభావుడవు. భక్తవత్సలుడవు.బృత్యులపై కోపమెందుకు? సుగ్రీవుడు చాలా కాలము ఓదార్పు లభించని దు:ఖము నుండియే కదా నీ చే రక్షింపబడినాడు.మహా మతిమంతుడగు సుగ్రీవుడు నీ అనుగ్రహము వలననే సౌఖ్యము పొందినాడు. పైగా వానరుడు అందున కామాసప్తుడై రఘురామ సేవకు రాలేక పోయాడు. ప్రస్తుతం నానా దేశముల నుండి వానరులు వచ్చు చున్నారు. సకల దేశముల నుండి పర్వతాకారులగు వానరులను రప్పించ

మిగతా ప్రక్కపేజీలో . . .

## 17వ పేజీ తరువాయి భాగం . . . . .



దానికి పదివేలమంది వానరులు పంప బడినారు.

లక్ష్మణ ప్రభూ! సుగ్రీవుడే స్వయముగా వచ్చి సర్వ వానరులచేత రాక్షస సమహమును సంహరింప చేయగలడు. రావణుని కూడా చంపగలడు. ఇపుడు నీతోడనే వానర శ్రేష్ఠుడగు సుగ్రీవుడు బయలు దేర గలడు. ఈ మా అత:పురమును తిలకించుడు. పుత్ర కళత్రములతో మిత్రులతో పరివేష్టితుడైన సుగ్రీవుని చూచి, అతనికి అభయ మొసంగి,నీతోనే కొనిపొమ్ము అని తార పలికిన పలుకులను లక్ష్మణుడు తన కోపమును ఉప సంహరింప చేసుకొనెను.కానీ సుగ్రీవుని చచిన వెంటనే అతనికి కోపము రగిలెను.

కృతఘ్నుడా! రఘోత్తముని మరచితివా! వాలి ఏ బాణము నకు హతుడయ్యెనో,నీకదే గతి పట్టునని గదమాయిస్తుండగా, హనుమ కల్పించుకొని మహావీరా! ఏల ఈ పలుకులు. ఈ వానర రాజు సుగ్రీవుడు నీ కన్ననూ అధికుడగు రామభక్తుడు. రామ కార్యార్థం రాత్రిబవళ్ళ జాగరకుడై ఉన్నాడు. విస్మరించలేదు. కోట్లాదిగా వానరులు పలు దిక్కుల నుంచి వస్తూనే ఉన్నారు. త్వర లోనే సీతాన్వేషణ కేగగలదు. రామ కార్యమును సుగ్రీవుడు సాధించగలడు.

హనుమ మాటలకు లక్ష్మణుడు ప్రశాంత చిత్తుడాయెను. సుగ్రీవుడు అర్ఘ్యపాద్యాదులతో సత్కరించెను. లక్ష్మణా! నేను రాముని దాసుడనే. ఆయనచేత రక్షింపబడిన వాడినే. రాముడు తన తేజస్సుతో అరక్షణములో లోకమును జయించగలవాడు.ప్రభూ! వానరులతో కూడిన నా సాయం పేరుకోసమే అని అనంగనే మనసు కరిగిన లక్ష్మణుడు–

సుగ్రీవరాజా! నేను అన్నమాటలకు చింతింపకుము. ప్రణయ కోపమున అట్లంటిని. రండు పోదము. జానికీ వియోగ దు:ఖమూర్తి అయిన రాముడొక్కడూ ఒక్కడు అక్కడ ఉన్నాడు. బయలు దేరదము అనిని తోడ అట్లే అని సుగ్రీవుడు లక్ష్మణునితో కూడి రథారథుడై అశేష వానర పరివారముతో నీల,అంగదాది ప్రముఖులు హనుమంతుని ఆదిగాగల మంత్రులతో రాఘవు నిక డకేగిరి. –

రాముడు వచ్చుచున్నవారందరినీ చూచి, సంతోషత రంగుడై తన పాదములకు అంజలి ఘటించిన సుగ్రీవాది లక్ష్మణు లను చూచి,శాంత మనస్కుడై సుగ్రీవుని కౌగలించుకొని కుశలము లడుగుచూ,దగ్గర కర్చుండ బెట్టుకొని ధర్మవిదుడగు రాముడు సుగ్రీవుని సత్కరించెను.

సుగ్రీవుడు సంతోష చిత్తుడు,నమ్రహృదయుడై రామ ప్రభో! వానర సైన్యము తమ దళములతో వచ్చుట చూడుడు. వీరందరూ మేరుమంధర సమాన దేహులు. అనేక అనేక ద్వీపముల నుండు వారు. పర్వతాకారులు. కామ రూపులు. వీరందరూ దేవాంశ సంభూతులు.యుద్ధ విశారదులు.

ప్రభూ! వీరిలో కొందరు గజ బలం కల వారు. కొందరు పది ఏనుగుల బలం పదివేల ఏనుగుల బలంం కలవారు. కొందరు అమిత బలురు. కొందరు అంజనాద్రివోలె నల్లనివారు. కొందరు బంగారు వన్నె కలవారు. కొందరు సుదీర్ఘ వాలములు కలిగినవారు. కొందరు రాక్షసుల వంటి వారు. వీరందర యుద్ధకాంక్షులై అటూ,నిటూ పరుడిడుచూ వచ్చుచున్నారు.

రామప్రభూ! నీ యానతి పాలించువారు. రామా ఇతడు భల్లూక నాయకుడు. పేరు జాంబవంతుడు. నా మంత్రులలో ఇతడు శ్రేష్ఠుడు, బుద్ధిమంతుడు. కోటి భల్లూకములకు అధిపతి. రాజా! ఇతడు హనుమంతుడు గొప్ప బలపరాక్రమములు కలవాడు. వాయు పుత్రుడు. నామంత్రులలో అతి తేజశాలి. బుద్ధిమంతులందు శ్రేష్ఠుడు. నల,నీల,గవయ,గవాక్ష, గంధ, మాధవ,శరభ, ద్వివిధ,మైంద, గజ,పనస,వలీముఖ, దదిముఖ, సుషేన తారులు,హనుమ తండ్రి బలీయుడగు కేసరి,వీరందరూ ఒక్కొక్క కోటి వానర దళమునకు అధిపతులు. వీరెల్లరూ మీ యాజ్ఞను పాటించగలరు. అందర దేవాంశులే. ఇతడు వాలి పుత్రుడు అంగదుడు, పరాక్రమమునకు వాలికి సమానము. మహావీరుడు. ప్రాణములు పణముగా పెట్టువారున్నారు.పర్వత శిఖరములతో పోరాడగల ధీరులు.శత్రుఘాతకులు. రఘురామా ఆజ్ఞాపించుము. అందరూ నీవశవర్తులే. యాజ్ఞా బద్దులే అని శుగ్రీవుడు సేనా వివరములు చెప్పెను.

రాముడు సుగ్రీవుని కౌగలించుకొని హర్షపులికిత నేత్రుడై సుగ్రీవా! కార్యభారము నీ వెరింగిన వాడవే. నీకెటుల తోచిన అటులనే జానకీ అన్వేషణా మార్గమునకు వీరిని ఉప యోగించుము అనిన రాముని ప్రియబాషణమునకు సుగ్రీవుడు ప్రీతి మానసుడై అన్ని దిశలకు బలీయమగు వానరులను పంపి,దక్షిణ దిశకు మాత్రము మహాబలవంతుడగు అంగధ, జాంబవంత, ఆంజనేయ,నల,సుశేణ,శరభ,మైంధ,వివిధులను పంపిస్తూ మీచేత జానకిమాత అవిరామ ప్రయత్నమున అన్వేషిం పబడుగాక! ఆచూకిని గ్రహించి ఒక్క మాపములోనే తిరిగి రాగలె నని మా ఆజ్ఞ.సీతను చూడక,జాడ తెలియక నెల దాటిన వారు మరుసటి దినమున వచ్చిననూ నా నుండి మరణ దండననే పొందగలరు.ఇట్లు వారందరినీ పంపుతూ రామునికి నమస్క రించి, ప్రక్కనే ఆశీనుడై ఉండెను.సీతాన్వేషణకు మారుతిని గని –

**మిగతా వచ్చేనెలలో . . .**

# మృత్యుదేవత(భారతం)

ఆధారిత గ్రంథం -పూర్వగాథాలహరి శ్రీవేమూరి శ్రీనివాసరావు,తణుకు వారికి కృతజ్ఞతలతో. ..శ్రీయం,చంద్రశేఖరరావు,బెంగళూరు

**సృ**ష్టికర్త అయిన బ్రహ్మదేవుని వలన సకల జీవుల సృష్టి జంపసాగెను. అప్పటికీ సృష్టి జరుగుతూ ఉండినది కానీ,లయం లేదు. దానితో భూభారము హెచ్చసాగెను. దానిని భరించలేని భూదేవి బ్రహ్మకడకు వెళ్ళి దానిని తగ్గించమని మొరపెట్టుకున్నది. అదే ఎలా సాధ్యమవుతుందని బ్రహ్మదేవుడు తీవ్ర ఆలోచనలో పడ్డాడు.కానీ తగిన ఉపాయం తోచలేదు. అలా అలా ఆలోచిస్తూనే ఉన్నాడు. ఇంతలో అతని శరీరం నుండి ఎర్రని వర్ణము కలిగిన స్త్రీ ఒకతె పుట్టుకొచ్చెను. ఆమె బ్రహ్మదేవునికి ఎదురుగా నిలబడి నమస్కరించి,స్వామి నన్నెందులకు సృష్టిచేసినారు అని అడిగెను. దానితో అతనికి ఆలోచన కుదిరి-

ఓ అమ్మాయీ! భూభారం పెరిగిపోతున్నది,భూదేవి తల్లడిల్లుతున్నది.కనుక ఆ భారమును తగ్గించుటకు నీవు జీవులను సంహరింపుము. అదే నీ కర్తవ్యము. ఇక నుండి నీ పేరు **మృత్యువుగా** పిలవబడగలదని పలికెను. అందులకామె దు:ఖిస్తూ,ఇందులకా నన్ను సృష్టించినది,ఆ లయ కార్యము నేను చేయలేనని తన అనంగీకారమును తెలిపినది.

దానితో బ్రహ్మదేవుడు ఆమెను బుజ్జగించుచూ,నీవు జీవులను సంహరించు. అధర్మము కానీ,పాపము కానీ నీకు అంటకుండా ఉండునట్లు వరమిత్తును. నీవు రాల్చిన అశృకణములే వ్యాధులుగా మారి జీవవులను బాధించును.వారి చావుకు దారితీయును. నీపైకి నింద రాదు.కనుక కాదనవద్దని **నీవు మృత్యువుగా గాక,మృత్యుదేవతగా పిలవబడుదువని సమ్మతింపచేసెను.**

అపుడు మృత్యుదేవత వ్యాధులే కాక,అరిష్వర్గములను జీవులలో ప్రవేశపెట్టండి. అది కూడా వారి చావుకు కారణమయ్యేటట్లు చేసిన యెడల తనపై ఎటువంటి నింద ఉండదని సూచించెను.భూభారం తగ్గించి,భూదేవికి మది నెమ్మది కలిగించ తలంచిన బ్రహ్మదేవుడు దాన్ని వెంటనే అంగీకరించి జీవులలో అరిషడ్వర్గాలు అయిన కామ,క్రోధ,లోభ,మోహ,మధ,మాత్సర్యాలను ప్రవేశపెట్టెను,దానితో మృత్యుదేవత సంతృప్తి చెంది తన కర్తవ్యమును నిర్వర్తించుటకు సంసిద్ధమాయెను. ఆనాటి నుండి జీవులకు రకారకాల రోగాలతో,కారణాలతో చావు కలిగి భూభారము తగ్గసాగెను.భూదేవి సంతసించెను. **అందుకే నింద లేనిదే బొందె పోదు అన్న మాట వచ్చినది.**

---

## సంతోషకరమైన జీవితానికి మార్కెడేయ మహర్షి చెప్పిన మూడు మార్గాలు ఇవి:-

**మ**నం ఎలా ఉండాలో మనకి తెలుసు అనే అనుకుంటాం. చాలాసార్లు కానీ,నిజంగా కష్టం వచ్చినపుడు ఎటూ తేల్చుకోలేకపోతాం.ఒక్కోసారి ఆ సమస్యలకి పరిష్కారం మన చుట్టూనే ఉంటుంది. మన పురాణాల రూపంలో పురాణాలను పుక్కింటి పురాణాలని నిన్నమొన్నటి వరకూ పక్కన పడేశాం. కానీ ఇప్పుడు వాటి ప్రాశస్త్యాన్ని కొద్ది కొద్దిగా తెలుసుకుంటున్నాం. మనకి మునులు,రుషులు చూపించిన మార్గాలు అనేకం కలవు. అలాంటి మార్గల్లో ఒకటి మహా మ్రత్యుంజయ మంత్రాన్ని మనకి అందించిన మహర్షి ***మార్కెండేయ మహర్షి చూపించిన జీవిత మార్గం ఇది. -***

**1.సరైన స్నేహం:-** అవును. నీ స్నేహితులే నీ వ్యక్తిత్వం. నువ్వు నీ స్నేహితులతో గడిపే సమయమే నీ భవిష్యత్తుకు ఒంగారు బాట వేస్తుంది. ఉత్సాహం,పాజిటివివ్ దృక్పథం ఉన్న స్నేహితులు ఎలా అయితే నీలో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపుతారో..నెగటివ్ ఆలోచనలు,నిర్లిప్తత,నిరుత్సాహంతో ఉండే వ్యక్తులు నిన్ను కూడా తెలియని దు:ఖంతో కూరుకుపోయేలా చేయగలరు.

**2.పుణ్యక్షేత్ర దర్శనం:-** ఇదేమీ అబద్దం,నవ్వులాటా కాదు..నిజం..మతం ఏదయినా గానీ మనలో పాజిటివ్ థింకింగ్‌ను పెంపొందిస్తుంది. పుణ్యక్షేత్ర దర్శనం. అక్కడి పుణ్య నదులలో స్నానం,కనపించే భక్తి, వినిపించే ప్రార్ధనలు మనలో కొత్త శక్తిని కలిగిస్తాయి.

**3.సాత్వికత:-** అవేశాన్ని తగ్గించుకొని ఆలోచనని పెంపొందించుకునే మార్గమే సాత్వికత. నియమబద్ధతని ఇస్తుంది. ఆ నిబద్దత లక్ష్యం దిశగా ఉండే నీ మార్గాన్ని సుగమం చేస్తుంది. నియమమైన ఆహారం శరీరానికి ఆరోగ్యాన్నిస్తే. ధ్యానం,దానం మనసుకి ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఇస్తుంది. ఒక్కసారి మనం కూడా ప్రయత్నిద్దామా మరి!

# మీరాశి ప్రకారం మీరు ఏ రంగాన్ని ఎంచుకుంటే సక్సెస్ అవుతారో తెలుసా...?

ఒక్కోక్క రాశి వారు ఒక్కో రంగంలో సూపర్ సక్సెస్ అవుతారు.మేషం నుండి మీనం వరకు ఏ రాశి వారు ఏ వృత్తిలో అడుగుపెడితే సక్సెస్ సాధించగలరో ఓ సారి చూద్దాం. అలాగే ఆయా రాశి వారి మనస్తత్వం ఎలా ఉంటుంద కూడా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

**మేషరాశి:-**వీరికి తెలివి తేటలు,పట్టుదల అధికం.

**వీళ్లు ఛాలెంజ్‌గా ఉన్న జాబ్స్ అయితే సంతృప్తి చెందుతారు. కాబట్టి మిలట్రీ,రాజకీయరంగంగలో రాణిస్తారు.**

**వృషభరాశి:-** కష్టపడి పనిచేసే వ్యక్తిత్వం వీరిది. చాలా లగ్జరీగా,అందంగా ఉంటారు.

**డిజైనర్స్ లేదా చెఫ్‌గా అయితే సక్సెస్ అవుతారు.**

**మిధునరాశి:-**చాలా ఫ్రెండ్లీ నేచర్ కలిగి ఉంటారు. అలాగే తెలివైనవారై ఉంటారు.

**టెక్నికల్ వింగ్,మార్కెటింగ్,సేల్స్ జాబ్సులో సక్సెస్ అవుతారుజ**

**కర్కాటక రాశి:-** చాలా ఎమోషనల్‌గా ఉంటారు.చాలా ప్రొటెక్టివ్‌గా ఉంటారు. క్రియేటివిటీ ఎక్కువ.

**టీచర్స్,సైకాలజిస్ట్,సోషల్ వర్కర్స్ జాబ్స్ సక్సెస్ అవుతారు.**

**సింహరాశి:-** వీళ్లకు భయమంటే తెలియదు.ప్లాన్డ్‌గా ఉంటారు.

**వీళ్లు సి.ఈ.ఓ.,మేనేజర్స్,గవర్నమెంట్ అడ్మినిస్ట్రేటర్స్,రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌గా బాగా సక్సెస్ అవుతారు.**

**కన్యారాశి:-** చాలా లాజికల్‌గా ఉంటారు.ఏ విషయానైనా క్షుణ్ణంగా తెలుసుకోవాలనుకుంటారు.

**రీసెర్చ్,స్టాటిస్టికల్,అనాలసిస్ జాబ్స్‌లో సక్సెస్ అవుతారు.**

**తులారాశి:-**తెలివైన వాళ్ళు,వీళ్లకు ఎదుటివాళ్ల ఆలోచనలు తెలుసుకునే సత్తా ఉంటుంది. అలాగే ఎదుటివాళ్లు చెప్పే విషయాలు ఓపిగ్గా వింటారు. వీళ్లకున్న కమ్యూనికేషన్ స్కిల్స్ ఎదుటివాళ్లను ఆకట్టుకుంటారు.

**ఆటగాళ్లుగా సక్సెస్ అవుతారు.**

**వృశ్చికరాశి:-**చాలా లోతుగా ఆలోచించే తత్వం ఉంటుంది.చాలా నిజాయితీగా ఉంటారు. స్వంతంగాఉండాలను కుంటారు.చాలా స్మార్ట్‌గా కూడా ఉంటారు.

**వీళ్ళు డిటెక్టివ్,సర్జెన్,సైంటిస్ట్ వంటి ప్రోఫిషినల్ జాబ్స్ ఎంచుకుంటే అందులో విజయం సాధిస్తారు.**

**ధనస్సురాశి:-** చాలా సైలెంట్‌గా ఉంటారు. ట్రావెలింగ్‌ను ఇష్టపడతారు. ఆధ్యాత్మికత ఎక్కువ.

**ఇతరులను ప్రేరేపించడానికి,కోచింగులు ఇవ్వడానికి,మంత్రులుగా,ఫిలాసఫర్లగా రాణిస్తారు.**

**మకర రాశి:-**ఛాలెంజ్‌లను ఇష్టపడతారు. జీవితాన్ని విభిన్నంగా మార్చుకోవడానికి ఇష్టపడతారు.;చాలా మెచ్యూర్‌గా ఉంటారు.

**ఐ.టీ,మెడిసిన్,బ్యాంకింగ్ వంటివి చూసుకోవడం మంచిది.**

**కుంభరాశి:-**చాలా లోతుగా ఆలోచించే తత్వం కలిగి ఉంటారు. క్యూరియాసిటి ఎక్కువ.

**సైటిస్ట్‌లు,ఏరోనాటిక్స్,అస్ట్రానమి,ఆర్గానిక్ ఫార్మింగ్ వంటి ప్రొఫెన్స్‌లో మంచి ఫలితాలు పొందుతారు.**

**మీనరాశి:-** సహాయపడే గుణం ఉంటుంది.చాలా సృజనాత్మకంగా,పాషినేట్‌గా ఉంటారు.

**ఆర్టిస్ట్‌లుగా మంచి లైఫ్ ఉంటుంది.**

## కడప నగరంలో బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభం



కడప: కడపజిల్లాలో ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ పంష్ద,బ్రాహ్మణ సహకార క్రెడిట్ సొసైటీకోసం ఫిబ్రవరి 6వతేదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఇన్‌టాక్ గౌరవాధ్యక్షులు సిద్దవటం సీతారామయ్య,రిటైర్డ్ తహశీల్దార్ రమాచార్యుల చేతుల మీదుగా కార్యాలఅయం ప్రారంభించారు.పాత కలెక్టర్ కార్యాలయంలోని ఫోరం భవనం నందు క్రింది భాగంలో కార్యాలయం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పరేషన్ కో ఆర్డినేటర్ జనార్ధన్,ఏ.పి.బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు డా॥ గోపీనాథ్,బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు రమణయ్య,బాలాజీ,బాలకృష్ణ,నాగభూషణరావు,కార్పొరేటర్ సురేష్, ప్రొద్దుటరు బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కుంభగిరిరావు,రైల్వేకోడూరు సంఘ అధ్యక్షులు జి.సుదర్శన శర్మ,బ్రాహ్మణ మహిళా సంఘ నేతలు ఉషా, లలితమ్మ,సరోజు,గౌరి మరియు జిల్లాలోని బ్రాహ్మణ సంఘ నేతలు పాల్గొన్నారు.

**భౌతిక శరీరాభివృద్ధికి ఆహారం ఎంతో అవసరం.మనిషి సాంఘీకంగా ఎదగడానికి విద్య అంతే అవసరం.**



## ఎఱ్ఱన ఘన కీర్తి దశదిశలుగా చాటాలి!

ఒంగోలు: ప్రకాశంజిల్లా గుడ్లూరు గ్రామానికి చెందిన ఎఱ్ఱన మహాకవి సాహిత్యాన్ని దశదిశలుగా చాటాలని కుర్తాళం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీసిద్దేశ్వరానంద భారతీస్వామి వారు పిలుపునిచ్చారు. ఎఱ్ఱన సాహిత్య పరిషత్ సాహిత్యసంస్థను కుర్తాళం పీఠాధిపతి ఆవిష్కరించి, ఈ సందర్భంగా స్వామివారు అనుగ్రహభాషణ చేశారు. ఎఱ్ఱనామాత్యుని సాహిత్యవైభవంను గుంటూరు సంస్కృతకళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి డా॥కోగంటి వేంకట శ్రీరంగనాయకి వివరించారు. సభాసంచాలకులుగా వ్యవహరించిన డా॥పడవల నాగమల్లేశ్వరరావు ఎఱ్ఱన సాహిత్యాన్ని గురించి కొన్ని పద్యాలను మచ్చుకి ఆలపించి,విశ్లేషించారు. సభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన యజ్ఞోపవీతం సంపాదకులు ఓరుగంటి అశ్వర్ధమల్లికార్జున్ ఎఱ్ఱన సాహిత్యపరిషత్ దినదిన ప్రవర్ధమానం కావాలని,అందుకు తమవంతు సహకరిస్తామని ఆయన అన్నారు. సంస్థ కన్వీనర్ మైనంపాటి సాయికుమార్ ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించారు. సామితీవేత్తలు,మూర్తి,శాస్త్రి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమానికి చీమలమర్రి వెంకట సుబ్బారావు,శనగవరపు శివకుమార్,అగస్త్యరాజు శివసుబ్రహ్మణ్యం తదితరులు సహకారం

## శ్రమకు నైపుణ్యం తోడైతేనే విజయం



తిరుపతి : నిరంతర శ్రమకు నైపుణ్యం తోడూతేనే విజయం వరిస్తుందని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు,ఏ.పి.బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చెంగవల్లి పేర్కొన్నారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్,పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి యూత్ హాస్టల్‌లో జనవరి 22వతేదీన ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మేథో వికాసానికి కులం,పేదరికం అవరోధం కాదన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ హనుమంతరావు,ఉపాధ్యక్షురాలు డా॥ స్వరాజ్యలక్ష్మి,టి.ఆర్.యస్.ఐ తిరుపతి శాఖ ఛైర్‌పర్సన్ ఆచార్య సుందరి,కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.


## ఆందోళన వద్దు..మీ ఇంటికే పంపిస్తాం!



దివ్యాంగులైన తమ కుమార్తెల పాస్‌పోర్టు వీశాల కోసం వృద్ధదంపతులు పడుతున్న బాధ,వారి ఆవేదన కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ హృదయాన్ని కదిలించింది. నేరుగా మీ ఇంటికే పాస్‌పోర్టు వస్తుందని, ఆందోళన చెందవద్దని,అధికారులనుంచి సమాచారం అందడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. నెల్లూరు టెక్కేమిట్టలో నివాసం ఉంటున్న విశ్రాంత తహశిల్దార్ రాళ్ళరామసుబ్బారావు,సంగీత విద్వాంసురాలు రాళ్ళపల్లి సుబ్బలక్ష్మి దంపతులకు ఇద్దరు అమ్మాయిలు,ఇద్దరు అబ్బాయిలు. వారి కుమారులు ఫణీంద్ర కెనడాలో,ఉపేంద్ర అమెరికాలో స్ధిరపడ్డారు. ఏ.పి.డి.ఓగా పనిచేస్తున్న తన పెద్దకుమార్తె గాయత్రీదేవి 72శాతం ,చిన్న కుమార్తె శార్వాణి 90శాతం వైకల్యంతో బాధపడుతున్నారు. వయోభారం నేపథ్యంలో తమ ఇద్దరు కుమార్తెలను,కుమారుల వద్దకు పంపాలని తిరుపతికి వెళ్ళి పాస్‌పోర్టు తెచ్చుకోలేని దీనస్ధితిని చెంజ్‌డాట్ ఆర్గ్ వెబ్‌సైట్‌లో వివరించారు. దీనిని చసిన నెటిజన్లు సుమారు 45వేలమంది వారికి ప్రభుశీఏత్వం సహాయం చేయాలని అభ్యర్ధిస్తూ వ్యాఖ్యలు పెట్టారు. ఇది వెబ్‌సైట్‌లో ఒక ప్రభంజనంగా మారి కేంద్ర విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్ వరకు వెళ్ళింది. స్పంధించిన ఆమె సహాయం చేస్తానని,పాస్‌పోర్టు నేరుగాఆ ఇంటికి పంపిస్తానని,ట్విట్టర్‌లో సందేశం పెట్టారు. ఆమేరకు జనవరి 24వతేది ఆమేరకు ఢిల్లీ,హైదరాబాద్,తిరుపతి పాస్‌పోర్టు కార్యాలయాలనుంచి వరుసగా అధికారులు రామసుబ్బారావుకు ఫోన్‌చేసి ఈ సమాచారం చెప్పారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ డి.యస్.పి.కోటారెడ్డి,యస్.ఐ.శ్రీనివాసులరెడ్డి వచ్చి పాస్‌పోర్టుకోసం దరఖాస్తు ఆన్‌లైన్‌లో నమోదు చేసి పంపారు. 25వతేది ఇంటికి పాస్‌పోర్టు వస్తుందని వారు చెప్పారని రామసుబ్బారావు దంపతులు చెప్పారు.ఇది **శ్రీరామసుబ్బారావు ఒకడుగా సాధించిన విజయం పది మందికి తెలిసి ఇలాంటి వారందరూ ఈ సదుపాయం పొందేందుకు అవకాశం వినయోగించుకోవాలని ఈ వార్తను ప్రచురిస్తున్నాం. శ్రీరామసుబ్బారావు బ్రాహ్మణుడై తనకుగల అధికార్లతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపినందున జటిలమైన సమస్య అవలీలగా పరిష్కరింపబడింది. ఇది అందరూ గుర్తించాలి.వయోవృద్ధుడై ప్రభుత్వాన్ని,వ్యవస్థను తిట్టుకుంట ఇంట్లో కూర్చోకుండా,ఆయన చేసిన చిన్నపాటి కృషి ఫలించి,ఇతరులకు కూడా దోహదపడేలాచేసింది.**

**యుద్ధమంటే దౌత్యాన్ని ఇంకోరంగంలో కొనసాగించడమే.**

## ధర్మోరక్షతి రక్షితః,రామోవిగ్రహవాన్ ధర్మః మనమందరం పాటించాలి.-కంచి స్వామి శ్రీవిజయేంద్ర ఉద్బోధ.



వెంకటగిరి: కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి అనుగ్రహభాషణం చేస్తూ "ధర్మోరక్షతి రక్షితః" నానుడిని అనుసరించి సనాతన ధర్మాల విశిష్టత,పాటించాల్సిన ఆవశ్యకత ఆచరించుటకు "రామో విగ్రహవాన్ ధర్మః" అని ధర్మానికి ప్రతిరూపమైన మార్గదర్శిగా తీసుకోవాలని సందేశం ఇచ్చారు.జనవరి 22వతేదీన సాయంత్రం స్వామివారు వెంకటగిరిక విచ్చేసి పురజనులకు వారి దివ్యసందేశం ఇచ్చారు.తొలుత స్వామివారి రాకను పురస్కరించి 40మంది భక్తులు కాషామధ్య దారిలో దాదాపు 2కిలోమీటర్ల దరంనుండి మోటర్‌బైక్ ర్యాలీతో స్వాగతమిచ్చారు. మధ్యేమార్గంలో ప్రశాంతినగర్ కాలనీ వద్ద ర్యాలీని (ఆర్.టి.సి బస్‌స్టాండ్ సమీపంలో) స్వామివారు ఆరతులతో స్వాగతమిచ్చి వారి ఆశీస్సులు పొందారు.కాశీపేట సెంటర్ నుండి మేళతాళాలతో అశేష జనంతో స్వామివారిని శంకరమఠం వరకు స్వాగతించారు.మధ్యేమార్గంలో శంకరమఠం అధ్యక్షులు భాస్కర సూర్యనారాయణ ఇంటివద్ద మహిళలచే జ్యోతులతో వేదోక్తపూర్ణ కుంభస్వాగతంతో ఇంటిలోనికి విచ్చేసి,మూడు దశాబ్దాల పైబడి సారవంశపారంపర్యంగా అర్చిస్తున్న దేవతార్చన ఆరతి బిల్వపత్రాలతో అర్చించి,గృహవాసులను,వారి బంధుమిత్రలందరికీ ఆశీస్సులు అందించారు. తదుపరి హరిహరక్షేత్రం ద్వారా శంకరమఠం చేరారు. అక్కడ శంకర మూలవిరాట్‌కు హారతులిచ్చి,వేదికపై ఆశీస్సులైన వెంటనే మైలవరం మురళీకృష్ణ స్వాగత పత్రం పఠించి,స్వామివారికి ఆరాధించారు. తదుపరి భాస్కర సూర్యనారాయణ"భక్తిమాలిక"అను సంచలిత రచనను స్వామివారిచే ఆవిష్కరింపచేశారు.తదుపరి శ్రీకన్యకాపరమేశ్వర దేవాలయానికి వెళ్ళి అమ్మవారిని దర్శించి,అర్చించి భక్తులందరిని ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.అనంతరం స్వామివారు గ్రామ దేవత పోలేరమ్మను దర్శించి రామలింగేశ్వరం ఆలయం మీదుగా కాళహస్తికి వెళ్లారు.

## ఎఱ్ఱన గురించి తెలుసుకుందాం . . .

కవిత్రయములతో ఒకరైన ఎఱ్ఱన మన బ్రాహ్మణుడే. అంతేకాదు ప్రకాశంజిల్లా గుడ్లూరు ఆయన స్వస్థలం. తిక్కన వదిలేసిన అరణ్యపర్వంను ఎఱ్ఱన పూర్తిచేయడంతో "మహాభారతానికి" సంపూర్ణత చేకూరింది.వీరి తల్లి పోతమాంబిక,తండ్రి పేరు సూరన.పాకలనాటి కి చెందిన రాజధాని అయిన అద్దంకి రాజు ప్రోలయ వేమారెడ్డి ఆస్థానంలో వీరు కవిగా ఉన్నారు.

ఎఱ్ఱన ప్రబంధ పరమేశ్వరునిగా ఖ్యాతి గడించాడు. ఇలాంటి ప్రఖ్యాత కవి తన ఇంటిపేరు,తన వంశస్థుల గురించి ఎక్కడ పేర్కొనబడలేదు.ఎఱ్ఱనకు "ప్రెగడ/ప్రెగ్గడ"అని కొందరు పేర్కొంటున్నారు.ఈపేరుతో బ్రాహ్మణుల్లో ఎవరూలేదు. కొందరు ఎర్రనను ఎర్రాప్రెగడగా పేర్కొబడండం అభ్యంతరకరమైన విషయం.

ఈ క్రిద పేర్కొబడిన మియాలపై కవులు,పరిశోధకులు తగు అధ్యయనం చేయవలసివుంది.

1.ఎఱ్ఱనకు సంతానం వున్నారా? ఉంటే ఎక్కడ ఉన్నారు? కనీసం ఆవంశస్థులు ఉన్నారా?

2.ఎఱ్ఱన చెదలవాడకు చెందినవారని కొందరివాదన.ఇందులో నిజం నిగ్గుతేల్చాసి ఉంది.

3.ఎఱ్ఱన రెండు శతాబ్దముల తరువాతివాడైన మల్లన తనను ఎఱ్ఱన మనుమడిగా పేర్కొనుట,సింగన తనను ఎఱ్ఱన వంశస్థునిగా పేర్కొనడం నిరాధరమైనదని రెండూ పరస్పరమైన వాదనలని తెలియుచున్నది.

4.మొట్టమొదటిసారిగా కవుల చరిత్రను కందుకరి వీరేశలింగం వారు వ్రాయడం జరిగింది.అందులో ఎఱ్ఱనకు ప్రెగడ అనేశబ్దాన్ని జోడించి వాడారు.ఇది ఏమాత్రం ఆధారమైనది కాదు.

5.ప్రకాశంజిల్లాలోని గుడ్లూరులో 1916లో మహాకవి ఎఱ్ఱన పేర ఒక గ్రంధాలయం స్థాపించబడినట్లు,గుడ్లూరులోని నీలకంఠేశ్వరాల ప్రాంగణములోప్రతిష్ఠింపబడిన ఎఱ్ఱన విగ్రహం ఇప్పటికీ చారిత్రక ఆధారంగా నిలిచింది.ఇందులో యదార్ధాలను పరిశోధకులు అధ్యయనం చేయవలసి ఉంది.

### ఐ. ఆర్. యస్. అధికారి రాజశేఖర్‌కు రాష్ట్రపతి అవార్డు.

ప్రకాశం జిల్లా పొదిలికి చెందిన పి.వి.కె.రాజశేఖర్ రాష్ట్రపతి అందుకున్నారు.ఈయన 1995లో ఐఆర్ఎస్‌కు ఎంపికై ప్రస్తుతం చెన్నైలోని సెంట్రల్ ఎక్సైజ్ ఇంటలిజెన్స్ విభాగంలో సంరుక్త సంచాలకులుగా పనిచేస్తున్నారు.ఫిబ్రవరి 3వతేదీన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ నుంచి న్యూఢిల్లీలో రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు.రాజశేఖర్48కేసుల్లో రూ. 34కోట్ల 12లక్షల ఆదాయం ప్రభుత్వానికి వచ్చేలా చేశారు. శాఖాపరంగా 130కోర్సులకు డైరెక్టర్‌గా వ్యవహరించి 5440మంది అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఆయన తండ్రి పి.వి.పి.కృష్ణారావు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా చేసి,పదవీవిరమణ చేశారు. పొదిలికి చెందిన రాజశేఖర్‌కు రాష్ట్రపతి అవార్డు లభించడం పట్ల జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ కార్యవర్గ సభ్యులు పి. హెచ్.వి.ప్రసాద్ హర్షం వ్యక్తపరిచారు.


**మనం కోరుకున్న పనిని చేయలేకపోతే కనీసం చేయగలిగిన పని చేయాలి.**

# ప్రకాశంజిల్లా త్రిపురాంతక మహాక్షేత్రంలో "మహాశివరాత్రి" సందర్భంగా అన్నదానానికి విరాళాలు అందజేసిన భక్తులైన మా "యజ్ఞోపవీతం" పాఠకులు

| | |
|---|---|
| శ్రీటి.సుబ్బశర్మ,చిత్తూరు | రు.2000/- |
| శ్రీయస్.ఆర్.కె.గణేష్‌బాబు,తిరుపతి | రు.0547/- |
| శ్రీమతిచంద్రపాటి శారదాదేవి,ఒంగోలు | రు.0305/- |
| శ్రీచల్లా దుర్గా సూర్యనారాయణ,కొమ్ముచిక్కల | రు.1100/- |
| శ్రీపి.వి.నరసింహారావు,పెట్లూరు | రు.1200/- |
| శ్రీకోటవెంకట సూర్యప్రభాకర్,ఏలూరు | రు.0050/- |
| శ్రీయం.కాశీపతిరావు,గోరంట్ల | రు.0216/- |
| శ్రీకె.వి.రామదేవుడు,హైదరాబాద్ | రు.1100/- |
| శ్రీటి.యస్.కామేశ్వరరావు,రాయచూర్ | రు.0400/- |
| శ్రీవాశిరాజు సత్యనారాయణ,చెన్నైయ్ | రు.1000/- |
| శ్రీనేమాని లక్ష్మీనరసింహారావు,కాకినాడ | రు.3800/- |
| శ్రీస్వర్ణప్రయాగరావు,వేటపాలెం | రు.1260/- |
| శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ,బెంగళూరు | రు.1160/- |
| శ్రీఇంగువ వెంకటేశ్వరశర్మ,హైదరాబాద్ | రు.2,754/- |
| శ్రీరవికోటి వెంకట రాజేశ్వరశర్మ,టెకఖమల్ | రు.1084/- |
| శ్రీకస్తూరి ఆనందరావు,హైదరాబాద్ | రు.1116/- |
| శ్రీమహంకాళి వెంకట సూర్యనారాయణ,మాచెర్ల | రు.1116/- |
| శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట | రు.1000/- |
| శ్రీవి.కృష్ణమూర్తి,ఆలూరు | రు 0550/- |
| శ్రీరామలింగ మూర్తి,హైదరాబాద్ | రు.1032/- |
| శ్రీజి.మురళీధరరావు,బెంగళూరు | రు.2000/- |


మహాశివరాత్రి విరాళాలు రూ.500/-కు పైగా పంపించిన దాతలకు శ్రీత్రిపురాంతకేశ్వరుని,శ్రీమత్ బాల త్రిపురసిందరీదేవి మల్టీకలర్ ఫోటోను,వబూది,కుంకుమ,ప్రసాదం డి.టి.డి.సి. కొరియర్ / రిజిష్టర్ ద్వారా పంపగలం.

మరో గమనిక:- శివరాత్రి చందాలు పంపేవారు మీకు ఖాతా ఉన్న బ్యాంకులో "అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం" యస్.బి.ఐ.ఖాతా నెం.32192389779,ఐ.యస్.యఫ్ నెం 0012918 కు మీరే నేరుగా జమ చేయవచ్చు.జమ చేసినపుడు మీకు ఓచర్ (రశీదు) ఇస్తారు.ఆ రశీదు+ మీకు మేము పంపిన రశీదు పుస్తకం వెనుక మీ వివరాలు పూర్తిచేసి,మా చిరునామాకు ఓ.ఏ.మల్లిక్ అధ్యక్షులు: అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాకు మామూలు రూ.5/-కవర్‌లో పెట్టి పంపగలరు.కొందరు రిజిష్టర్‌పోస్టు/స్పీడ్ పోస్టు/కొరియర్‌లో పంపుతున్నారు. అసవసర ఖర్చు పెట్టకుండా ఆర్డనరీ పోస్టులో పంపగలరు. బ్యాంకులో తమరు జమ చేయలేనివారు తమరు చెక్కు (ఏ బ్యాంకుదైనా) "అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం" పేరు వ్రాసి,చెక్కును క్రాస్‌చేసి,మేము పంపిన రశీదుపుస్తకాన్ని జతపర్చి పంపవచ్చును.దయవుంచి అనవసరపు ఖర్చు చేయకండి. మనం చేసేది ఇతోధిక సేవ ఎవరూ ఇబ్బంది పడకూడదని మా అభిప్రాయం-**సంపాదకులు.**



మన భవిష్యత్తు రేపు చేయబోయే దానిపై కాదు. నేడు చేసే దానిపైనే నిర్మించబడుతుంది. ఎందుకంటే భవిష్యత్తు మొదలయ్యేది..రేపటి నుండి కాదు,నేటి నుండే..కాదు.. కాదు.. ఈక్షణం నుండే!

## నిన్న...నేడు...రేపు...




## వికాస మంత్రాలు

నిన్న..నేడు..రేపు...
గతంలో పొందిన కష్టాల్ని పక్కన పెట్టాలి.
వర్తమానం ఇచ్చే వరాల్ని అనుభవించాలి.
భవిష్యత్తు ప్రసాదించే కానుకలకై వేచి ఉండాలి!
గతాన్ని పశ్చాత్తాపం లేకుండా స్వీకరించాలి.
వర్తమానంలో విశ్వాసంతో వ్యవహరించాలి.
భవిష్యత్తుని నిర్భయంగా ఎదుర్కోవాలి!
ఎంత విచారించినా గతాన్ని మార్చలేం.
ఎంత చింతించినా భవిష్యత్తుని ఆపలేం.
ఇక చేయాల్సిందల్లా వర్తమానంలో జీవించడమే!

బుద్ధ భగవానుడు చెప్పినట్లు,మనశ్శరీరాల ఆరోగ్యానికి రహస్యం,గతాన్ని తలచి వ్యథ చెందడం కాదు. భవిష్యత్తుని చిత్రీకరించుకుని బాధ పడడం కాదు,వర్తమానంలో వివేకంతోనూ,శ్రద్ధతోనూ జీవించడమే!




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు–వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## విశ్వామిత్రుడు

శ్రీరామునికి బలపరాక్రమములు లోకానికి వెల్లడి చేసినవాడు,రాక్షస సంహారానికి శ్రీకారంచుట్టిన వాడు, బల,అతి బల అనే అమొఘశక్తి సంపదలు,రఘుకుమారులను అందించు వాడు,జగత్కల్యాణానికి ముందుకు నడిపించినవాడు,సృష్టికి ప్రతిసృష్టి చేసినవాడు,తపోసంపన్నుడు,ధనుర్విదపారంగతుడు, ఆచార్యుడు,యజ్ఞయాగాది క్రతువులు నిరంతరం చేసిన వాడు. గాధేయుడి సంతానము విశ్వామిత్రుడు.అతని పేరులోనే ప్రత్యేకత గలదు. విశ్వప్రపంచము,మిత్రుడు మేలు చేసినవాడు.లోక కల్యాణార్ధము తన మేధస్సును,తపస్సును పట్టుదలకు ఖర్చు చేసిన వాడు. రామాయణము బాలకాండలో దశరధుని వద్దకు వచ్చి తనయాగ రక్షణకై, రామలక్ష్మణులను పంపమని కోరెను. మొదట నిరాకరించినా తదుపరి వశిష్టుని ఆదేశంపై వారిని వెంట పంపెను. కౌశికుడియాగ పరిరక్షణకై వెళ్ళినపుడు పలు భోగోళిక, పురాణ సంబంధ కథలను తెల్సుకొనెను. రామలక్ష్మణులు మహర్షితో మూడు రోజులు గడిపెను. వారికి ఆకలిదప్పులు రాకుండా బల,అతిబల యమ మంత్రములనుపదేశించెను. సరయూనది తీరములలో విశ్రమించి మరునాటి ఉదయమున కాముని ఆశ్రమము దర్శించిరి. పలువురు మునులు కథలు వినుచు గంగానది దక్షిణ భాగము చేరెను.అచట వారు గంగావతరణము కథ వినిరి. అహల్య ఆశ్రమము చేరి,ఆమెకు శాపనివృత్తి చేసెను. ఆ తరువాత కౌశిక యాగమును నిర్వహించే భాగంగా తాటక, మారీచ, సుబాహోలను అంతంచేసిరి. దీనికి ముందుగా వారికి ధనుఆయుధాలు,తేజోమమయ అస్త్రములు నేర్పించెను. సిద్ధాశ్రమము చేరిరి. అచట మునుల ఆశీస్సులను తీసుకొనిరి. అచట నుండగనే జనకమహోరాజు విశ్వామిత్ర మహర్షికి మిథిలా నగరంలో జరుగు స్వయంవరమునకు ఆహ్వానించెను. ఈ ఆహ్వానానికి రామలక్ష్మణులను శివధనస్సును దర్శించి దాన్ని ఎత్తమని ఆదేశించెను.తొలిసారిగా రామలక్ష్మణులు తమ కోదండాలను రాక్షస సంహారం కొరకు ప్రయోగించుటనే కార్యమునకు విశ్వామిత్రుడే కారకుడు.

జనకుని ఇంట త్రిపురాసుర సంహోరము నాడు పరమ శివుడు వినియోగించిన మహాకార్ముఖమును దేవదూతడను వాడికి బహుమానంగా నిచ్చెను. దేవరాతుడు జనకుని వంశములో ప్రసిద్ధమైన రాజు. దానిని శివ ప్రసాదంగా భావించి తమ పూజా మందిరములో ప్రత్యేక వసతులతో ప్రతిష్ఠించి గౌరవించ సాగెను. వంశపారంపర్యంగా అది జనకుని కాలములో ప్రచారమునకు వచ్చెను.

అయోనిజయుడు సీతాదేవి ఆటలాడు వయసులో ఆ పూజాగృహంలోనికి శివుని విల్లు కిందపడగా దానిని అవలీలగా అవతలికి జరిపి పూబంతి బంతిని తీసుకొని వచ్చెనని,ఆమె దైవాంశ సంభూతురాలని,సకల సుగుణాలరాశియని,మిథిలాపురికి పేరుప్రతిష్టలు తీసుకొనిరాగల లక్ష్మీదేవి అవతారంగా భావించి,వీర్యశుల్కముగ శివధనుర్భంగం చేసిన వారికి సీతాదేవినిచ్చి వివాహము చేయగలనని స్వయంవరం ప్రకటించెను. రాజులను ఆహ్వానింపబడిరి.

శ్రీరాముడు గురుదేవుల అనుజ్ఞతలో శివధనుర్భంగావించెను. సీతాపరిణయం జరిగెను. విశ్వామిత్రుడు శ్రీరాముడిని కల్యాణ రాముడిగను,దశరధుని యోగ్యురాలగు నలుగురు బిడ్డలకు భార్యలను చేకూర్చిపెట్టి గొప్ప మేలు చేసెను.పరశురాముడి ఆగ్రహాన్ని గూడా సమనింపజేసెను.

రామాయణంలో విశ్వామిత్రుడు శ్రీరాముడి వివాహ ఘట్టము అనంతరం కనిపించడు.ఏ పాత్ర ప్రయోజనము ఎంతవరకుగలదో సరిగా తెలిపిన కవికోకిల వాల్మీకి మహర్షి.అందులకే అది జనరంజకమైనది.

**మిగతా వచ్చే సంచికలో. ..**

## చిలుకూరి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస రాఘవాచార్యులు అస్తమయం.

చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధానార్చకులు శ్రీనివాసరాఘవాచార్యులు (105)ఫిబ్రవవరి 6వతేదీన మరణిచారు. నాలుగురోజుల క్రితం ఆయన అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు నగరంలోని ఓ వైద్యశాలలో చేర్పించారు. అక్కడ చికిత్సపొందుతున్న ఆయన ఫిబ్రవవరి 6వతేదీన మరణించారు.వీరికి ఒక కుమారుడు,ఆరుగురు కుమార్తైలు ఉన్నారు.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:...................................................................................

ఊరు:...................................................................................

మీప్రశ్న:...............................................................................

...........................................................................................

...........................................................................................

పంపినవారి సంతకము.

**చిన్న మూర్ఖుడ్ని పొగిడే పెద్ద మూర్ఖుడు ఉండనే ఉంటాడు.**

# పురాతన శాస్త్ర ప్రకారం ఈ లక్షణాలు ఉన్న అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే తిరుగుండదట!

ఇది అసలే ఆధునిక కాలం అందుకే పెళ్ళిచేసుకునే కనకమంలో ఒకటికి పది సార్లు తరచి చూస్కోవలసిన తప్పని స్థితి నెలకొంది.ముఖ్యంగా అబ్బాయిలు ఎటువంటి లక్షణాలుఉన్నా అమ్మాయిని చేసుకోవాలా? అని సతనమతమౌతుంటారు. వివాహం గురించి మన సాంప్రదాయంలో ప్రధానంగా రెండు గ్రంథాలు చర్చించాయి. అందులో కామశాస్త్రం ప్రకారం వివాహం కోసం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న స్త్రీ గుణగణాలు వారి లక్షణాల గురించి పేర్కొన్నారు. ఇంతకు అవేంటో చూద్దాం!

*సనాతన శాస్త్రాల ప్రకారం ఈ పదకొండు లక్షణాలు ఉంటే అమ్మాయిని మరోమాట లేకుండా పెళ్ళిచేసుకోవచ్చునట.*

**1.**ఒక స్త్రీకి ఆ కుటుంబ పద్ధతులు,మర్యాదలు తెలిసి ఉంటే ఆమె సమాన హోదా నుంచి వచ్చి ఉండాలి.

**2.**ఆమె బాగా చదువుకొని ప్రాపంచిక జ్ఞానం తెలుసి ఉండాలి.ఆమె చదువు సమాజం స్వంత కుటుంబం ఎదుగుదలకు తోడ్పాటు అందించాలి..

**3.**ఆమె తన చుట్టూ ఉన్న పరిసరాలను,పరిస్థితులను గమనించి క్రింద ఉన్నవారు,పైన ఉన్నవారితో ఎలా మెలగాలో తెలిసినదై ఉండాలి.

**4.**తన మతంతోపాటు అన్ని మతాల పట్ల గౌరవం కలిగి ఆచార సాంప్రదాయాలను సక్రమంగా నిర్వర్తించ గలగాలి.

**5.**ఆమె డబ్బును వృధా కానీయకుండా ఆదా చేస్తూ లక్ష్మీదేవిలా మెలగాలి.సరస్వతీ దేవిలా మాట స్వచ్ఛత కలిగి ఉండాలి. పార్వతీదేవిలాగా భర్తకు అంకితమై ఉండాలి.

**6.**తన సౌందర్యం సంస్కారంతో కుటుంబ సభ్యులతో కలిసి పోవాలి.తన కుటుంబం ఆమె రాణిగా మెలిగి మంత్రిగా సలహాలిస్తుండాలి.

**7.**భూదేవికి ఉన్నంత సహనం,ఓర్పు కలిగి కుటుంబంలోని పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ సంబంధ బాంధవ్యాలను నిలుపుకోవాలి.

**8.**ప్రేమానురాగాలతో భర్తను ఆకట్టుకోవడమే కాకుండా మంచి ప్రవర్తనతో కుటుంబ సభ్యులను ఆకట్టుకోగలగాలి.

**9.**ఆమె కుటుంబంలోని పెద్దల పట్ల గౌరవంగా మెలుగుతూ,అవసరమైన సమయంలో వారి సలహాలు,సూచనలు తీసుకోవాలి.

**10.**వంటలో ప్రావీణ్యత కలిగి ఆకలి తీరుస్తూ,దాతృత్వం కలిగిన స్త్రీ అయి ఉండాలి.

**11.**ఆమె మానసికంగా బలంగా ఉండి, క్లిష్టపరిస్థితుల్లో కూడా ధైర్యంగా ఎదుర్కోగలిగి ఉండాలి.ఆమె కుటుంబానికి ప్రేమను పంచుతూ మరియు చీకటి నుండి వెలుగులోనికి దారి చూపించాలి.

*మంజునాథ్ కమీషన్‌ను కలిసిన జిల్లా బ్రాహ్మణ సంఘు నేతలు*

ఫిబ్రవరి 6వతేదీన ప్రకాశంజిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు బొల్లాపల్లి వేంకట సుబ్బారావు,చీమలమర్రి వేంకట సుబ్బారావు ఒంగోలుకు విచ్చేసిన మంజునాథ్ కమీషన్‌ను కలిశారు. బ్రాహ్మణులు అన్ని రంగాల్లోన వెనుబడి ఉన్నారని, రిజర్వేషన్ సౌకర్యంలేక రాజకీయం, ఉద్యోగ, విద్యారంగాల్లోను పలు అవకాశాలను కోల్పోతున్నారని, కమీషన్‌వారు తమ స్థితి గతులపై అధ్యయనం చేసి,తమను ఆదుకోవాలని కోరారు. బి.సిలో యఫ్ కేగిరికేటాయించినా తమకు రిజర్వేషన్ వల్ల వచ్చే వాటితో రాజకీయ సీట్లు,విద్యా,ఉద్యోగాలలో కొందరికైనా ఉపాధి లభించగలదని వారు తమ వాధనను వారి యుందు ఉంచారు. తాము అన్ని జిల్లాల నుండి వచ్చే అభ్యర్ధనలను తీసుకెళ్ళి ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేయనున్నట్లు వారు వివరించినట్లు, కమీషన్‌ను కలిసిన వారికి ఈ విషయం వారు వెల్లడించారు.

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!**
**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

# సోదరి బృందంతో కృష్ణవేణి

-శ్రీముళ్ళపూడి పాండురంగ సాయినాథ్,శ్రీమున్నలూరి బోస్,

*గత సంచిక తరువాయి...*




## తాజుద్దీన్ బాబా

ఒకసారి తాజుద్దీన్‌బాబా తన భక్తులతో కన్హాన్ నదివైపు వెళ్ళారు. అక్కడ నావ లేదు, నావికుడు లేడు. ఆ నది పొంగుతంది కూడా. తాజుద్దీన్‌బాబా నదిలో కాలుపెడుతూ అందరినీ **బాబా** అని నామస్మరణ చేస్తూ, నదిలో నడవమన్నాడు. తాజుద్దీన్‌బాబా మాత్రం **"యా అల్లాహ్"** అంటూ అడుగు వేయసాగాడు. దానితో అందరూ కూడా **యా! అల్లాహ్** అనడం మొదలు పెట్టారు. దాంతో నదీజలం ఉవ్వెత్తున లేచింది. అందరూ భయపడి అరిచారు. తాజుద్దీన్ కూడా వెనుకకు తిరిగి, **బాబా బాబా** అంటూ నడవండి అన్నాడు. భక్తులు **బాబా,బాబా** అన్న నామమే అనడం మొదలు పెట్టాడు. సురక్షతంగా తీరం చేరారు. ఇక్కడ వారిని సురక్షితంగా తీరం చేర్చింది బాబా అనే నామ మహిమ. భక్తులు ఎవరూ పరమాత్మతో లయం కాలేదు. అందుకనే వారిని కనిపిస్తున్న బాబాపై నమ్మకం పెట్టుకుని ముందుకు సాగమన్నాడు.

## నామమహిమతో శాంతించిన కన్హాన్




యోగిరామ సద్గురు వద్దకు అనేకమంది శిష్యులుగా ఉండేందుకు వస్తారు. వారందరూ శిష్యులు కానేరరు. ఒకరో, ఆరో అవుతారు.గురువే ఒక శిష్యుడిని ఎంపిక చేసుకుంటారు. శిష్యులుగా ఉండడానికి స్వామి రామగారి గురువు వద్దకు 20మంది వచ్చారు. స్వామి రామగారి గురువు తుంగభద్రానది వద్దకు అందర్నీ తీసుకెళ్ళారు. నది అప్పుడు వరదలలో ఉన్నది. మొసళ్ళు ఉంటాయి. ఆ నది పరిస్థితి చూసి,అందరి గుండెలు జారిపోయాయి. అందరూ వెనుకడుగు వేశారు. ఒక్క స్వామి రామ తప్ప స్వామి రామాకు ఉన్న బలమంతా గురువే. గురువుపై నమ్మకముంటే వరదలలో ఉన్న నదిని సునాయాపకంగా దాటగలమని ఆయన నమ్మకం. అదే సత్యమైయ్యింది కూడా.

## అన్నిటా బ్రహ్మను చూపే మహాత్ముడు

మాఘశుద్ధ సప్తమి రోజున గజానన మహరాజ్ 16ఏళ్ళ యువకునిగా రోడ్డు ప్రక్కన పడేసిన విస్తళ్ళనుండి ఎంగిలి మెతుకులు తింటూ కనిపించాడు. ఆయన లీలలు అర్ధం కానివి. అర్ధానికి అందనివి. భగవంతుడు సర్వవ్యాపి అని తెలుసుకోవడానికి ప్రయత్నించాలి అన్నారు. ఏ జలానికైనా గంగాజలమంత పవిత్రత ఇవ్వగలిగినపుడు ఏ తీర్థయాత్రలు చేయనక్కర లేదు. అంతవరకు తీర్ధాలను దర్శించుదాం. యాత్రలు చేద్దాం. నదీనదాల సందర్శన,పూజలు యాంత్రికంగా నిండు మనసుతో నిండు హృదయంతో చేస్తూ పోదాం. ఏనాటికైనా ఆ గంగాభవాని జ్ఞానభిక్షను ప్రసాదిస్తుంది.

సమాప్తం

# ఇంటి నుంచే బర్త్,డెత్ సర్టిఫికెట్లను ఇలా సులభంగా పొందవచ్చు!

బర్త్,డెత్ సర్టిఫికెట్ల కోసం మనం ఎంతటి అవస్థలు పడతామో అందరికీ తెలిసిందే. వాటి కోసం తహసీల్దార్ ఆఫీస్,మీ సేవ సెంటర్‌ల చుట్టూ తిరగాలి. అయినా పని అవుతుందని గ్యారెంటీ లేదు. దళారులను ఆశ్రయిస్తే వారు సర్టిఫికెట్‌కు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు డిమాండ్ చేస్తారు. అవసరం మనది కనుక వారు అడిగినంతా ఇచ్చి పనిచేయించుకుంటాం. అయితే ప్రస్తుతం ఇలాంటి ఇబ్బందులు పడాల్సిన పనిలేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సి.ఆర్.ఎస్) Birth & Death Registration అనే ఓ కొత్త ప్రోగ్రామ్ ద్వారా జనన,మరణ ధృవ పత్రాలను అందిస్తోంది. అందుకు మీరు ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేదు. ఎంచక్కా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో మీకు కావాల్సిన సర్టిఫికెట్లను పొందవచ్చు.

http://crsorgi.gov.in/web/index.php/auth/signup అనే వెబ్ సైట్ లింక్‌ను సందర్శించి అందులో ఇచ్చిన విధంగా వివరాలను నింపితే చాలు.15రోజుల్లోగా మీరు దరఖాస్తు పెట్టుకున్న సర్టిఫికెట్ ఇంటికి వస్తుంది. అందుకు మీరు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదు. ఈ వెబ్‌సైట్‌కి చెందిన mCRS Civil Registration System అనే ఓ ఆండ్రాయిడ్ యాప్ కూడా మనకు అందుబాటులో ఉంది. దాన్ని ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని ముందు చెప్పినట్లుగా మీ వివరాలు నింపితే చాలు,దాంతో సర్టిఫికెట్ పొందవచ్చు.ఈ యాప్ లేదా వెబ్‌సైట్‌లో వివరాలను నింపి,15రోజులు వెయిట్ చేస్తే మీకు కావాల్సిన సర్టిఫికెట్ సిద్ధమవుతుంది. దాన్ని అంతకు ముందు మీరు ఇచ్చిన ఈ-మెయిల్‌కు అధికారులు పంపుతారు. లేదంటే పైన చెప్పిన వెబ్‌సైట్‌లోనే ఆ సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో మొత్తం తతంగం అంతా కేవలం చేతి వేళ్ల టచ్‌తోనే పూర్తవుతుంది. ఎక్కడికి వెళ్ళాల్సిన పనిలేదు. చేతి చమురు వదిలించుకోవాల్సిన పనిలేదు. **గతేడాది డిసెంబర్ 1వ తేదీ నుంచే ఈ సౌకర్యం అందుబాటులోకి వచ్చినా,చాలా మందికి దీని గురించి ఇంకా పూర్తిగా తెలియదు.**

# విశాఖ ఉత్సవ్‌లో బ్రాహ్మణ బజార్ ఏర్పాటు



విశాఖపట్టణ: విశాఖ ఉత్సవ్‌లో విశాఖ పుస్తక ప్రదర్శనలో "బ్రాహ్మణ బజార్" పెద్ద హిట్. విశాఖపట్టణంలో ఫిబ్రవరి 3నుండి 5వరకు జరిగిన విశాఖ ఉత్సవ్‌లో ఏ.పి.బ్రాహ్మణ కో.ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసిన బ్రాహ్మణ బజార్ స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకర్షించింది. అరుంధతి గ్రూప్ సభ్యులైన మహిళలు తయారు చేసిన పిండివంటలు,ఇతర తినుబండారాలు,జనపనారతో చేసిన బ్యాగులు,కళావస్తువులు బాగా అమ్ముడు పోయాయి.జనవరి 27నుండి ఫిబ్రవరి 5వరకు ఆంధ్ర యనివర్శిటీ గ్రౌండ్‌లో నవ్యాంధ్ర పుస్తక సంబరాలలో కడా ఏ.బి.సి.క్రెడిట్ సొసైటి సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శకులను బాగా ఆకర్షించాయి.



# టి.వి.9 ప్రచారం ఒకటి,ఆచరణ మరొకటి

రుద్రాక్షలు వేసుకోకండి,జాతకాలు నమ్మకండి,మూఢనమ్మకాలు వదులుకోండి,పూజలు చేసేవాళ్ళు మూర్ఖులు,ఇది టి.వి 9లో జనానికి చెప్పేది.కానీ టి.వి.9అధినేత ప్రకాష్ మాత్రం తన వ్యక్తిగత జీవితాలు ఇలా ఉంటాయి.అర్థం చేసుకోండి.

# ఇతడో చీటర్



ఈ ఫోటోలోని వ్యక్తి ప్రకాశంజిల్లా అద్దంకి పట్టణానికి చెందిన వ్యక్తి. మహామేధావి. ఇతని పేరుపోలవరపు అను ప్రసాద్,అందుకే ఎవరినైనా అవలీలగా ముంచగల తెలివితేటలు ఈయనవి. ఒక 8నెలల క్రితం "యజ్ఞోపవీతం" పత్రికకు అద్దంకిలో విలేకరిగా ఉంటూ, వార్తలు వ్రాస్తూ,"యజ్ఞోపవీతం" పత్రికకు చందాలు సేకరించి పంగలనని ఆయనతోపాటు,ఆయన ఉన్న సంఘ అధ్యక్షులు మా కార్యాలయానికి వచ్చారు. విలేఖరి ఫార్మాలిటీలో రూ.200/-చెల్లించాలి. అదీ చెల్లించకుండానే "యజ్ఞోపవీతం" పత్రికకు 25మంది సభ్యులను చేర్పించే రశీదు పుస్తకం తీసుకెళ్ళారు.అద్దంకిలో పలువురు సభ్యులు వారి వార్షిక చందా రూ.200/-లు సేకరించారు. కానీ ఆ సేకరించిన సొమ్మును స్వాహాచేశాడు. పలుసార్లు ఫోన్ చేసినా ఫలితం లేదు. ఇలాంటి లుచ్చాగాళ్ళవల్ల బ్రాహ్మణ సామాజికవర్గానికే చెడ్డపేరు వస్తుంది. వీరి సంఘం పేరు అద్దంకి సీమ బ్రాహ్మణ సమాఖ్య. ఇతగాడు గాయత్రీ క్లబ్ ఉపాధ్యక్షుడనని తాను స్వదస్తూరతో వ్రాసిన అప్లికేషన్‌లో పేర్కొన్నాడు. వీడితోపాటు వచ్చిన అధ్యక్షుడని పరిచయం చేసుకున్నవ్యక్తి,ఏదో ఛానల్‌కు రిపోర్టర్ అని తెలిపారు.ఇలాంటి వ్యక్తులు మన మధ్యేవుంటారు వారిపట్ల మనమే జాగ్రత్తగా మసలు కోవలసిఉంది.

# లింగాభిషేకం చేయరండి భక్తులారా!

-శైవసాహిత్యంలో అభినవ అన్నమయ్య,గేయరత్న,కవిరత్న బిరుదాంకితులు

**పేకేటి రత్న.౩.౩.**



లింగాభిషేకం చేయండి భక్తులార!
లింగడు మురిసేనంట! సర్వ శుభములొసగునంట!
ఎట్టి లింగాలనైన ఏ పదార్థంలోనైనా
ఏ జలముతోనైనా అభిషేకం చేయరండి! *//లింగాభిషేకం//*
పాలతో అభిషేకించిన సంతాన ప్రాప్తి కలుగు
రోగనివృత్తి అగునులే ఆ పాలాభిషేకంతో
కుశజలముతో అభిషేకించిన సమస్తరోగాలు
నివృత్తి జరుగు శివ కరుణా కటాక్షము వలన
నెయ్యి,తేనె,చెఱకు రసముతో అభిషేకించినా
ఐశ్వర్యము కలుగులే ఆ విశ్వనాథుని కృపతో *//లింగాభిషేకం//*
శుద్ధజలముతో అభిషేకించిన లింగాన్ని
వర్షములు కురియులే పృథ్వి పుల్కరించు!
నెయ్యితో అభిషేకించిన విద్యాభివృద్ధి కల్గు
విభూతితో అభిషేకించిన అదృష్టము కల్గు *//లింగాభిషేకం//*
వివిధ జలములతో, సముద్రజలముతో
చంద్రలింగానికి మహారుద్రాభిషేకం చేసిన
అభిషేకించిన చాలు పదోన్నతి లభించును
జ్ఞానవృద్ధి కలిగి అజ్ఞానం నశించావు *//లింగాభిషేకం//*
ధారాభిషేకం పృధ్వి లింగనికి ప్రీతికరం
సకల పాపాలు తొలగు త్రినేత్రు కృపతో
అవృత్త్యాభిషేకం జలలింగనికి ప్రీతికరం
సకల సుఖాలను కలుగజేయు శివకృపతో
తేజోలింగనికి రుద్రాభిషేకం ప్రీతికరం
సర్వసంపదలు లభించు రుద్రుని కృపతో *//లింగాభిషేకం//*
ఆకాశలింగనికి శత రుద్రాభిషేకమన్న ఇష్టం
పుత్రపౌత్రాభివృద్ధి సిరిసంపదలు కలుగు
ఏకదశరుద్రాభిషేకం వాయులింగనికెంతో
ప్రీతికరం ధనసంపదలు ఎన్నెన్నో ఇచ్చులే
లఘురుద్రాభిషేకమన్న అర్ధనారీశ్వరునికి
ఎంతగానో ఇష్టం పునర్జన్మ ఉండదండి
అతిరుద్రాభిషేకం రుద్రునికి ప్రీతికరం
కోర్కెలన్ని నెరవేరు ఆనందం చేకూరు
అట్టి మహదేవదేవునికి చేయరండి
అభిషేకక్రియలు శుభములెన్నో పొందరండి *//లింగాభిషేకం//*

**సముద్రం మాత్రమే కన్పిస్తున్నప్పుడు,ఇక భూమిలేదని నిరాశపడేవారు ఉత్తమ ఆవిష్కర్తలు కాదు.**

# ఆర్ధిక సమస్యలున్నాయా? ఇలా చేస్తే సమస్యలు పోతాయట!

డబ్బు అనేది అందరికీ అవసరమే.దాంతో ఏ వ్యక్తికైనా అనేక అవసరాలు తీరతాయి. అయితే సమాజంలో అందరూ డబ్బున్నవారు మాత్రమే ఉండరు కదా! పేదవారు కూడా ఉంటారు. కానీ డబ్బు తగినంతగా సంపాదిస్తున్నా కూడా కొందరు ఎప్పుడూ ఆర్ధిక సమస్యలతో సతమతమవుతుంటారు. దీంతోపాటు ఇంకా కొందరికైతే ఎంత ప్రయత్నించినా ధనం లభించదు. ఆర్ధిక సమస్యలు విపరీతంగా ఉంటాయి. ఈ క్రమంలో ఇలాంటివారు క్రింద చెప్పిన విధంగా పలు సూచనలు పాటిస్తే దాంతో వారికి కలిగే ఆర్ధిక ఇబ్బందులను కొంతవరకు అధిగమించవచ్చు.

**1.**పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ఇంట్లో నైరుతీ దిశగా పెట్టుకోవాలి.ప్రతి రోజూ ఈ విగ్రహానికి నమస్కారం పెట్టుకుంటే ఆర్ధిక సమస్యలు తొలగిపోతాయి.

**2.**ఇంటి ప్రధాన ముఖద్వారంలో లక్ష్మీ,కుబేరులు లేదా స్వస్తిక్ ఫోటోని అతికించాలి.ఇలా చేయడం వల్ల ఇంట్లో డబ్బు ఎక్కడికీ పోకుండా స్థిరంగా ఉంటుంది.

**3.**వాస్తుదేవుడి విగ్ర**హం** లేదా ఫోటోని ఇంట్లో పెట్టుకోవడం వల్ల వాస్తుదోషాలన్నీ తొలగిపోతాయి. ఇంట్లో ఉన్న నెగటివ్ ఎనర్జి మొత్తం పోయి అందరూ సుఖ,శాంతులతో ఉంటారు.

**4.**మట్టితో చేసిన నీటి కూజాను ఇంట్లో పెట్టుకోవాలి. ఇంట్లో ఉత్తరం మూల పెట్టుకోవాలి. ఆ కూజా ఖచ్చితంగా మట్టితో చేసినదే ఉండాలి. మీరు సంపాదించిన డబ్బు ఇంట్లో ఉండడానికి ఇది సహాయపడుతుంది.

**5.**కూజా లేదా మట్టికుండ ఇంట్లో పెట్టడమే కాదు,అందులో ముఖ్యంగా నీటిని నింపాలి. ఖాళీ అయినా కూడా వెంటనే నీళ్ళు పట్టాలి.అలాగే కూజా లేదా కుండను తెరచి ఉంచకూడదు. మూతపెట్టుకోవాలి.

**6.**మెటలఫిష్ లేదా తాబేలుని ఇంట్లో పెట్టుకోవడం వల్ల చాలా మంచి జరుగుతుంది. అన్నిరకాల ఇంటి సమస్యలను దూరం చేస్తుంది. కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండడానికి సహాయపడుతుంది.

**7.**సిల్వర్ లేదా రాగి లేదా ఇత్తడి పిరమిడ్‌ని ఇంట్లో పెట్టుకోవడం వల్ల ఇంట్లోవారందరూ కలకాలం హ్యాపీగా ఉంటారు. ఇంట్లో వాళ్ళ ఆదాయం పెరుగుతుంది.

**8.**మీకు ఒకవేళ షాపు లేదా వ్యాపారముంటే క్యాష్‌లాకర్ ఉత్తరం వైపు ఉండాలి. దీనివల్ల మీ వ్యాపారం చాలా అద్భుతంగా జరిగి మంచి లాభాలు పొందుతారు.

**9.**షాపులో చాలా వెతురు నిచ్చే లైటు పెట్టడం వల్ల ఎనర్జీని ఇచ్చి,డీల్స్ వేగంగా కుదిరేలా చేస్తుంది.అయితే ఇంట్లో షార్పులైటింగ్ పెట్టుకోకడదు.

**10.** మీ వ్యాపారం మెరుగు పర్చుకోవాలంటే ఈశాన్యం మూలలు అందంగా ఉండాలి. గోడలు చీలిపోకుండా ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలి. అందంగా ఉంటే పాజిటివ్ ఎనర్జీ పెరిగి, మంచి లాభాలు పొందుతారు.

**11.**చీపుర్లు,ఇల్లు తుడిచే మాప్పు,చెప్పులు లాంటి వాటిని మెట్ల క్రింద ఎట్టిపరిస్థితుల్లో పెట్టకడదు.దీనివల్ల పేదరికం సమస్య వస్తుంది.

**12.**ఇంట్లో గ్యాస్‌స్టవ్‌ని ఎట్టిపరిస్థితుల్లో ఉత్తర దిశగా పెట్టుకోకూడదు. దీనివల్ల ఇంట్లో ఆర్ధిక సమస్యలు మొదలవుతాయి.మీ ఇంటిని చీకటిగా ఉంచకూడదు.రాత్రి పూట ఇంట్లో లైట్లు వెలుగుతూ ఉండాలి. చీకటిగా ఉంటే ఇల్లు పేదరికం డిప్రెషన్‌కి సంకేతం.

**14.**వాస్తు చాలా శక్తివంతమైనది. ఎందుకంటే సూర్యుని నుంచి సోలార్ ఎనర్జీని చంద్రుని నించి ల్యునార్ ఎనర్జీని ఎర్త్ ఎనర్జి,మ్యాగ్నటిక్ ఎనర్జీని,ఎలట్రిక్ ఎనర్జీని, గాలి శక్తి లైట్ ఎనర్జీ వంటి రకరకాలైన ఎనర్జీలను గ్రహించే శక్తి వాస్తుకే ఉంది.

**15.**ఇంట్లోకి సమంగా వాస్తు ఎనర్జి అందకపోతే కుటుంబ సభ్యులు అనారోగ్యపాలవడం తరచుగా గొడవ పడడం, కుటుంబంలో డబ్బు సమస్యలు ఎదురవుతాయి.

**16.**లక్ష్మీదేవి కటాక్షం పొందాలంటే ఇంట్లో ఎప్పుడూ లక్ష్మీదేవిని పూజిస్తూ,డబ్బుని శుభ్రమైన ప్రదేశంలో భద్రపర్చుకోవాలి.

**మనిషి సుదీర్ఘంగా జీవిస్తే,ప్రతి విజయం అపజయంగా మారుతున్నట్లు అనిపిస్తుంది.**

## పరగడుపున గోరువెచ్చగా వేడిచేసిన జిలకర్ర నీటిని త్రాగితే అద్భుత ఫలితాలు !!

ఆరోగ్య యజ్ఞం

జీలకర్రను నిత్యం మన వంటకాల్లో ఎక్కువగా వాడుతుంటాం. దీనివల్ల ఆయా వంటకాలకు చక్కని రుచి,వాసన వస్తుంది. అయితే జీలకర్ర ఆవిధంగానే కాదు,ఆరోగ్యాన్ని పరిరక్షించే ఔషధంగా కూడా పనిచేస్తుంది. ఎందుకంటే దీంట్లో అనారోగ్య సమస్యలను తరిమికొట్టే ఎన్నోరకాల ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ క్రమములో జీలకర్రతో తయారు చేసిన నీటిని,రోజూ ఉదయాన్నే పరగడుపున తాగితే ఎన్నో అనారోగ్య సమస్యలను నయం చేసుకోవచ్చని ఆయుర్వేదం చెబుతుంది. జీలకర్ర నీటిని ఎలా తయారు చేయాలంటే ఒక పాత్రలో ఒక గ్లాసునీటిని తీసుకొని కొద్దిగా వేడిచేయాలి. అందులో జీలకర్రవేసి,మరికొంతసేపు మరగించాలి. అనంతరం ఆనీటిని వడగట్టి,గోరువెచ్చగా ఉండగానే ఉదయాన్నే పరగడుపున తాగేయాలి.దీంతో క్రింద పేర్కొన్న లాభాలు కలుగుతాయి.

**1.** జిలకర్ర నీటిని రోజూ త్రాగడం వల్ల జీర్ణ సంబంధ సమస్యలు పోతాయి.జీర్ణాశయం శుభ్రమవుతుంది.మలబద్దకం,గ్యాస్,యసిడిటీ వంటి సమస్యలు మాయమవుతాయి. ఆకలి సరిగ్గాలేనివారు ఈనీటిని తాగితే ఫలితముంటుంది.కడుపులో పురుగులుంటే చనిపోతాయి.

**2.** జిలకర్రనీటిని తాగితే గర్భిణీలకు పాలు బాగా ఉత్పత్తి అవుతాయి.జీలకర్రలో ఉండే ఔషధగుణాలు క్షీరగ్రంధులను ఉత్తేజం చేస్తాయి.

**3.** డయాబిటిక్ రోగులకు జిలకర్రనీరు పవర్‌ఫుల్ మెడిసన్ అనే చెప్పవచ్చు. ఎందుకంటే ఈ నీటిని రోజూ తాగితే వారి రక్తంలోని షుగరు స్ధాయిలు తగ్గుతాయి.ఫలితంగా మధుమేఘం అదుపులోకి వస్తుంది.దానివల్ల కలిగే ఇతర అనారోగ్య సమస్యలు కూడా నయమవుతాయి.

**4.** జిలకర్రనీటికి బి.పిని అదుపు చేసే గుణముంది. దీనివల్ల రక్తం సరఫరా మెరుగవుతుంది. రక్తనాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి.ఫలితంగా గుండె సమస్యలు రావు.

**5.** సహజసిద్ధమైన యాంటీ వైరల్,యాంటీ బైయాటిక్,యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ ఫంగల్ గుణాలు జిలకర్రనీటిలో ఉంటాయి.కనుక ఇవి రోగనిరోధకశక్తిని పెంచుతాయి.పలు ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. ప్రధానంగా దగ్గు, జలుబు వంటి అనారోగ్యాలు తగ్గుతాయి.

**6.** జిలకర్రనీటివల్ల మూత్రాశయ సంబంధ సమస్యలు దూరమవుతాయి. మూత్రం ధారాళంగా వస్తుంది. కిడ్నీలలో రాళ్ళు కరుగుతాయి.మూత్రపిండాల్లో ఉండే విషపదార్ధాలు బయటికిపోతాయి.

**7.** కడుపులో వికారం ఉండడం,తలతిప్పడం,త్రేణుపులు వంటి సమస్యలు ఉన్నవారు జిలకర్రనీటిని తాగితే ఫలితం కన్పిస్తుంది.

**8.** కడుపులో ఏర్పడే అలసర్లను,పుండ్లను తగ్గించడంలో జిలకర్ర ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది.రోజూ కొద్దిగా జిలకర్రనీటిని తాగితే చాలు దీనితో ఆయా సమస్యలు దూరమవుతాయి.

**9.** జిలకర్రనీటిని తాగితే డయోరియా తగ్గుతుంది. రోజంతా శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. వత్తిడిపోయి ఉత్సాహంగా ఉంటారు.

**10.** నిద్రలేమితో బాధపడేవారు జిలకర్రనీటిని తాగితే మంచిది. ఇందులో ఉండే ఔషధగుణాలు చక్కగా నిద్రపట్టేలా చేస్తాయి.

## పండిత కుటుంబాల బాధ్యత అందరిది

పెందుర్తి: యజ్ఞాలు,యాగాది క్రతువులు నిర్వమించే అగ్నిహోత్రులను,వేదపండిత కుటుంబాలను పోషిచే బాధ్యత అందరిపై ఉన్నదని విశాఖ శ్రీశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ పేర్కొన్నారు.అతిరాత్రము,పౌండరీకము,మహావాజపేయము ,సోమప్టోమము తదితర యెన్నో యజ్ఞాలు,యాగాలు వారిఇకోసం కాకుండా లోకకళ్యాణార్ధం నిర్వహిస్తారన్నారు. విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడీవాడలోని శారదాపీఠం వార్షికోత్సవంతో భాగంగా ఫిబ్రవరి 6వతేదీన పీఠంలో శ్రౌతశాస్త్ర సభలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా స్వామిజీ అనుగ్రహభాషణం చేస్తూ వేదపండితులు పరమాత్ముని కృపకు పాత్రులవడమే కాకుండా,అత్యంత జ్ఞాన సంపన్నులై మోక్షానికి దగ్గరవుతున్నారు. పూర్వం ఋషుల కాలంలో రాజులు ఇలాంటి కుటుంబాలను పోషించేవారని గుర్తు చేశారు.పురాణ,ఇతిహాస గ్రంథాలను నేటి కాలంలో చదవడం,వినడం జరగడం లేదని ప్రసార మాధ్యమాల్లో వస్తున్నవి వినడం,చూడడం కాకుండా గురు ముఖతా వినడం వలన ఇంద్రియాలు సాధనకు వస్తాయని అన్నారు.శాస్త్రాలను, ధర్మాలను అభ్యసిస్తున్న వారి కుటుంబాలను దత్తత తీసుకొని పోషించాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులు కడా వారి చేతుల్లో ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా వారి కుటుంబ బాధ్యతలు తీసుకోవాలన్నారు.శాస్త్ర సభలో శారదాపీఠం ఆస్ధాన పండితులు చిర్రావరి రామశర్మ,మహామహోపాధ్యాయ డా॥ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య దీక్షితులు,తిరుమల తిరుపతి వేదిక్ విశ్వవిద్యాలయ ఉపకుల పతి దేవనాధన్, మణిద్రవిడ, విష్ణుభట్ల జగన్నాధ ఘనాపాఠి,దెందుకరి వెంకటేశ్వరయాజి తదిఇతరులు పాల్గొన్నారు.

**మన ప్రతిభ పారవాలకు,మన ఆశలకీ మధ్య ఉన్న తేడాయే సంతోషరాహిత్యం అంటే.**

## విద్యా,ఉద్యోగ సమాచారం

### ఆంధ్రప్రదేశ్‌లో...

షెడ్యూల్స్ ప్రకారమే ఎగ్జామ్ ఆపై రిక్రూట్ మెంట్
ఆంంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఉద్యోగ నోటిఫికేషన్లను ఒక్కొక్కటి విడుదల చేస్తున్నది. దీంతో అభ్యర్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. గ్రూప్-2నోటిఫికేషన్ ఇప్పటికే గ్రూప్1 పోస్టులు ఒక్కోక్కపోస్టుకు 1197మంది.79పోస్టులకు 93వేల 386 దరకాస్తులు.గ్రూప్-2లో 982 పోస్టులకు 6లక్షల57010మంది లభ్యర్థులు దరకాస్తుచేశారు.సైకాలజిస్ట్ ఉద్యోగాలకు 71దరకాస్తులు చేశారు.గ్రూప్-3 ఉద్యోగాలైన పంచామితీ సెక్రటరీ ఉద్యోగాలకు 5లక్షల 65వేల 796మంది దరకాస్తుచేశారు.డిగ్రీకళాశాల అధ్యాపకుల పోస్టులుల కోసం 16వేల 889 దరకాస్తులు చేశారు.వసతి గృహా సంక్షేమ ఆధికారి ఉద్యోగాల కోసం 57వేల 811మంది దరకాస్తుచేశారు.అసిస్టెంట్ బి.సి వెల్‌ఫేర్‌కు 38వేల 841మంది,అసిస్టెంట్ ఆర్కిటెక్చర్,డ్రాస్టుమెన్ అండ్ సర్వేయర్స్‌కు 22వేల 963మంది దరకాస్తుచేశారు.

### తెలంగాణాలో...

9వేల 342పోస్టులకు త్వరలో నోటిఫికేషన్లు.
గురుకుల విద్యాలయాల్లో టీచర్సు-4238,బీ.సీ.గురుకుల టీచర్లు-1786,డైరెక్టర్ ఆఫ్ హెల్త్,ఫ్యామిలీవెల్‌ఫేర్ -1179,వైద్యవిధానపిషత్‌లో -590పోస్టులున్నాయి.
హైదరాబాద్ పీహెచ్‌సీల్లో 671పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయబడింది. మెడికల్ ఆఫీసర్-85పోస్టులు.
తెలంగాణాలో అటవీశాఖ నుండి 201పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.వీటిలో 67 ఫారెస్టు రేంజ్ ఆఫీసర్లు,12 టెక్నికల్ అసిస్టెంట్లు,32 జనియర్ అసిస్టెంట్స్ ఉద్యోగాలు ఉన్నాయి.

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

సీఆర్‌పీయఫ్ కానిస్టేబుల్స్ పోస్టులు-2945.దరకాస్తుకు చివరి తేది: మార్చి 1వతేది,ఫీజు రూ.100/-,ఫీజుచెల్లించడానికి ఆఖరు తేది: ఫిబ్రవరి 20వతేది.విద్యార్హతలు: సిటీ/డ్రైవర్-పదోతరగతి ఉత్తీర్ణత.ట్రాన్స్‌ఫోర్టు వెహికల్ (హెవి) లైసెన్సు కలిగి ఉండాలి.
ఐ.డి.బి.ఐలో 111మంది మేనేజర్ ఖాళీలు.
ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ట్రేడ్ అప్రెంటీసెసలు-6948పోస్టులు.నాన్ ఐటిఐ అభ్యర్థులకు కనీసం 40శాతం మార్కులతో పదవతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత.ఐటి.ఐ అభ్యర్థులు సంబంధిత ట్రేడ్‌లో ఐటీ ట్రేడ్ టెస్ట్ పాసై ఉండాలి.
యూపీఎస్సీ ఎన్డీఏ మరియు ఎన్ఏలో 390పోస్టులు- ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.దరకాస్తుకు చివరితేది: ఫిబ్రవరి-10వతేది.

---

**మహిళలకు విజ్ఞప్తి:** మహిళా బ్రాహ్మణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వ్యాసరూపంగా పంపిన ప్రచురిస్తాంప్రఖ్యాంతిగాంచిన బ్రాహ్మణ మహిళల గురించి ఫోటోతో పంపవిన ఉచితంగా ప్రచురిస్తాం.వ్రాసిన వారి పేరు,ఫోలోను ,వారి పేరుతోనే వ్యాసం ప్రచురిస్తాము. వినియోగించుకోగలరు.-సంపాదకులు

**న్యాయాన్ని,ధర్మాన్ని,సుఖ సంతోషాలను ఆఖరికి మనిషిలోని దైవత్వాన్ని కూడా యుద్ధం చంపేస్తుంది.**

రెగ్యులర్ చిన్నారుల పేజి

# సత్యసంధః

–శ్రీమద్రామయణంలోని కథ



మునివేషధారులైన శ్రీరామసీతారామలక్ష్మణులు శరభంగముని ఆశ్రమమునకు చేరిరి. శ్రీరాముని కమనీయ దివ్యమంగళ స్వరూపమును చూచుచూ శరభంగుడు శరీరత్యాగం చేసి, విష్ణుపథమును చేరెను.అనంతరం దండకారణ్యంలో నివసించు మునీశ్వరులందరూ శ్రీరామచంద్రుని దర్శనార్థం శరభంగముని ఆశ్రమమునకు వచ్చినారు.

ఆ మునీంద్రుని చూచి,మాయామానుషరూపుడైన శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతంగా వారం దరికీ సాష్టాంగ ప్రణామములు చేసెను. ఆ మునులు సర్వజ్ఞుడైన శ్రీరామస్వామిని స్తుతించి సమస్త ముని ఆశ్రమములు చూచి,వారిని అనుగ్రహించమని కోరిరి. మునీంద్రుల వెంట సీతా రామలక్ష్మణులు తపోవనములను చూచుటకు బయలు దేరిరి. ఆ ప్రదేశములలో చాలా చోట్ల పుర్రెలు,ఎముకల గుట్టలు కానవచ్చెను. పవిత్ర మైన ఈ తపోభూములలో ఈ అస్థికలు ఎలా వచ్చాయి? అని ప్రశ్నించాడు స్వామి. వారు సర్వేశ్వరా! ఇక్కడ సమాధి స్థితిలో ఉన్న మునీశ్వరులను దుష్టులైన రాక్షసులు తినివేయగా మిగిలిన ఎముకలివి,అని తమ దైన్యతను వ్యక్తపరిచినారు. కళ్ళు చెమ్మ గిల్లిన స్వామి ఈ రాక్షసుల నుండి విముక్తము చేసెదను అని ప్రతిజ్ఞ చేసెను.పరమానందంతో మునులు ధర్మస్థాపకుడైన శ్రీరామునికి జయ జయధ్యానాలు చేసిరి.

సీతారామలక్ష్మణులు అగస్త్యమునిని సేవించి,సుతీక్షుని వద్ద సెలవుతీసుకొని పంచవటికి వస్తుండగా పరమ సాధ్వీమణి ,లోకమాత జానకి ఈ విధముగా భర్తతో మధుర సంభాషణము చేసినది. ప్రాణనాథా! ధర్మవర్తనము అతి సూక్ష్మమైన పద్ధతిని అవలంభించవలెను.ఎవడైతే ప్రలోభాలకు,వ్యసనాలకు దూరముగా ఉంటాడో వాడే సర్వదా ధర్మపరుడై ఉండగలడు. మనము ప్రస్తుతం మునివేషములలో ఉన్నాము. తపమాచరించుట మన కర్తవ్యం. తపస్సునకు శాంతి పునాది. అయిననూ మనము ధనుర్బాణములు ఏల ధరించి,రాక్షసులను సంహరించుచున్నాము.రాక్షసులతో ప్రత్యక్షముగా వైరము లేకుండానే మునులను రక్షించుట అనే వ్యసనముతో రాక్షసులను సంహరించుట తనకు ఇష్టంలేనట్లు చూపిస్తూ,ఆ పతివ్రతా శిరోమణి శ్రీరామునకు ఈ నీతికథ చెప్పినది.

పూర్వము ఒక మునివల్లభుడు ప్రశాతమైన ఓ ఆశ్రమములో తపమాచరిస్తూ ఉండేవాడు. అతడు సత్యవాది. ఆయన సత్యప్రభావముచే జంతువుల కూడా సహజ వైషమ్యాలను మరచి,హాయిగా సహజీవనం చేసేవి. అలా ఉండగా దేవేంద్రుడు అతనిని పరీక్షించుటకై భటుని వేషంలో వచ్చి,స్వామి ఈ కత్తిని నీవద్ద భద్రంగా ఉంచండి. మళ్ళీ వచ్చి నేను తీసుకుంటానని అన్నాడు. ఎంతోకాలము ఆ ఆయుధము సమీపములో ఉన్న కారణముగా ఆ మునిలో క్రూర లక్షణాలు బయట పడ్డాయి. ఆయుధం దగ్గర ఉండుటచే,ఆ ముని తన కర్తవ్యాన్ని విస్మరించి,హింసమీద అభిరుచి కలవాడై క్రూర కృత్యాలు చేసి.చివరకి ఘోర నరకమును పొందినాడు. తపస్సు చేసే మనమెక్కడా? దుష్ట సంహారము చేసే క్షత్రియ ధర్మమెక్కడ? చపల బుద్ధితో నాకు తెలిసింది చెప్పాను. నీవు సత్యసంధుడవు. ఏది సత్యమో,ఏద అసత్యమో నీవే నిర్ణయించు అనిన జానకితో శ్రీరాముడు ఇలా అన్నాడు–దండకారాణ్యములోని మునులు నిరాడంబరముగా తపస్సు చేయుచుండగా,మాంసభక్షకులైన రాక్షసులు వారిని భక్షిస్తున్నారు. మునీశ్వరులు ఆ మధాంధులకు శాపమిచ్చుటకు సమర్థులై కూడా శాపమివ్వలేదు. వాళ్ళను చంపినా కూడా కోపము తెచ్చుకోకుండా పరమశాంత చిత్తముతో తపమాచరిస్తున్నారు. దీనులై నన్ను ఆశ్రయించినపుడు రాక్షస సంహారం చేసెదనని ప్రతిజ్ఞ చేసినాను.అసలు ఆ యోగులు అడిగేవరకు నేను అడగనక్కర లేదు. ఎందుకంటే నా తండ్రిగారు భరతునకు మగధరాజ్యం,మాకు వనరాజ్యం ప్రసాదిస్తున్నానని స్పష్టముగా చెప్పిరి. కావున తపము చేసిన దుష్టులను శిక్షించడం,ఆర్తులను రక్షించడం వనరాజుగా నా కర్తవ్యం.సీతా నా ప్రాణాలైనా వదులుతా,నా ప్రియ భ్రాతఅయిన లక్ష్మణునునైనా విడనాడు తాను.చివరకు నా హృదయేశ్వరి అయినా నినైనా వదులుతాను కానీ,సత్యమును మాత్రము ఎన్నడూ వీడజాడను. అందున ఇట్టి తాపసులకు ఇచ్చిన ప్రతిజ్ఞ ఎన్నటికీ విడువలేను. ఇలా అద్భుతంగా సంభాషణం చేసి,సుందరములైన వనభూముల వైపు నడవసాగారు.ఇట్టి సత్యసంధుడైన శ్రీరాముని పాదస్పర్శలను పొందిన ఈ భరత భూమి ధన్యము.భారతీయులు ధన్యులు.

<u>పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కఆరు చూద్ధాం!</u> వ్యాసభగవానుడు చెప్పినట్లు సత్యము ఈ 13విధాలైంది.నిష్పక్షపాతము, ఆత్మనిగ్రహం,అణకువ,సిగ్గు,ఓరిమి, తాలిమి, సంయమం, దయ,అహింస,అనసూయత,త్యాగం,చింతన,శీల సంపద ఇన్ని విషయాలను సమగ్రంగా ఆలోచించి వీటిని అనుసంధానం చేసుకొని ఎల్లవేళలా సత్మమే ఆచరించాడు శ్రీరాముడు. ధర్మసమ్మతమైన ప్రతిజ్ఞచేసి,ఆ ప్రతిజ్ఞను కాపాడటానికి ఏమైనా వదులుతాను కానీ,పత్యాన్ని మాత్రం విడువనని అన్నాడు.మంచైనా,చెడైనా చాలాకాలం సహవాసం చేస్తే ఆగుణాలకు దగ్గరౌతాయనే నీతి కథను మనకు సీతమ్మ చెప్పినది. అందుకే మన పెద్దలు సత్సంగత్యమే చేయమని అంటారు.

# పదయజ్ఞం–2 (ఫిబ్రవరి –17)

**నిర్వహణ:**
**శ్రీమెరికపూడి సీతాపతిరావు**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | ■ | 4 | | 5 |
| | ■ | | ■ | | ■ | | ■ | |
| 6 | | ■ | 7 | | | ■ | 8 | |
| ■ | ■ | 9 | ■ | | ■ | 10 | ■ | ■ |
| 11 | | | | ■ | 12 | | | |
| ■ | ■ | | ■ | 13 | ■ | | ■ | ■ |
| 14 | | ■ | 15 | | | ■ | 16 | 17 |
| | ■ | 18 | ■ | | ■ | 19 | ■ | |
| 20 | | | ■ | | ■ | 21 | | |

## ఆధారాలు-అడ్డం

**1.**దక్షిణం పడమరల మధ్య మూల
**4.**నిలువు1కి సంబంధించిన ఆయన ఈ దేశాన్ని పరిపాలించాడు.
**6.**ఎదురు తిరిగిన తేరు
**7.**సూర్యుడు
**8.**సరస్వతి
**11.**నిలువు 1కి సంబంధించిన ఆయన కొన్నాళ్ల పేరుతో సేవ చేశాడు
**12.**ఈయనకు అశ్వశాస్త్రంత బాగా పరిచయమట
**14.**మన్మథుడిని పిలవండి.
**15.**స్త్రీ
**16.**వీలు
**20.**దమయంతి ఈ దేశపు రాజు గారి కూతురు
**21.**ఈయన తను కాలడు గాని చాలా మందిని కాలేటట్టు చేస్తాడు

## ఆధారాలు-నిలువు

**1.**పూర్వరచిత కావ్యం
**2.**తమిళశ్రీ
**3.**నిలువు 1 ఆయన ఈ విద్య నేర్చి తన రాజ్యం గెలుచుకొన్నాడు
**4.**నిజం దీని వంటిది.
**5.**భూమి.ఒక అక్షరం తగ్గినా!
**9.**పొగరు,పట్టుదల,మొండి.
**10.**ముంగిస
**13.**నిలువు 1 ఈమె,ఈమె భర్త కథ.
**14.**లక్ష్మి
**17.**వీర్యము ఇతని లక్షణం
**18.**దీనిని శుభాశుభాల్లో ఉపయోగిస్తారు
**19.**పండుకాదు.పైకి చూడు.

## నిబంధనలు:-

**1.**ఈ పదయజ్ఞం -1,కూపన్‌ను మార్చి 10వతేదీలోగా మా కార్యాలయానికి పంపాలి.
**2.**పదయజ్ఞం కూపన్లలో కరెక్టు సమాధానాలు ఇచ్చిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేయబడును.
**3.**ఏప్రిల్ 2017 సంచికలో విజేతల జాబితా ను ప్రచురించబడుతుంది.
**4.**ఏప్రిల్ నెలాఖరులోగా విజేతలకు సంబంధిత బహుమతి పంపబడుతుంది.

**బహుమతులు:-**


**మొదటి బహుమతి-.రూ.200/-విలువ జేసే ఆధ్యాత్మిక పుస్తకము పంపబడును.**
**ద్వితీయ బహుమతి: రూ.100/-ల విలువజేసే ఆధ్యాత్మిక పుస్తకాలు పంపబడతాయి.**
**మూడవ బహుమతి: రూ.50/- విలువగల పుస్తకాలు పంపబడతాయి.**

కూపన్లు తక్కువగా వస్తే ఒక బహుమతికే కుదించ బడుతుంది.కూపన్లు ఎక్కువ సంఖ్యలో వస్తే లాటరీ విధానంతో ముగ్గురు విజేతలను ఎంపికచేయబడుతుంది. బహుమతులు నిర్దేశించిన నెలలోగా అందని పక్షంలో మా కార్యాలయానికి విజేత ఫోన్ లేదా ఉత్తరం వ్రాయవచ్చును.

ఈ కూపన్ కట్ చేసి రూ.5/-పోస్టల కవర్‌లో పెట్టి కవర్‌పై చిరునామా ఈ క్రింది విధంగా వ్రాయాలి-


**పదయజ్ఞం-1**
**కేరాఫ్ యజ్ఞోపవీతం కార్యాలయం,**
**5/51,శివాలయం వీధి,**
**మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.**

ఈ పదయజ్ఞం విషయంలో మీరు మాట్లాడా లనుకుంటే **సెల్: 9440458966**ను సంప్రదించవచ్చు.



# ఫిబ్రవరి నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రైవమ్ సౌజన్యంతో)

| | |
|---|---|
| **మేషం :**  | రవిగ్రహ శుభస్థితి వల్ల ఆరోగ్యం ఫర్వాలేదనిపిస్తుంది.బంధుమిత్రులను కలుస్తారు. ఒక విషయం నిర్ణయం కోసం పెద్దలతో మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కు,బుధ ,శుక్ర గ్రహాల దోషం ఉంది. మీకు పంబంధించిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. చేపట్టే సనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. మానసిక ప్రశాంతత తగ్గుతంది. గృహ రక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి.ధన క్షయం,సంచారం,నిరుత్సాహం సూచితం.కుజ,బుధ,శుక్ర గ్రహాల థ్యాన శ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనస్సు స్వాధీనంలోకి రావవడమే గాక,సత్‌ఫలితాలకు దారి చూపుతుంది. |
| **వృషభం:**  | కుజ,శుక్రుల శుభ స్థితి వలన ఆరోగ్యం సహకరిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. ధైర్యంతో ముందడుగు వేసి, అనుకున్న పనిని పూర్తిచేయగలుగుతారు. కీర్తి పెరుగుతుంది. సంతోషంగా గడుపుతారు.భోజన సౌఖ్యం ఉంది. రవి,బుధుల దోషం ఉంది. అనవసర ఖర్చులు పెరుగుతాయి. రవి,బుధ థ్యానశ్లోకాలు ,దవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు. |
| **మిధునం:**  | రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. బద్దకం వెంటాడుతుంది. అనుకోని కర్చులు వచ్చిపడతాయి. శత్రువులతో జాగ్రత్త. ఉద్యోగంలో స్థాన చలన సూచితం.మీపై అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. కొందరి ప్రవర్తన బాధ కలిగిస్తుంది.రవి,కుజ,బుధ,శుక్ర గ్రహాల థ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనో నిబ్బరం పొందుతారు. |
| **కర్కాటకం:**  | బుధ,శుక్ర గ్రహాల శుభ స్థితి వల్ల పనుల్లో విజయం సాధిస్తారు. వస్త్ర,ధాన్యాధి లాభాలుంటాయి. మనోధైర్యం ,విద్య,వినోద సుఖం పొందుతారు. మంచి ఆరోగ్యం,గరు భక్తి,స్వధర్మం,చిత్త సుద్ధి కలిగి ఉంటారు. రవి,కుజ గ్రహాల దోషం ఉంది. బంధుమిత్రలుతో వాగ్వివాదాలకు పోకూడదు. కుటుంబ సభ్యుల ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం. స్థాన చలనం సూచితం. రవి,కుజ గ్రహాల స్తోత్రాలు చదివి శుభ ఫలితాలు పొందగలరు. |
| **సింహం :**  | రవి,శుక్ర గ్రహాల శుభ స్థితివల్ల శరీర సౌఖ్యం,ప్రయత్న కార్యసిద్ధి,దేహారోగ్యం,సంతోషం,వస్త్ర ధాన్యాది లాభాలు , దు:ఖ నాశనం,మహా సౌఖ్యం ,బంధుమిత్ర సమాగమం,ప్రభుత్వ పెద్దల దర్శనం వంటి శుభ ఫలితాలు ఉంటాయి. కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. రుణ బాధలు కొన్ని అశుభ ఫలితాలు ఉంటాయి. కుజ,బుధ గ్రహాల థ్యాన శ్లోకాల పఠనం సత్ ఫలితాలకు మార్గం సుగమనం చేయగలదు. |
| **కన్య :**  | బుధ గ్రహ శుభ స్థితి వల్ల బుద్ధి బలంతో క్రమ క్రమంగా అభివృద్ధిని సాధిస్తారు.మాతృ సౌఖ్యం ఉంటుంది. రవి,కుజ,శుక్ర గ్రహాల దోషం ఉంది. చెంచెల స్వభావ కారణంగా సమస్యలు పెరుగుతాయి. ఆర్థికంగా ఇబ్బందులు రావచ్చు.కొన్ని వ్యవహారాలు చివరిదాగా ఊరించి ఇబ్బంది పెడతాయి. ఇంటా,బయట కలహ సూచన. కోప,తాపాలకు పోరాదు. రవి,కుజ,శుక్ర గ్రహాల థ్యాన శ్లోకాల పఠనం సత్ ఫలితాలకు మార్గం సుగమం చేయగలదు. |
| **తుల :**  | కుజ గ్రహ శుభ స్థితి వల్ల లాభాలు ఉంటాయి. ధర్మ కార్యాచరణతో యశస్సు పెరుగుతుంది.రవి,బుధ,శుక్ర గ్రహాల దోషం ఉంది. అవరోధాలున్నా,ఆత్మ బలంతో పోరాడి విజయం సాధిస్తారు. ఆత్మీయులతో విభేదాలు రాకుండా చూసుకోవాలి. అధికారులతో అతి చనువు వద్దు. ప్రయాణంలో జాగ్రత్తలు అవసరం. కర్చులు అధికమవుతాయి. రవి,బుధ,శుక్ర గ్రహాల థ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు. |
| **వృశ్చికం:**  | రవి,బుధ,శుక్ర గ్రహాల శుభ స్థితి వల్ల మీరు అనుకున్నది సాధించడానికి గెలుపు తలుపులు తెరుచుకుంటాయి. ఆర్థికంగా ప్రగతిని సాధిస్తారు. ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది. పుత్ర సౌఖ్యం కలదు. బంధుమిత్రలుతో కొన్ని మధుర క్షణాలు గడుపుతారు. కుజుని దోషం ఉంది. మనసు చెడుని శంకిస్తుంది. కుజ గ్రహ థ్యాన శ్లోకం చదివితే మంచి జరుగుతుంది. |

మిగతా ప్రక్క పేజీలో . . .

**కొందరు విధిని నమ్ముతారు,మరికొందరు అదృష్టాన్ని నమ్ముతారు.ఆత్మవిశ్వాసాన్ని నమ్మేవారుతక్కువ,అదే దురదృష్టకరం.**

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**

శుక్ర గ్రహ శుభ స్థితి వల్ల చురుకైన ఆలోచనలతో కీలక విషయాల్లో విజయం సాధిస్తారు. గౌరవం పెరుగుతుంది. రవి.కుజ,బుధ గ్రహాల దోషం ఉంది. వ్యాపారంలో పెద్దల సలహాలు అవసరమవుతాయి. ధనాన్ని పొదుపుగా వాడాలి.మనసు చెడు పనుల మీదకు వెళుతుంది. కొందరి ప్రవర్తన బాధ కలిగించవచ్చు. రవి,కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనస్సు స్వాధీనంలోకి రావడమే గాక,సత్ఫలితాలకు దారి చూపుతుంది.

**మకరం :**

కుజ,శుక్ర,గ్రహాల శుభ స్థాతి వలన పని నెరవేరుతుంది. వ్యాపారంలో రాణిస్తారు. ధనలాభం ఉంటుంది. శత్రువులపై మీదే విజయం. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. రవి,బుధ గ్రహాల దోషం ఉంది. అడుగడుగునా ఆటంకాలు వచ్చినా,బుద్ధిబలంతో అధిగమిస్తారు. బంధుమిత్రలతో విభేదాలు రాకుండా చూసుకోవాలి. మానసిక ఒత్తిడి పెరుగుతుంది. రవి,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాల పఠనం తత్ ఫలితాలకు మార్గం సుగమం చేయగలదు.

**కుంభం :**

బుధ,శుక్ర గ్రహాల శుభ స్థితి వల్ల చక్కని ఆలోచనా విధానంతో మీదైన రంగంలో విజయం సాధిస్తారు. కీర్తి పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. అదృష్ట ప్రాప్తి కలుగుతుంది. బంధువుల సహకారం లభిస్తుంది.రవి,కుజ గ్రహాల దోషం ఉంది. శ్రమ అధికమవుతుంది. స్థాన చలన సూచన. కొందరి ప్రవర్తన అపార్థాలకు దారి తీస్తుంది. మనశ్శాంతి కోసమై రవి,కుజ గ్రహాల ధ్యాన శ్లోకాల స్తోత్ర కారణంగా విచారపరమైన మనసు స్వాధీనంలోకి రావడమేగాక,తత్ ఫలితాలకు దారి చూపుతుంది.

**మీనం :**

రవి,శుక్ర గ్రహాల శుభస్థితి వల్ల ప్రయత్న పూర్వక కార్యసిద్ధి ఉంది.ఆర్థికంగా అనుకూల ఫలితాలు ఉన్నాయి. ఆచార సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తారు. ఇంట్లో శుభ కార్యక్రమాలు జరుగుతాయి. కుజ,బుధ గ్రహాల దోషం ఉంది.దుష్టులకు దూరంగా ఉండాలి. కుటుంబ సభ్యుల సహకారం లోపిస్తుంది. అందరితో సౌమ్యంగా మాట్లాడాలి. సమయ పాలన పాటించండి. కుజ,బుధ గ్రహాల ధ్యాన శ్లోకాలు చదవడం వల్ల మనశ్శాంతి,మనోనిబ్బరం పొందుతారు.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

**యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.**


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.......................................................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి.............................

ఫోన్/సెల్ నెం.................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి).............................

...........................................................................

...........................................................................

<u>గమనిక:</u>

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


**ఇంటర్‌నెట్‌లో**

**మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.


కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వధువు కావలెను



**1.** దిట్టకవి శ్రీరామచంద్ర విజయసారధి శ్రీవైష్ణవ, కౌశికస,ఆరుద్ర-2పాదం, 28-1-1972,, అర్ధ రాత్రి 1.37నిముషాలు,5.5", బి.యస్.సి., పి.సి డి.పి. యం (యం.బి.ఏ-హెచ్.ఆర్), యం.ఏ., (ఫిలాసఫి), విజయవాడలో ఇంటిపరకరముల హోల్‌సేల్ షాపులో పార్టనర్ షిప్,నెలకు రూ.20వేలు ఆదాయం,రూ.20లక్షల యఫ్.డిలు కలవు,4ఎకరముల మాగాణి కలదు,(సుమారు 6కోట్ల విలువ జేయును),యఫ్.డిలమీద వడ్డీగా రూ.60వేల వడ్డీ వచ్చును. **కా.వి:** శ్రీవైష్ణ లేదా వైఖానస శాఖలకు చెందినదై ప్రధమ వివాహ వధువై ఉండవలెను.చదువు,కట్నకానుకల గురించి పెద్దగా పట్టింపులేదు. **కాంటాక్టు:** డి.పి.యస్.ఆచార్యులు, మంటడ గ్రామం,కృష్ణాజిల్లా,-521256,ఫోన్:08676-235392, సెల్:8790 468016,**మరో కాంటాక్టు :** కె.ఏ.యల్.కుమారి ,పెనుగొండ,పశ్చిమగోదావరిజిల్లా,ఫోన్:08819-246431,సెల్: 995 9128561.(5-2)

**2.** వేముల వేంకట ఫణికృష్ణ,10-4-1981,ప్రథమశాఖ నియోగి,కౌండిణ్యస,ఆరుద్ర-4వ పాదం,బి.యస్.సి., యం.బి.ఏ.,5.10",తెలుపు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,యల్ అండ్ టి ఇన్‌ఫోటెక్,బెంగళూరు,నెలకు రూ.65వేలు,**కా.వి: శాఖా బేధం లేదు.** ఏదైనా డిగ్రి, యం.బి.ఏ, యం.సి.ఏ.,యం.యస్.సి.,చదివిన అమ్మాయి,**వివరాలకు:** వి.వి.మధు ప్రసాద్,టీచర్,ఆక్స్‌ఫర్డ్ స్కూలు ప్రక్కన,ఇంనెం. 9-231(3),నీలకంఠం వారి వీధి,కనిగిరి-523230, ప్రకాశంజిల్లా, సెల్:9866514532,9014741177.

**3.** ఈమని వర ప్రసాద్,1986 జూన్ 4వతేది,కాశ్యప,తెలగాణ్యులు,వైదీకులు,యం.సి.ఏ,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ హైదరాబాద్‌లో గా 2సం॥లు పనిచేశారు.అనంతరం వృద్ధులైన తల్లితండ్రులను చూసుకోవడాని తన స్వంత ఊరు బాపట్లలో ఉన్నారు. మంచి ఆస్తులు కలవు. స్వంత ఇల్లు కలదు,ఫిక్సిడ్ డిపాజిట్‌లు కలవు.,రోహిణి నక్షత్రం, 6",కా.వి: పదవతరగతి చదివినా చాలును,శాఖా బేదం లేదు.కాంటాక్టు: శ్రీమతి డి.రాజ్యలక్ష్మి(పిన్ని) సెల్ నెం: 9100162057

*గమనిక:* ఈ పేజీలో ప్రచురించదానికి వధూ/వరులు రూ.**100/-**,ఫోటోతో రూ.**200/-** పంపిన ప్రచురించగలం.**3**నెలలు రిగ్యులర్‌గా ప్రచురించుటకురూ.**250/-**,ఫోటోతో-రూ.**500/-**-చెల్లించవచ్చు . -సంపాదకులు

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు ! బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు ! ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**




**చందాదారులకు గమనిక:-**

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.* ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# కూకట్‌పల్లి నగర బ్రాహ్మణ సమాఖ్య వివాహ సమాచారం

ఇం.నెం. 15-21-150/25/1,న్యూబాలాజీనగర్ కాలని,కకట్‌పల్లి,హైదరాబాద్.



## వధువులు:

1.ఆరువేల నియోగులు,పరాశర గోత్రం,మాఘపు సంధ్య, 6-10-1991,పుబ్బా-4వపాదం,5.3",బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, చెన్నైయ్,వార్షికంగా రూ.6లక్షలు,కా.వి: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కాంటాక్టు: యం.స్వరాజ్,కాకినాడ,సెల్:09490364720.

2.వైదీకి,కరణకమ్మలు,సాకమర్తులు,మైద్గుల్యస,వడ్లగంటి శ్రావ్య 18-2-1993,ఉత్తరాషాడ-1వపాదం,5.3",బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,హైదరాబాద్,వార్షికంగా రూ.3లక్షలు,కా.వి: ప్రొఫెషనల్/బ్యాంకు,శాఖాబేధం లేదు,కాంటాక్టు: వి.నాగభూషణం, హైదరాబాద్,సెల్:9441012259.

3.వైదీకి,తెలగాణి,కౌశికస,యర్రామిల్లి కళ్యాణి,10-9-1982 రోహిణి,5.2",బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,హైదరాబాద్,నెలకు లక్షరూపాయలు,(డైవర్సీ)కావి: యం.టెక్/యం.బి.ఏ/యం.యస్, స్థిరపడిన వ్యక్తి,కాంటాక్టు: వై.భానుమూర్తి,సెల్:95506 23115,8332908172.

4.ద్రవిడ,కుత్స,బండి ప్రవల్లిక,26-3-1991,ఆశ్లేషా-1వ పాదం,5.1",బి.టెక్,పంజాబ్ నేషనల్ బ్యాంకు,హైదరాబాద్, నెలకు రూ.25వేలు,కా.వి: యం.టెక్/యం.యస్/యం.బి.ఏ కాంటాక్టు: బి.నాగభూషణం హైదరాబాద్,సెల్:955091999

5.వైదీకి,తెలగాణ్య,శ్రీవత్సస,వంగర శ్రీవిద్య,11-4-1994, రేవతి-3వపాదం,5.3",బి.టెక్,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,కా.వి.బిటెక్/యం.టెక్,కాంటాక్టు: వి.రాజేంద్రప్రసాద్,హైదరాబాద్,సెల్: 9908254067,94906711897.

## వరులు:

1.వైదీకి,వెలనాడు,గౌతమస,కొండపల్లి విశ్వేశ్వర కుమార్,20-10-1983,ఉత్తరాభాద్ర-3వ పాదం,5.6", సాఫ్ట్‌వేర్,హైదరాబాద్,వార్షికంగా రూ.20లక్షలు,కా.వి: బి.టెక్/యం.టెక్,ఉద్యోగం చేసే అమ్మాయి కావవలెను,కాంటాక్టు: కె.లక్ష్మీకాంతారావు, సెల్:7032906264,8121831251.

2.వైదీకి,తెలగాణ్య,కౌశికస,గరికపాటి యల్.కె.వి.సదాశివమూర్తి 29-7-1984,ఆశ్లేషా-2వ పాదం,5.8",బి.కామ్,పి.జి డిప్లొమా,కంప్యూటర్,వార్షికంగా రూ.8లక్షలు, కా.వి: డిగ్రి, కాంటాక్టు: వి.రామమోహనరావు,హైదరాబాద్,ఫోన్:040-65986658,9866662761.

3.ఆరువేల నియోగులు,ఆత్రేయశ,పెద్దప్రోలు నవీన కుమార్ 24-9-1990,అనూరాధ-2వ పాదం,5.5",డిప్లొమా ఇంజనీర్,సర్వీమాక్స్,హైదరాబాద్,నెలకు రూ.25వేలు,కాంటాక్టు: వి.యస్.ఆర్.బి.ప్రసాద్,హైదరాబాద్,సెల్:9346638151/9848 910155.

4.ఆరువేల నియోగులు,భారద్వాజస,పూలశంకర్ ఆదిత్య,18-2-1990,అనూరాధ-1వ పాదం,5.11",బి.టెక్, టెక్మహేంద్రలో ఉద్యోగం, వార్షికంగా రూ.6లక్షలు,కా.వి: ఏదైనా డిగ్రి,ఇదేశాఖ ఉండాలి, మంచి ఉద్యోగం,కాంటాక్టు: పి.వీరభద్రరావు,హైదరాబాద్, సెల్:9440273775.

5.వైదీకి,తెలగాణ్య,కౌండిన్యస,దుర్భ సీతారామశాస్త్రి,23-5-1973 శ్రవణా-2వ పాదం,5.4",డిప్లొమా ఉద్యోగం,సర్వీసు ఇంజనీర్. నెలకు రూ.20వేలు,కా.వి: ఇంటర్/ డిగ్రి,ఇదే శాఖ ఉండాలి.కాంటాక్టు: డి.సన్యాపిరావవు,విశాఖ,సెల్: 08912735282.94403 66592.

6..వైదీకి,తెలగాణ్య,కౌండిన్యస,దుర్భా సంజీవరావు,27-3-1975 హస్తా-1 పాదం,5.6",యం.యస్.సి.పి.హెచ్.డి., సైంటిస్టు,సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం,జీతం: 80వేలు,కా.వి: ఇంటర్/ డిగ్రి, ఇదే శాఖకు చెంది ఉండాలి,కాంటాక్టు: డి.యస్.ఆర్. శాస్త్రి,హైదరాబాద్,ఫోన్: 040-24591336,9440366592.

7.ఆరువేల నియోగులు,కాశ్యపస,గన్నవరపుఫణీంద్ర,8-7-1985 ఉత్తరాభాద్ర-1వ పాదం,5.11",బి.కామ్,హార్డ్‌వేర్,బిజినెస్,క్యాబ్, హైదరాబాద్,నెలకు రూ.45వేలు,కా.వి.డిగ్రి,శాఖాభేదం లేదు, కాంటాక్టు: జి.యస్. వరప్రసాద్,హైదరాబాద్,సెల్:9951828225

ఇంటర్‌నెట్ మరియు 'యజ్ఞోపవీతం" పత్రికలో మీ అబ్బాయి/ అమ్మాయి వివాహ సమాచారం కొరకు. . .
కేవలం రూ.1050/- చెల్లిస్తే మీ అబ్బాయి, అమ్మాయి వివాహ సమాచారం ఇంటర్‌నెట్‌లో పెట్టి+ 3నెలల పాటు "యజ్ఞోపవీతం" పత్రికలో ఫోటోతో ప్రచురిస్తాం. అంతేగాక 3నెలల పాటుపత్రికను ఉచితంగా మీకు పోస్టులో పంపబడుతుంది. -సంపాదకులు

గమనిక: ఇక ఈ పేజీలో ప్రతినెలా ఒక్కొక్క జిల్లా వివాహ సమాచారం ప్రచురిస్తాము. గమనించగలరు.
-సంపాదకులు

# శివుని తలమీద చంద్రుడు ఎందుకుంటారో తెలుసా?

పరమ పతివ్రత అనసూయాదేవి కుమారుడు చంద్రుడు,మంచి గుణాలతో కనిపెంచిన చంద్రుడిని తన అల్లుడిగా చేసుకోవాలనుకుంటాడు దక్షుడు. బ్రహ్మకుమారుడైన దక్షునికి 27మంది కుమార్తెలు ఒకరిని మాత్రమే చంద్రునికి కట్టబెట్టడం ఇష్టంలేక తన 27మంది కుమార్తెలను చంద్రుడికి ఇచ్చి పెళ్ళి చేసారు దక్షుడు. తన 27మంది బిడ్డలందరినీ సమానంగా చూసుకోవాలని ఎవర్నీ బాధపెట్టద్దు అంటూ మాట తీసుకుంటాడు దక్షుడు. అయితే కొద్దిరోజులకే చంద్రుడు మామ చెప్పిన మాట తప్పుతాడు. రోజు కొక్కరి చొప్పున 27మంది భార్యలవద్ద గడిపే చంద్రునికి పెద్దభార్య రోహిణి అంటే చాలా ఇష్టం. దీని కారణంగా మిగతా 26మందిని సరిగ్గా పట్టించుకొనేవాడు కాదట చంద్రుడు. ఇదే విషయాన్ని దక్షుడు 26మంది కూతుళ్ళు తండ్రికి ఫిర్యాదు చేశారట. ఈ విషయం మీద చంద్రుడిని మందలించినా,అతనిలో మార్పు రాకపోవడంతో కోపోద్రిక్తుడైన దక్షుడు చంద్రునికి శాపమిస్తారట. దిన దినం నీ వెలుగు తగ్గిపోతూ చివరికి అంతమౌతావని అంటూ శాపమిస్తాడట. దీనితో ఏమిచేయాలో పాలుపోసి చంద్రుడు శాపవిమోచనం ప్రసాదించమని దక్షుని ప్రాధేయపడతాడట. అయినా దక్షుడు ససేమిరా అనడంతో ముల్లోకాల్లోని దేవతల వద్దకు వెళతాడు చంద్రుడు. దక్షుడు బ్రహ్మకుమారుడు కావవడం తన కుమారుడి శాపానికి తిరుగులేదని బ్రహ్మ చంద్రుడిని పంపించేస్తారట. విష్ణుమూర్తి వద్దకు పరుగులు తీసిన చంద్రునికి అక్కడా భంగపాటే ఎదురవుతుంది. దీనితో చివరి ప్రయత్నంగా శివుడి వద్దకు వెళతాడట చంద్రుడు. అసలే భోళా శంకరుడు తన భక్తులకు ఎలాంటి వరాలు ఇచ్చేందుకైనా సిద్ధమయ్యే భగవంతుడు ఇంకేముంది చంద్రుడి మొర వినగానే కరిగిపోతాడట,

అయితే దక్షుడు శాపంలో అర్థం ఉండటం ఒకరిమోజులోనే లోకాన్ని మర్చిపోవడం కారణంగా శాపం తప్పదని చెప్తాడట శివుడు. ఎలాగైనా తనను కాపాడాలంటూ కాళ్ళావేళ్ళా పడతాడట చంద్రుడు. దీంతో మధ్యమార్గంగా ఉపాయమాలోచించిన శివుడు లోక కళ్యాణార్థం నీ వెలుగు తప్పని సరి కనుక పక్షంరోజులు క్షీణించి,తిరిగి పక్షం రోజులు నీ వెలుగు పెరుగుతుందని ఆశీర్వదిస్తాడు. అందుకు భక్తిగా తనను తాను సమర్పించుకొంటాడట చంద్రుడు. నీ సిగలో చోటిస్తే లోక కళ్యాణం కోసం పాటుబడతానంటూ చెప్తాడట చంద్రుడు. అందుకు సరే అన్న శివుడు చంద్రుడ్ని సిగలో ధరించి చంద్రశేఖరుడిగా మారాడు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..............................................................................................

పుట్టిన తేది:..........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:...............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:...................................రంగు:.............................

ఉద్యోగ వివరాలు:........................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:................................................................

...........................................................................................................................

పూర్తి చిరునామా::-.......................................................................................................

...........................................................................................................................

ఫోన్:...............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+


= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## సాయి సన్నిధి

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్

బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక




| | |
|---|---|
| వార్షిక చందా : | రూ. 200/- |
| 3 సం॥రాలకు : | రూ. 580/- |
| 5 సం॥రాలకు : | రూ. 950/- |
| జీవిత చందా : | రూ. 2000/- |

సాయిసన్నిధి ప్రతులు కోసం : సాయిసన్నిధి
బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595




## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Despatch Date : every Month 4th
February 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/FNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

Website : www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595, 9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

ర.నెం. 49/11

శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,
త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తరం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు " ఒక ముద్ద " పెట్టినను అంతటి పుణ్యం లభించును.

త్రిపురాంతక క్షేత్రంలో ఉపనయనం, వివాహం, శ్రీమంతం, నామకరణం వంటి శుభకార్యాల నిమిత్తం వినియోగించుటకు " శ్రీ బాల త్రిపుర సుందరి కళ్యాణ సదన్ " అను పేరుతో సత్ర ఆవరణలో నిర్మించబడింది. సకల వసతులు గల రూములు కలవు. భోజన సదుపాయాలు ఏర్పాటు చేయబడింది. అవసరమైన వారు ఒక వారం రోజులు ముందుగా రిజర్వు చేసుకొనగలరు.

మహా శివరాత్రి సందర్భంగా అన్నదానానికి విరాళాలు పంపిన ప్రత్యేకంగా
శివరాత్రి సందర్భముగా విచ్చేయు యాత్రికులకు " **ఉచిత భోజన వసతి** " కల్పించబడును.

**గమనిక :** యజ్ఞోపవీతం పత్రిక ద్వారా " విరాళాల " పుస్తకం అందుకున్న పాఠకులు ఫిబ్రవరి నెలాఖరులోగా మాకు పంపిన శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి వారు, అమ్మవారి ఫోటో, ప్రసాదం, విబూది, కుంకుమను మేము DTDC కొరియర్ /పోస్టులో పంపగలం.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
**SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా. సెల్ :9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966.
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK